www.jagritiweekly.com

సంపుటి : 76 సంచిక : 28 పుటలు : 52

జాగృతి

కలి 5126-శ్రీ క్రోధి వైశాఖ శుద్ధ ద్వాదశి

20-26 మే 2024

వెల : ₹20/-

తగ్గిపోతున్నాం.. తస్మాత్ జాగ్రత్త!

1950-2015 మధ్య కాలంలో మెజారిటీ హిందూ జనాభా వృద్ధి

7.8శాతం తగ్గగా, మైనారిటీ ముస్లింల జనాభా 43.15 శాతం పెరిగింది

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

అటు గంగ, ఇటు కాషాయ గంగ

ప్రధాని నరేంద్రమోదీ వారణాసి లోక్‌సభ నియోజవర్గం నుంచి మూడోసారి పోటీ చేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఈ నెల 14న నామినేషన్ దాఖలు చేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా బీజేపీ, ఎన్డీఏ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తెలుగుదేశం, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 12 మంది సీఎంలు ఈ కార్యక్రమానికి హాజరు కావడం విశేషం. ముందురోజు (మే13) సాయంత్రం ఆ మహా పుణ్యక్షేత్రంలో ఐదు కిలోమీటర్ల మేర రోడ్ షో నిర్వహించారు. నగర వీధులలో ఆయనకు అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. రోడ్ షోకు ముందు బనారస్ విశ్వవిద్యాలయం ముఖద్వారం వద్ద పండిట్ మదన్ మోహన్ మాలవ్యా విగ్రహానికి మోదీ పుష్పాంజలి ఘటించారు.

జాగృతి చదువుదాం.. చదివిద్దాం..

జాతీయ భావనను బలోపేతం చేద్దాం..
సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుందాం..

ఐదు సం.రాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో
స్కాన్ చేయండి. లేదా క్రిందనున్న
లింక్‌లను ఉపయోగించండి.

సం. చందా రూ.850/-
http://payit.cc/S18970

విడి ప్రతి రూ.20/-



వెల: రూ.1474/-
https://payit.cc/S32796

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను
రిజిస్టర్డ్ పార్సిల్
(మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి
పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/- +
మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/-)

Bank A/c details :
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,Hyderabad,
IFSC : UTIB0002157,PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ : 040-27561453 / 9959997013

jagritiweekly.com | facebook.com Jagriti Telugu Weekly | youtube.com/@Jagrititv | 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

Editor : Dr. Goparaju Narayana Rao.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

కె. దుర్గారెడ్డి	అసోసియేట్ ఎడిటర్
సబ్ ఎడిటర్	**9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ

6లో

ముఖపత్ర కథనం

తగ్గిపోతున్నాం.. తస్మాత్ జాగ్రత్త!

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ **"To Bank / UPID"** ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు **Remarks** దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 | **సంవత్సర చందా రూ.850**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

- సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

రాజకీయవేత్తలు తాము చేసిన తప్పులకు భయపడరట. ఆ తప్పులు ఒప్పులుగా స్థిరపడకపోతేనే వణికి పోతారట. కాంగ్రెస్ పార్టీలోని ప్రతి నాయకుడి విషయంలోను ఇది నిజం. పదేళ్ల క్రితం పోయిన అధికారాన్ని ఈ ఎన్నికలలో చేజిక్కించుకోవడానికి ఆ పార్టీ ఎంత దిగజారుడు ప్రకటనలు ఇవ్వడానికైనా వెనుకాడడం లేదు. అధికారం మరో ఐదేళ్లు రాదు, లేదు అన్న మాటలు జీర్ణించుకోవడం ఆ పార్టీకి ప్రాణాంతకంగానే పరిణమించినట్టు భావించవలసి వస్తున్నది. సంవత్సరాల తరబడి అసత్యాలని ప్రచారం చేస్తే జనం వాటినే పరమ సత్యాలుగా నమ్మక తప్పదన్న విధ్వంసక సూత్రాన్నే ఆ పార్టీ పట్టుకు వేలాడుతున్నది. రఫేల్ యుద్ధ విమానాల ఒప్పందం గురించి అసత్యాలు మాట్లాడారు. పెగాసస్ చౌర్యం గురించి పచ్చి అనృతాలు ప్రచారం చేశారు. తాను రాహుల్ సావర్కర్‌ని కానని, రాహుల్ గాంధీనని తాను ఎప్పుడూ అబద్ధం చెప్పనని పార్టీ నేత రాహుల్ అత్యంత హేయమైన, నీచమైన అబద్ధం ఆడారు. ఈ దేశంలో దళితులు, మైనారిటీలు ఊపిరి తీసుకోవడానికి కూడా భయపడిపోతున్నారంటూ విదేశీ విశ్వవిద్యాలయాలలో కిరాయి మేధావుల ముందు కూడా రాహుల్ అబద్ధాలే వల్లె వేస్తూ ఉంటారు కూడా. ఆ ధోరణే అడ్డూ అదుపూ లేకుండా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నది. ఒకటి వాస్తవం. ఒక దఫా ఎన్నికలలో నెగ్గడానికి వీళ్లు దారుణమైన అసత్యాలను దేశం మీదకి వదులుతున్నారు. అవి ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తాయి. అంతేకాదు, ప్రజా సమూహాల మౌలిక విలువలను, మూలాలను ఛిద్రం చేస్తాయి.

అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠకు ఎందుకు హాజరు కావడం లేదో జనవరి 11, 2024న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వివరణ జనం ఇంకా మరచిపోలేదు. ఆ కారణాలు ఎంత చిల్లరవో జాతి పదే పదే గుర్తు చేసుకుంటున్నది కూడా. ఎన్నికల కోసం బీజేపీ 'అసంపూర్ణ' కట్టడంలో చేస్తున్న ప్రాణప్రతిష్ఠకు తాము హాజరు కావడం లేదని, అసలు మతమంటేనే వ్యక్తిగత విషయమని అయోధ్య ట్రస్ట్ పంపిన ఆహ్వానానికి శతాధిక

శాలివాహన 1946 శ్రీ క్రోధి వైశాఖ శుద్ధ ద్వాదశి

లోపలి పేజీలలో...

12లో

జాతీయం

లోక్‌సభ బరిలో ఖలిస్తానీ మద్దతుదారులు



20లో

ధారావాహిక నవల

జన్మ

- సంబరాజు లీల (లట్టుపల్లి)

26లో

ప్రత్యేక వ్యాసం

జయజయ నృసింహ సర్వేశా...

జాగృతి

సంపాదకీయం

సంవత్సరాల పార్టీ ఇచ్చిన సమాధానం సారాంశం ఇదే. కానీ మే 13వ తేదీన జార్ఖండ్‌లోని చాప్రా లోక్‌సభ నియోజక వర్గంలో ప్రచారం చేస్తూ ఆ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అతి పెద్ద అబద్ధం చెప్పారు. 'తాను దళితుడిని కాబట్టి, తన పట్ల అసంబద్ధంగా వ్యవహరించవచ్చుననీ, తరువాత శుద్ధి కూడా చేస్తారన్న అనుమానంతోనే తాను ప్రాణప్రతిష్ఠకు వెళ్లలేదని' నిండు సభలో చెప్పారు. అయోధ్య ట్రస్ట్ ఆహ్వానాన్ని తిరస్కరిస్తూనే నాడు ఆ పార్టీ ఇంకొక మాట కూడా అన్నది. తాము 'గౌరవప్రదంగానే' ఆహ్వానాన్ని తిరస్కరిస్తున్నట్టు చెప్పింది. అంటే తనకు అవమానం జరగవచ్చునని అనుకున్న కార్యక్రమాన్ని

ఇన్ని అబద్ధాలా?

కూడా ఖర్గే గౌరవప్రదంగా తిరస్కరించారా? జాతికి సమాధానం చెబితే మంచిది.

అయోధ్య మీద కాంగ్రెస్ నేతల అవాకులు చెవాకులకు అంతు ఉందా? కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రామమందిరాన్ని 'శుద్ధి' చేస్తామని ఆ పార్టీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షుడు నానా పాటోలే సెలవిచ్చారు. అందులో ప్రతిష్ఠించినది రాముడి ప్రతిమ కూడా కాదట. అతడు నాయకుడిగా ఎలా ఎదిగాడో, మహారాష్ట్ర వంటి రాష్ట్రానికి అధ్యక్ష పదవి దాకా ఎలా వెళ్లాడో తెలియదు! రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాముడిని దర్శించుకున్న మరునాడే ఈ ప్రకటన చేశారు. అంటే రాష్ట్రపతి ముర్ము ప్రవేశించారు కాబట్టి శుద్ధి ఆలోచన పాటోలేకు వచ్చిందనుకోవాలా?

రాజ్యాంగం రద్దు, రిజర్వేషన్‌ల తొలగింపు అనే రెండు పచ్చి అబద్ధాలనే కాంగ్రెస్ పార్టీ మూడు దశల పోలింగ్ ప్రచారంలోనూ ఊదరగొట్టింది. రాహుల్ గాంధీ నుంచి రేవంత్‌రెడ్డి వరకు నోరు నొప్పెట్టేలా ఆ రెండు పచ్చి అబద్ధాలను దేశం మీద రుద్దడానికి విఫలయత్నం చేశారు. తాము వ్యతిరేకించేదీ, రాజ్యాంగం నిరాకరిస్తున్నదీ మత రిజర్వేషన్లేనని బీజేపీ అగ్రనేతలు చెబుతున్నా ప్రతి కాంగ్రెస్ నాయకుడు రాజ్యాంగం రద్దు, బీజేపీకి ముద్దు అంటూ విదూషక ప్రకటనలు చేశారు. ఇవన్నీ ఒక ఎత్తయితే, పాకిస్తాన్ దగ్గర అణుబాంబు ఉందంటూ ఈ పార్టీ నాయకులు అధికార పార్టీని పదే పదే బెదిరించడం మరొక ముచ్చట. ఈ వాగుడుకు ఇంకాస్త ప్రచారం ఇస్తున్నవాడు నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడు ఫరూక్ అబ్దుల్లా. ఇతడు కూడా పాకిస్తాన్ దగ్గర అణుబాంబు ఉందన్న సంగతి మరచిపోవద్దని బెదిరించినవాడే. మరొకడు కాంగ్రెస్ నాయకుడు మణిశంకర్ అయ్యర్. పాకిస్తాన్ దగ్గర అణుబాంబు ఉంది, కాబట్టి ఆ దేశంతో మనం చర్చలు జరపాలి, సయోధ్యతో మెలగాలి అని సుద్దులు చెప్పాడు. 2014 ఎన్నికలలో నరేంద్ర మోదీ గుజరాత్ వెళ్లి టీ అమ్ముకుంటే మంచిదని అతి నీచమైన వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఇతడు.

రాజ్యాంగం రద్దు చేస్తారన్న ఆరోపణను ఎన్నిక ప్రచారంలో చేయడమే ఒక సామాజిక ద్రోహం. అది కాంగ్రెస్ చేసింది. అదొక రాజకీయ దివాలాకోరుతనం. ఇంతటి తీవ్ర అంశాన్ని పార్లమెంటులో ఏనాడూ కాంగ్రెస్, దాని తైనాతీలు ఎందుకు తేలేదు? ఇక రిజర్వేషన్‌లు రద్దు, తాను దళితుడిని కాబట్టి ప్రాణప్రతిష్ఠ వేళ అవమానం జరగవచ్చుననే వెళ్లడం మానుకున్నానని ఖర్గే స్థాయి నాయకుడు చెప్పడం ఒక వర్గంవారి చారిత్రక విషాదాన్ని పార్టీ కోసం తాకట్టు పెట్టడమే. ఈ పని ఆ పార్టీ నాయకుడు చేశారు. రాహుల్ వైఖరి, మణిశంకర్ అయ్యర్, మల్లికార్జున ఖర్గే, నానా పాటోలే, రేవంత్, సిద్ధరామయ్య వంటి నాయకుల వికృత వ్యాఖ్యలు ఈ ఎన్నికల ప్రచారాన్ని, అసలు రాజకీయ వాతావరణాన్ని దారుణంగా కలుషితం చేశాయి. ఇక కాంగ్రెస్ ముక్త భారత్‌కు వేళ దగ్గరయిందనే చెప్పాలి. అది ఈ ఎన్నికలలోనే జరిగితే మరీ మంచిది.★

40లో

కథ

రేపన్నది నీది కాదు

- కె.వి.లక్ష్మణరావు

డబుల్ డిజిట్ పక్కా (తెలంగాణ) - 14
భారీ పోలింగ్ ఆగ్రహమా ?- అనుగ్రహమా ? (ఆంధ్రప్రదేశ్) - 16
యుఎస్ వర్సిటీల్లో అరాచకం (అంతర్జాతీయం) - 23
ధీర గుణమణి (మహిళ) - 28
అసత్యాలు, అర్ధసత్యాలే మీడియా స్వేచ్ఛా? (జాతీయం-1) - 30
ఏదీ పోలిక? (చర్చ) - 32
సినిమా ప్రదర్శన రద్దు చేయడమైనది! (సినిమా) - 43
భారత చదరంగ యువరాజు! (క్రీడ) - 44

తగ్గిపోతున్నాం..

ఈ సార్వత్రిక ఎన్నికలలో ముస్లిం రిజర్వేషన్‌ల గురించి దేశంలో పెద్ద చర్చ తీసుకురావడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టులు, ఆర్‌జేడీ విశ్వప్రయత్నం చేశాయి. ఇండీ కూటమి అధికారంలోకి వస్తే ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్‌లు ఇస్తామని కాంగ్రెస్ సహా విపక్షాలన్నీ ఢంకా బజాయిస్తున్నాయి. ఇందుకు విరుద్ధంగా మత ప్రాతిపదికన ముస్లింలకు రిజర్వేషన్‌లను వ్యతిరేకిస్తామని బీజేపీ తన విధానంగా ప్రచారం చేసుకుంది. ప్రతిపక్షాలు మైనార్టీ బుజ్జగింపులకు పాల్పడుతూ, వారిని అల్పసంఖ్యాకులుగా అభివర్ణిస్తున్న నేపథ్యంలో వెలువడిన మతపరమైన గణాంకాలు వాటి గొంతుకల్లో పచ్చి వెలక్కాయ పడేటట్టు చేశాయి. ఈ గణాంకాల ప్రకారం 1950-2015 మధ్య కాలంలో మెజారిటీ హిందూ జనాభా వృద్ధి 7.8శాతం తగ్గగా, ముస్లింల జనాభా 43.15 శాతం పెరిగింది. మొత్తం 167 దేశాలకు సంబంధించి మతపరమైన జనాభా వృద్ధి, తరుగుదలను విశ్లేషించిన ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి (ఇఎసి-పిఎం) సభ్యులు ప్రచురించిన పత్రంలో ఈ అంశాలు వెలుగు చూశాయి. ప్రపంచవ్యాప్తంగా మెజారిటీ జనాభా తగ్గిన దేశాలలో భారత్ రెండవ స్థానంలో ఉందని ఆ పత్రం తేల్చింది. దాదాపు 10శాతం క్షీణతతో మయన్మార్ తొలి స్థానంలో ఉంది. ఈ పత్రాన్ని ఇఎసి-పిఎం సభ్యులు షమిక రవి, ఇఎసి-పిఎం కన్సల్టెంట్ అపూర్వ కుమార్ మిశ్ర, ఇఎసి-పిఎం ప్రొఫెషనల్ అబ్రహాం జోస్ రూపొందించారు.

తస్మాత్ జాగ్రత్త!

జనాభాలో హిందువులు వాటా 1950-84.68% 2015-78.06% తగ్గుదల 7.82%
ముస్లింల వాటా 1950-9.84 % 2015-14.09% పెరుగుదల 43.15%

"భారతదేశం 1950–2015 నుంచి మెజారిటీ మతస్థుల వాటాలో 7.8 శాతం తగ్గుదలను (84.68శాతం నుంచి 78.06 శాతానికి) చూపింది. ముస్లిం జనాభా వాటా 1950లో 9.84 ఉండగా, 2015 నాటికి 14.09కి (మార్పు) పెరిగింది. ఇది వారి వాటాలో 43.15శాతం పెరుగుదల. దక్షిణాసియాలో పొరుగునే ఉన్న దేశాలలో మయన్మార్ తర్వాత భారత్‌లోనే మెజారిటీ జనాభా పెరుగుదలలో క్షీణత కనిపించింది," అని ఆ పత్రం పేర్కొంది.

"పలు వర్గాల నుంచి వినిపించే, పక్కదోవ పట్టించే వాదనలకు భిన్నంగా, అత్యంత జాగ్రత్తగా విశ్లేషించిన డాటా ప్రకారం, భారత్‌లో మైనార్టీలకు రక్షణను ఇవ్వడమే కాదు, వారు అభివృద్ధి చెందిపురోగమిస్తున్నారు. దక్షిణాసియాలో పొరుగున గల దేశాలలో మెజారిటీ మతస్థుల వాటా పెరుగగా, మైనార్టీ జనాభా ఆందోళన కలిగించే విధంగా క్షీణించింది. ముఖ్యంగా బాంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక, భూటాన్, అఫ్ఘానిస్తాన్‌లలో మైనార్టీల సంఖ్య గణనీయంగా తగ్గింది," అని పత్రం పేర్కొంది.

అసోసియేషన్ ఆఫ్ రెలీజియస్ డేటా ఆర్కైవ్స్ (ఎఆర్‌డిఎ) 2019లో ప్రచురించిన దేశ జనసంఖ్యా సంబంధ మతపరమైన లక్ష్యాలకు సంబంధించిన డేటా సెట్ ప్రాజెక్ట్ నుంచి ఈ జనాభా సంబంధ డేటాను వర్కింగ్ పేపర్ ఉపయోగించింది.

అవిభక్త సమూహంగా మైనార్టీల వాటా చెప్పుకోదగినంతగా పెరిగింది. ముఖ్యంగా, భారత్‌లో ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, సిక్కు జనాభాల వాటా పెరుగగా, జైన,పార్సీ జనాభాలో క్షీణత కనిపించింది.

క్రైస్తవ జనాభా 2.24 శాతం నుంచి 2.36 శాతం పెరిగి, 1950–2015 మధ్య కాలంలో వారి జనాభా వాటాలో 5.38శాతం వృద్ధి రేటు చూపింది. ఇక సిక్కు జనాభా 1950లో 1.24 శాతం నుంచి 2015లో 1.85 శాతానికి పెరిగి, వారి వాటాలో 6.58 శాతం పెరుగుదలను చూపింది. బౌద్ధ జనాభాలో కూడా గణనీయమైన పెరుగుదల కనిపించింది. వారి జనాభా 1950లో ఉన్న 0.05 శాతం నుంచి 0.81 శాతం పెరిగింది.

మరొక వైపు, భారతదేశంలో జైనుల జనాభా 1950లో ఉన్న 0.45శాతం నుంచి 2015 నాటికి 0.36 శాతానికి పడిపోయింది. ఇక పార్సీ జనాభాలో 85 శాతం క్షీణత కనిపించింది. 1950లో ఉన్న 0.03 శాతం వాటా నుంచి 2015లో 0.004 శాతానికి పడిపోయిందని పత్రం పట్టి చూపింది.

"సమాజంలో వైవిధ్యాన్ని ప్రోత్సహించేందుకు తగిన వాతావరణం ఉందని భారత్ ఆచరణ సూచిస్తోంది. దిగువ నుంచి ఎగువకు అన్న విధానం ద్వారా పెంపొందించే వాతావరణం, సామాజిక మద్దతును అందించకుండా సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మెరుగైన జీవన ఫలాలను సాధించడం, ప్రోత్సహించడం సాధ్యం కాద"ని పత్రం పేర్కొంది.

మైనార్టీలకు సంబంధించిన చట్టపరమైన నిర్వచనం కలిగి, రాజ్యాంగపరంగా రక్షణ కల్పించే హక్కులను అందించిన అతి కొద్ది దేశాలలో భారత్ ఒకటి. ఈ ప్రగతిశీల విధానాలు, సమ్మిళిత వ్యవస్థల ఫలితాలు భారత్‌లో పెరుగుతున్న మైనార్టీ జనాభాల సంఖ్యల ద్వారా ప్రతిఫలిస్తున్నాయి.

పెరుగుతున్న ముస్లిం మెజారిటీ

దక్షిణాసియా పొరుగుకు సంబంధించిన విస్తృతి నేపథ్యంలో మెజారిటీ మతపరమైన జనాభా వాటా పెరుగగా, బాంగ్లాదేశ్, పాకిస్తాన్, శ్రీలంక, భూటాన్, అఫ్ఘానిస్తాన్ దేశాల వ్యాప్తంగా ఆందోళన కలిగించే రీతిలో మైనార్టీల జనాభా తగ్గడం ప్రత్యేకంగా గమనించవలసిన అంశం. "కనుక, నిర్బంధం పెరిగిన సమయాలలో పొరుగు దేశాల నుంచి మైనార్టీ జనాభా భారత్‌కు రావడం ఆశ్చర్యం కలిగించే విషయం కాదు" అని పత్రం పేర్కొంది.

భారత ఉప ఖండంలో అన్ని ముస్లిం మెజారిటీ దేశాలలో వారి మత జనాభా బాహుళ్యం పెరగడానికి సాక్షిగా ఉన్నాయి. మెజార్టీ సమూహం (సున్నీల) వాటా 1.47 క్షీణించిన మాల్దీవులు మాత్రం వీటి నుంచి భిన్నంగా ఉన్నాయి.

బంగ్లాదేశ్‌లో మెజారిటీ మత సమూహం 18శాతం పెరిగింది. భారత ఉప ఖండంలో ఇది అతి భారీ పెరుగుదలగా చెప్పుకోవాలి. పాకిస్తాన్‌లో మెజారిటీ మత వర్గం (హనాఫీ ముస్లిం) 3.75శాతం

తాజా నివేదిక ప్రకారం మన దేశ జనాభాలో ఆయా వర్గాల వాటాలివి

వర్గం	1950లో వాటా	2015లో వాటా	65 ఏళ్లలో మార్పు
హిందువులు	84.68%	78.06%	7.82% తగ్గుదల
ముస్లింలు	9.84%	14.09%	43.15% పెరుగుదల
క్రైస్తవులు	2.24%	2.36%	5.38 % పెరుగుదల
సిక్కులు	1.24%	1.85%	6.58% పెరుగుదల
జైనులు	0.45%	0.36%	20% తగ్గుదల
పార్సీలు	0.03%	0.004%	85% తగ్గుదల

పెరుగగా, 1971లో బంగ్లాదేశ్‌ను సృష్టించినప్పటికీ మొత్తం ముస్లిం జనాభా 10 శాతం పెరుగుదలను చూపింది. ముస్లిమేతర మెజారిటీ కలిగిన దేశాలలో కేవలం శ్రీలంక, భూటాన్ మాత్రమే 1950 –2015 మధ్యకాలంలో మెజారిటీ మత వర్గంలో పెరుగుదలను చూపాయి.

గత ఆరు దశాబ్దాల కాలంలో చైనా నుంచి తప్పించుకొని వచ్చి భారత్‌ను తమ సౌకర్యవంతమైన నివాసంగా చేసుకున్న టిబెటన్ బౌద్ధులకు ఇక్కడ అనువైన వాతావరణం లభించింది. అలాగే, బంగ్లాదేశ్‌లో మతపరమైన హింస, అత్యాచారాలను తాళలేక భారత్‌లో ఆశ్రయం పొందిన మతువాలు భారతీయ సమాజంతో సమీకృతమై, కలిసిపోయారు. శ్రీలంక, పాకిస్తాన్, మయన్మార్, అఫ్గానిస్తాన్ నుంచి వచ్చిన శరణార్థుల జనాభా భారత్‌లో ఉంటున్నారు.

బహుళత్వం, ఉదారవాద, ప్రజాస్వామిక స్వభావం కలిగిన భారత్, గత ఆరు దశాబ్దాలుగా పలు దేశాల నుంచి వచ్చిన పీడిత జనాభాకు ఆశ్రయమిచ్చే తన నాగరికతా సంప్రదాయాన్ని కొనసాగించింది.

ముస్లిమేతర మెజారిటీ కలిగిన దేశాలలో మయన్మార్, భారత్, నేపాల్‌లలో మెజారిటీ మతవర్గం వాటా క్షీణత కనిపించింది. ఈ ప్రాంతంలో మెజారిటీ మత సమూహం క్షీణత అత్యధికంగా మయన్మార్ లో కనిపించింది. ముఖ్యంగా అధ్యయనంలో ఉన్న కాలంలో తెరవాద బౌద్ధ జనాభా వాటాలో 10శాతం తగ్గుదలతో అత్యంత క్షీణతను చవి చూసింది.

నేపాల్‌లోని ప్రధాన మూడు మతాలలో, మెజారిటీ హిందువుల జనాభా 4శాతం తగ్గగా, బౌద్ధుల జనాభా 3శాతం క్షీణించగా, ముస్లిం జనాభా

జర్మనీని ఖిలాఫత్‌ను చేసి,

ఈ సంవత్సరం ఏప్రిల్ మాసాంతంలో జర్మనీ నుంచి వచ్చిన ఒక వార్త ప్రపంచ దేశాలను ఆలోచింప చేసింది. ఏప్రిల్ చివరిలో జర్మనీలోని హ్యామ్‌బర్గ్, సెయింట్ జార్జ్ పట్టణాలలో ఓ అరుదైన, అదే సమయంలో ప్రపంచానికి హెచ్చరిక అనదగిన రెండు ప్రదర్శనలు జరిగాయి. అల్లాహు అక్బర్ అంటూ హ్యామ్‌బర్గ్ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నవాళ్లు కేవలం కొన్ని వందలు. అంతా కలిపి వేయి వరకు ఉంటారు. సెయింట్ జార్జ్‌లో కూడా అంతే. వాళ్ల నినాదాలు ఇలా ఉన్నాయి: జర్మనీలో ఇస్లామిక్ పాలన రావాలి. ముస్లిం వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఒక్కటే పరిష్కారం ఖిలాఫత్ (ముస్లిం విశ్వగురు పీఠం) ఆవిర్భావం. షరియాను అమలు చేయాలి. సెయింట్ జార్జ్‌లో జరిగిన ప్రదర్శన రహీమ్ బోటెంగ్ అనేఅతని నాయకత్వంలో జరిగింది. ఇతనికి ముస్లిం ఇంటరాక్టివ్ అనే ముస్లిం తీవ్రవాద సంస్థ మద్దతు ఇచ్చింది. హ్యామ్‌బర్గ్ ప్రదర్శన వెనుక ఉన్నది కూడా ముస్లిం ఇంటరాక్టివ్ సంస్థే. 'విలువల మీద హక్కుల మీద జర్మనీ నియంతృత్వం ప్రదర్శిస్తున్నది', 'సమాచార యుద్ధంలో పాలస్తీనా విజయం సాధించింది' వంటి నినాదాలు రాసిన ప్లకార్డులు కూడా వాళ్లు పట్టుకున్నారు. జర్మన్ ప్రభుత్వమే ఇస్లాం వ్యతిరేకి కాబట్టి, ఇజ్రాయెల్ –హమాస్ యుద్ధం గురించి ఈ దేశ మీడియా ముస్లిం వ్యతిరేక ప్రచారం చేస్తున్నదని ఈ ప్రదర్శనకారులు ఆరోపించారు.

ఇక్కడ సెయింట్ జార్జ్ ప్రదర్శనకు నాయకత్వం వహించిన రహీమ్ బెటెంగ్ గురించి కాస్త చెప్పుకోవాలి. ఇతడు జర్మనీ పౌరుడు. కేవలం ఎనిమిదేళ్ల క్రితం ఇస్లాం తీసుకున్నాడు. ప్రస్తుతం తనకు తానే ఇతడు ఇమామ్‌ను అని చెప్పుకుంటున్నాడు. టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా

జాగృతి డెస్క్

2శాతం పెరిగిందని పత్రం పేర్కొంది.

భారతదేశానికి భౌగోళికంగా సామీప్యతతో ఉన్నందున ఈ దేశాలలో జనాభా మార్పుల కూర్పును గమనించడానికి తాము ఆసక్తి చూపామని పత్ర రచయితలు పేర్కొనడం గమనార్హం. కనుక, వారి జనాభాలో వచ్చే ఏవైనా హెచ్చుతగ్గులు భారతదేశ రాజకీయాలు, విధానాలపై విస్తృత ప్రభావాన్ని కలిగి ఉంటాయి.

ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి తాజాగా ఇచ్చిన వివరాలను వెంటనే సీపీఐ నాయకుడు డి. రాజా, ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ వెంటనే తప్పు పట్టారు. ఇది ఆశ్చర్యపడవలసిన అంశమేమీ కాదు. గణాంకాల సాక్షిగా చెప్పినా సరే, ఇదంతా ఆర్ఎస్ఎస్, బీజేపీల కుట్ర అంటూ పెట్రేగిపోతున్న అమాంబాపతు పార్టీల నేతలు ఒక్కసారి ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా పనిచేసిన టీవీ రాజేశ్వర్ చేసిన హెచ్చరికలు గుర్తు చేసుకోవాలి. ఈ హెచ్చరికలు, వాటి వెనుక ఉన్న వాస్తవాలు బీజేపీ అధికారానికి ఆమడ దూరంలో ఉన్న కాలంలో చేసినవే. ప్రధానమంత్రి ఆర్థికమండలి తాజాగా ఇచ్చిన లెక్కలే కాదు, దాదాపు మూడు దశాబ్దాల క్రితం నాటి రాజేశ్వర్ వంటి వారి అధ్యయనం ఒకే విషయం చెబుతాయి. అది– ముస్లిం జనాభా పెరుగుదల దేశానికి చేటు చేస్తుంది. జీవన వైవిధ్యానికి హాని చేస్తుంది.

మనం కళ్లు మూసుకుని కూర్చుంటే ఉప ఖండంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లతో పాటు మరొక ముస్లిం రాజ్యం తిష్ట వేస్తుందంటూ రాజేశ్వర్ వెలిబుచ్చిన ఆక్రోశం గమనించదగినది. ఆయా రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వాలు, కమ్యూనిస్టు ప్రభుత్వాలు దొంగ నిద్ర నటించడం వల్ల జరిగిందే మిటో ది హిందూస్తాన్ టైమ్స్ పత్రికకు రాసిన వ్యాసంలోను ఆయన ప్రస్తావించారు. మన సరిహద్దులలో తామరతంపరగా పెరిగిపోయిన ముస్లిం జనాభా గురించి రాజేశ్వర్ లెక్కలు ఇచ్చారు. ఆ వ్యూహాత్మక ప్రాంతాలలో జనాభా సమీకరణాలు పూర్తిగా మారిపోయి భారత సమైక్యతకు భంగం ఏర్పడిన సంగతి గుర్తించాలని ఆయన హెచ్చరించారు.

తమిళుడైన రాజేశ్వర్ 1949 నాటి ఐపీఎస్ బ్యాచ్‌కు చెందినవారు. నిజామాబాద్, రాయ్‌చూర్, గుంటూరులలో వనిచేసినవారే. చిరకాలం హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్‌గా కూడా పనిచేశారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ (1989–90), ఉత్తరప్రదేశ్ (2004–09) గవర్నర్‌గా కూడా సేవలు అందించారు.

రాజేశ్వర్ ఇచ్చిన లెక్కలు ఇలా ఉన్నాయి: 1951 నాటి భారత జనాభాలో ముస్లిములు 9.9 శాతం. 1971లో 10.8 శాతం 1981లో 11.3 శాతం. 1991లో 12.1 శాతం. ఇవి దేశం మొత్తం మీద ఉన్న శాతాలు. 1991 నాటికి అస్సాంలో 28 శాతం, బెంగాల్‌లో 25 శాతం. 1991 నాటికే పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాలలో ముస్లిం జనాభా ఎలా ఉందో కూడా రాజేశ్వర్ చెప్పారు. దక్షిణ, ఉత్తర పరగణాలలో ముస్లిం జనాభా 54 శాతం. మాల్డా ప్రాంతంలో దాదాపు 52 శాతం. పశ్చిమ దినాజ్‌పూర్‌లోని ఇస్లాంపూర్ సబ్ డివిజన్‌లో 60 శాతం. 1991 ప్రాంతంలోనే జరిగిన ఒక అధ్యయనం ప్రకారం పశ్చిమ బెంగాల్ సరిహద్దు గ్రామాలలో 20 నుంచి 40 శాతం గ్రామాలు (సరిహద్దులలోని జిల్లాలోనివి ఇవి) ముస్లింలు అధిక సంఖ్యాకులుగా ఉన్న గ్రామాలుగా మారిపోయాయి. బంగ్లా చొరబాటుదారులతో పాటు ముస్లింలంతా ఒక్కచోటే కేంద్రీకృతం కావడం వల్ల అటు రాజకీయం గాను, ఇటు భద్రతా కోణం నుంచి దేశం బలహీన మవుతుందని కూడా ఆనాడే ఆ అధ్యయనం

షరియా అమలు చేయాలట!

పేరు మోశాడు. ఎంత చిత్రమో చూశారా? ఎనిమిదేళ్ల క్రితం మతం మారితేనే ఇంత మతోన్మాదమా? సొంత దేశమే ఇస్లామిస్టు రాజ్యం కావాలని ఉద్యమం చేయడమా? ఈ విపరీతానికి మూలాలు ఎక్కడ ఉన్నాయి? ప్రపంచ ఆలోచించి తీరాలి. హ్యామ్‌బర్గ్‌లో కూడా వేయి మందికి పైగా ముస్లింలు ఒక ప్రదర్శన నిర్వహించారు. ఇది జర్మన్ మీడియాలో వచ్చింది. కొన్ని ప్లకార్డులు కూడా వాళ్ల చేతులలో ఉన్నాయి. ఖిలాఫత్ సమస్యకు పరిష్కారం అన్న రాతలతో ఉన్న ప్లకార్డు కూడా అందులో ఉంది. దేశంలో షరియా అమలు పరిస్తేనే తమకు న్యాయం జరుగుతుందని వారి కోరిక. ఈ ప్రదర్శనలో పాల్గొన్నవారు తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి ఉంటుందని జర్మన్ చాన్సలర్ ఒలాఫ్ షుల్జ్ హెచ్చరించారు కూడా. ఖిలాఫత్ కావాలనుకునే వారు జర్మనీలో ఉండలేరని దేశీయ వ్యవహారాల మంత్రి నాన్సీ ఫీజర్ హెచ్చరించారు. ఇలాంటి ప్రదర్శనలు ఎందుకు జరుగుతున్నాయంటే ముస్లింలను రక్షించడంలో జర్మనీ ప్రభుత్వం విఫలం కావడం వల్లనేనని చాటించే ఎన్జీవోలు ఇప్పటికే అక్కడ ఉన్నాయి.

మొత్తం జర్మనీలో షరియా ఎందుకు విధించాలి? అక్కడ ముస్లిం జనాభా ఎంత? కేవలం ఆరు సంవత్సరాలలో (2010–2016) జర్మనీలోని ముస్లిం జనాభా 3.3 మిలియన్ల నుంచి, దాదాపు 5 మిలియన్‌లకు పెరిగింది. 81 మిలియన్ జనాభాలో ముస్లింలు నాలుగో వంతు. దీనికే అక్కడ షరియా అమలు చేయాలని ముస్లింలు కోరుతున్నారు.

ముస్లింలతో పోలిస్తే జర్మనీలో మిగిలిన వర్గాల జనాభా 77.1 మిలియన్ నుంచి 76.5 మిలియన్‌కు పడిపోయింది. ముస్లిం జనాభా పెరగడానికి కారణమే వలసలు. ఇప్పుడు వలసలు ఆపేసినా ముస్లిం జనాభా పెరుగుతూనే ఉంటుంది. సగటున చూస్తే మిగిలిన వర్గాలలోని యువత, శిశు జననాల కంటే ముస్లింలలో అవి చాలా అధికంగా ఉన్నాయి. మొత్తం ఐరోపా జనాభాలో ముస్లిం జనాభా 2016 నాటికి 4.9 శాతం ఉంది. ఇవన్నీ పిఈడబ్ల్యు సెంటర్ ఇచ్చిన వివరాలు.

హెచ్చరించింది. ఇప్పుడు దాని వాస్తవరూపం మనం చూస్తున్నాం. కానీ ఆ పరిస్థితిని అదుపు చేయకుండా మమతా బెనర్జీ వంటి వాళ్లు అక్కడ ముస్లింలను కాపాడుతూ వస్తున్నారు. 2001 జనాభా లెక్కల ప్రకారం సరిహద్దులలోనే కాకుండా పశ్చిమ బెంగాల్‌లోనే బార్పెటా, నవగావ్, మారిగావ్, దరంగా జిల్లాలకు కూడా బంగ్లా చొరబాటుదారులు పాకిపోయారు. ఈ లెక్కలన్నీ నిఘా వర్గాలు రూపొందించినవే.

అస్సాంలో ముస్లిం జనాభా పెరుగుదల కూడా ఆందోళన కలిగించేదే. 1991 నుంచి 2001 మధ్య అక్కడ ముస్లిం జనాభా 29.3 శాతం పెరిగింది. అదే సమయంలో ముస్లిమేతరుల పెరుగుదల కేవలం 14.8 శాతం.

ముస్లిం జనాభా పెరుగుదలలో అవిద్య, దారిద్ర్యాలను చూడాలి తప్ప దేశ భద్రత వంటి విషయాలతో కొలవరాదని నాటి కాంగ్రెస్ నేతలు చెప్పడం విశేషం. నాటి కాంగ్రెస్ అధికార ప్రతినిధి గిరిజా వ్యాస్ ఇలా అన్నారు: జనాభా పెరుగుదల దేశంలోని అన్ని మతాలలోని పేదలు, నిరక్షరాస్యులు కుటుంబ నియంత్రణ పాటించనందువల్ల సంభవించిన పరిణామమే. దీనితో మతానికి గాని, దేశభక్తికి గాని ఎలాంటి సంబంధం లేదు. కానీ కాస్త కళ్లు తెరవడానికి ప్రయత్నించినవారు అభిషేక్ సింఘ్వి. ఆయన మాత్రం జనాభా అదుపునకు చట్టాలు తేవలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కాంగ్రెస్ భావిస్తున్నట్టు ముస్లిం జనాభా పెరుగుదల కేవలం అవిద్య, దారిద్ర్యాలకు సంబంధించినదేనా? దీనికి బుద్ధి జ్ఞానం ఉన్నవారు ఎవరూ అంగీకరించరు. నిజానికి ముస్లిం జనాభా పెరుగుదల మొత్తం ప్రపంచ వ్యాప్త సమస్య. ది మాన్యుమెంటల్ స్టడీ రెలిజియస్ డెమాగ్రఫి ఆఫ్ ఇండియా (సెంటర్ ఫర్ పబ్లిక్ రిసెర్చ్, చెన్నై) ఆ సంగతి చెప్పింది. ప్రపంచ జనాభాలో ముస్లింల వాటా గణనీయంగా పెరిగింది. 1900 సంవత్సరంలో 12.4 శాతం ఉన్న ముస్లిం జనాభా 1990 నాటికి 18.7 శాతం పెరిగిందని ఆ అధ్యయనం చెప్పింది. అంతేకాదు, ఆ వర్గం మాత్రమే 20వ శతాబ్దంలో అంత భారీగా జనాభాను పెంచుకుందని కూడా కుండబద్దలు కొట్టి చెప్పింది. జనాభ పెరగడం వల్ల ఒనగూడే ప్రయోజనాల పట్ల గట్టి స్పృహ కలిగిన ఏకైక వర్గం ముస్లిములే కూడా. ప్రపంచంలో శరవేగంగా పెరుగుతున్న మతం ఒక్క ఇస్లామ్ మాత్రమేనని వారు సగర్వంగా చెప్పుకుంటారు. దీనికి ఎంచుకున్న మార్గాలు ఎక్కువ మందిని కనడం, మత మార్పిడి, పెళ్లిళ్ల ద్వారా తమ వారి సంఖ్యను పెంచడం. మతమార్పిడిని ఇస్లామ్‌లో పవిత్ర కర్తవ్యంగా భావిస్తారు. మరొక విషయం కూడా ఉంది. భారత ప్రభుత్వం సదా ముస్లిం వాస్తవ జనాభాను దాచి పెడుతుందని చెబుతారు. కొద్దికాలం క్రితం ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో జరిగిన సభలో దేశంలో ముస్లింలు 25 శాతం ఉంటారని పేర్కొన్నారు. జననాలు కూడా ఇందుకు సాక్ష్యం పలుకుతాయి. ముస్లింలో జననాలు 18.7 శాతం. ఇది ఎక్కువ. అతి తక్కువ జైన్స్‌లో ఉంది. వారి శిశు జననాల శాతం 10.6 శాతం.

ముస్లిం జనాభా పెరుగుదల గురించి మాట్లాడడం సెక్యులర్ విలువలకు విరుద్ధమనీ, మెజారిటీవాదాన్ని ప్రోత్సహించడమేననీ చాలా పార్టీలు వాదించవచ్చు. కానీ ఉదారవాదులు అలా మాట్లాడడమంటే ముస్లింలను ఆధునిక ప్రపంచ జీవన విధానం నుంచి దూరం చేయడమే. ఆధునిక యుగంలో ఇద్దరు లేదా ముగ్గురు పిల్లలతోనే కుటుంబాలు ఉంటున్నాయి. అసదుద్దీన్ ఒవైసీ అయితే సంతాన నిరోధక పద్ధతులు (కండోమ్‌లు) ఎక్కువగా వాడేవారు ముస్లింలేనని ఒక ప్రకటన కూడా ఇచ్చారు. ఇవన్నీ బూటకమని మరొకసారి తేలిపోయింది. ఒక వర్గం జనాభా గణాంకాల గురించి, దాని వెనుక ఉన్న లక్ష్యాలు గురించి, జరుగుతున్న పరిణామాలు, పర్యవసానాల గురించి బాహాటంగా మాట్లాడడానికి స్వేచ్ఛ ఉండాలి. అప్పుడు మాత్రమే నివురు గప్పిన నిప్పు గురించి అందరికీ తెలుస్తుంది. ఒక దేశం, అసలు ప్రపంచం ఒకే మతాన్ని ఆచరించడానికి సిద్ధంగా ఉండదు. ప్రజావళి వైవిధ్యాన్ని కోరుకుంటుంది. 21 శతాబ్దంలోకి వచ్చిన ప్రపంచాన్ని మధ్యయుగాలలోకి తీసుకువెళ్లే ప్రయత్నం నిస్సంకోచంగా నిరోధించదగినదే. ★

భారత్‌లో.. పాకిస్తాన్‌లో..

1947లో భారతదేశంలో 30 మిలియన్ ఉన్న ముస్లిం జనాభా, 2022 నాటికి 210 మిలియన్ చేరింది. అంటే ఏడు రెట్లు. మిగిలి వర్గాలు 300 మిలియన్ నుంచి 1.2 బిలియన్‌కు చేరాయి. అంటే నాలుగు రెట్లు. దీనిని బట్టి దేశంలో ఎవరినైనా అణచివేసినట్టు చెప్పగలమా? ఇదే సంవత్సరాల ఆధారంగా మీ దేశం పాకిస్తాన్‌లో జనాభా గణాంకాలను చూడండి. నీవు నీ ఆత్మను కొన్ని డాలర్లకు అమ్ముకున్నావు. అవమానం కదా!

– మోహన్‌దాస్ పాయ్, విశ్లేషకుడు, రచయిత

ASVINS
Specialty Hospitals
Care•Cure•Comfort

Dr. G. Suryanarayana Raju
M.S. MCh, FRCS, FUICC
Chief of Surgical Oncology

Dr. D Raghunadharao
MD, DM, FRCP (London), FACP
Chief of Medical Oncology

Asvins Cancer Clinics

DR. G VIKRAM KUMAR
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

DR. BASUDEV POKHREL
MBBS, MD Immuno-hematology and Blood Transfusion (JIPMER), Post Doctoral Fellowship in Clinical Hematology (CMC Vellore)
Consultant Hematology and Hemato-Oncology

DR. GUNDU NARESH
MBBS, MD, DM (AIIMS)
Consultant Medical Oncologist & BMT Specialist

DR. NADEEM AHMED
MBBS, DM, (CI, Adyar), ECMO (UK)
Consultant Medical Oncologist & BMT Specialist

DR. G V NAGARJUNA REDDY
MBBS, MS(ENT-PGIMER), FHNS (RCS-LONDON)
Consultant Head and Neck Surgical Oncology

DR. D. LEELA
MD, DGO, DNB, FRCOG(UK)
Chief of Gynaecology, Gynaec Oncology & Preventive Oncology

DR. RAMANI G.S.V
MBBS, MS, FMAS
Consultant Gynaecology, Gynaec Oncology & Preventive Oncology

DR. SRI KAMAKSHI K
DNB (ENT), Fellowship in Head and Neck Surgical Oncology
Consultant Head and Neck Surgical Oncology

WE EXPERTISE IN TREATING ALL CANCERS

WE DO ALL TYPES OF RADICAL AS WELL AS ORGAN SPARING SURGERIES

CHEMOTHERAPY ● IMMUNOTHERAPY ● TARGETED THERAPY ● HORMONE THERAPY ● BONE MARROW TRANSPLANT ●

Breast Cancer, Oral Cancer, Lung Cancer, Intestinal Cancer,
Esophageal & Stomach Cancer, Gynecological Cancer,
Lymphoma / Blood Cancer, Bone Cancer / Sarcoma

6-3-903/A&B, Raj Bhavan Road, Somajiguda, Hyderabad, Telangana 500082.
www.asvinshospitals.com +91-40-2332 3344, +91 94404 45775

తన కుటిల రాజకీయంతో సరిహద్దు రాష్ట్రాలను కూడా కాంగ్రెస్ పార్టీ రావణ కాష్టంలా మార్చేసింది. అస్సాం, బెంగాల్, పంజాబ్ అందుకు మంచి ఉదాహరణ. ఈ మూడు రాష్ట్రాలలో పంజాబ్, అస్సాం వేర్పాటువాదంతో దశాబ్దాల పాటు తల్లడిల్లిపోయాయి. పశ్చిమ బెంగాల్ చొరబాటుదారులతో బాధపడుతున్నది. కాంగ్రెస్ క్షీణదశకు వచ్చిన తరువాత దాని పాత్రను ఆమ్ ఆద్మీ పార్టీ నిర్వహిస్తున్నది. దేశ సమైక్యతకు కాంగ్రెస్ ఎంత చేటు చేసిందో, ఆప్ అంతకు మించి చేటు చేస్తున్నది. పంజాబ్‌లో ఆప్ వచ్చిన తరువాత మళ్లీ ఖలిస్తానీ వాదం పెరిగిపోయింది. ఆప్ జాతీయ కన్వీనర్ ఖలిస్తానీ ఉగ్రవాద నేతల ఇళ్లలో ఆతిథ్యం పొందిన సంగతి ఒక వాస్తవం. సంత్ జర్నయిల్ సింగ్ భింద్రన్‌వాలే వంటి భయానక ఉగ్రవాదిని పెంచి పోషించిన ఘనత ఇండిరాగాంధీకి దక్కింది. ఇప్పుడు ఆప్ వేర్పాటువాదులు రెచ్చిపోతుంటే ప్రేక్షక పాత్ర వహిస్తున్నది. ఖలిస్తానీ తీవ్రవాదిని విడిపించేందుకు అరవింద్ కేజ్రీవాల్ డబ్బులు తీసుకున్నాడని విదేశీ గడ్డ మీద నుంచి అల్లరి చేస్తున్న ఖలిస్తానీ సానుభూతి పరులే చాటుతున్నారు. 2024 లోక్‌సభ పోరు ఈ కుటిల రాజకీయాన్నే ప్రతిబింబిస్తున్నది.

లోక్‌సభ బరిలో ఖలిస్తానీ మద్దతు

పోటీకి దిగిన వారు తమకు రాజ్యాంగం మీద విశ్వాసం లేదని బాహాటంగానే చెబుతున్నారు. ఎక్కువమంది జైళ్లలోనే ఉన్నారు కూడా. నామినేషన్లు కూడా అక్కడి నుంచే వేయవచ్చు. భారతీయ వ్యవస్థల మీద నమ్మకం లేకపోయినా పోటీ ఎందుకు? పోటీ పేరుతో వేర్పాటువాదులు, సానుభూతిపరులు ఏకం కావడానికేనట. వీరిలో గతంలో లోక్‌సభకు వెళ్లివచ్చిన వారు కూడా ఉన్నారు. ఎన్నికలలో పోటీ చేసిన అనుభవం, గెలిచిన అనుభవం కూడా వారి నేతలకు ఉన్నాయి. రాజ్యాంగాన్ని నమ్మం, అయినా అది ఇచ్చిన హక్కుతో పార్లమెంటులో ప్రవేశిస్తాం అంటున్నారు వీరు. దీనిని ఎలా అర్థం చేసుకోవాలి? ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి? పర్యవసానాలు ఎలా ఉండబోతున్నాయి? దీనితో ఒక విషయం స్పష్టం. భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కును భారతదేశ విచ్ఛిత్తికి యథేచ్ఛగా ఉపయోగించుకోవాలని వేర్పాటువాదులు అనుకుంటున్నారు. దేశంలోని ముస్లిం మతోన్మాదులు, మావోయిస్టులు, చర్చ్ ప్రేరేపిత వేర్పాటువాదులు చేస్తున్నదే పంజాబ్‌లో ఖలిస్తానీ వేర్పాటువాదులు కూడా చేస్తున్నారు.

ఆపరేషన్ బ్లూస్టార్‌తో ఎప్పటికీ ఆరని చిచ్చు రగిల్చిన కాంగ్రెస్ పంజాబ్‌ను దాని ఖర్మానికి దానిని వదిలేసింది. అక్కడ అధికారంలో ఉన్న ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆరోపణలతో జైలులో ఉన్నారు. దేశద్రోహం కేసుకు దగ్గరగా ఉన్నారు. ఇలాంటి పరిస్థితిలో పంజాబ్ ఎన్నికలు ఎలాంటి ఫలితాలను వెల్లడిస్తాయి?

2019 లోక్‌సభ ఎన్నికలతో పోల్చి చూస్తే ఈసారి పంజాబ్‌లో కొంత విపరీత పరిణామం కనిపిస్తున్నది. అప్పటి కంటే ఇప్పుడు ఎక్కువ మంది ఖలిస్తానీ మద్దతుదారులు లోక్‌సభలోకి రావడానికి పోటీ పడుతున్నారు. సిమ్రన్‌జిత్ సింగ్ మాన్ (అకాలీదళ్-అమృత్‌సర్) సహా ఎనిమిది మంది కరడుగట్టిన వేర్పాటువాదులు బరిలో ఉన్నారు. వారిస్ పంజాబ్‌దె అధిపతి అమృత్‌పాల్ సింగ్ కూడా పోటీలో ఉన్నారు. ప్రస్తుతం ఇతడు జైలులో ఉన్నాడు. నిజానికి 2022లో సంగ్రూర్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో సిమ్రన్‌జిత్ పోటీ చేశారు. రెండేళ్ల తరువాత ఇప్పుడు జరుగుతున్న సాధారణ ఎన్నికలలో ఇంతమంది వేర్పాటువాదులు పోటీ చేయడానికి సంగ్రూర్ ఉప ఎన్నికే కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. ఆ ఉప ఎన్నికలో సిమ్రన్‌జిత్ అధికార ఆప్ అభ్యర్థి గుర్మెయిల్ సింగ్‌ను 5,822 ఓట్ల తేడాతో ఓడించారు. ఇప్పుడు సిమ్రన్‌జిత్ మరొక ఆరుగురిని కూడా పోటీ చేయిస్తున్నారు. ఖుష్పాల్‌సింగ్ మాన్, బల్దేవ్‌సింగ్ గాగ్రా, అమృత్‌పాల్ చంద్రా, మణీంద్రపాల్ సింగ్ వరసగా ఆనందపూర్ సాహెబ్, ఫరీద్‌కోట, లూధియానా, పటియాలాల నుంచి పోటీ చేస్తున్నారు. హర్జిత్‌సింగ్ విర్క్, ఖజానా సింగ్ కర్నాల్, కురుక్షేత్ర నియోజకవర్గాల నుంచి పోటీ పడుతున్నారు. ఖదూర్ సాహెబ్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న అమృత్‌పాల్ అస్సాంలోని దిబ్రూగఢ్ జైలులో ఉన్నాడు.

ఇలాంటి వాతావరణంలో బీజేపీ తొలిసారి పంజాబ్‌లో స్వతంత్రంగా పోటీ చేస్తున్నది. అనుకున్నట్టుగానే రైతుల పేరుతో చెలామణి అవుతున్న విద్రోహశక్తుల నుంచి పార్టీకి ప్రతిఘటన ఎదురవుతున్నది. రాష్ట్రంలోని 13 స్థానాలకు ఏడో దశలో జూన్ 1న పోలింగ్ జరుగుతుంది. అన్ని స్థానాలకు బీజేపీ పోటీ పడుతున్నది.

కానీ పంజాబ్‌లో ఒంటరిగా పోటీ చేస్తున్నప్పటికీ అనూహ్యమైన ఫలితాలను బీజేపీ సాధిస్తుందని కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తమ పార్టీ ఇప్పుడు మొదటిస్థానంలో ఉందని ఆయన ప్రకటించారు.ఫరీద్‌కోట నుంచి

తుదారులు

పోటీ పడుతున్న హస్సరాజ్ హస్స్ నామినేషన్ దాఖలు కార్యక్రమానికి షెకావత్ హాజరయ్యారు. రెండేళ్ల క్రితం బీజేపీని వీడి శిరోమణి అకాలీదళ్‌లో చేరిన మాజీ ఎమ్మెల్యే సుఖ్‌జిత్ కైర్ సాహి తిరిగి బీజేపీలో చేరారు. ఎన్నికల ముందు ఇలాంటి చేరికలు, వీడ్కోళ్లు సహజమే అయినా సుఖ్‌జిత్ చేరిక వేళ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సునీల్ జాఖడ్ చెప్పిన విషయాలను గమనించవలసి ఉంటుంది. హిందువులు, సిక్కులకు మధ్య వైరుధ్యాలను పెంచడానికి కాంగ్రెస్ తన ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసిందని ఆయన అన్నారు. గతంలో ఏనాడూ అయోధ్య రామమందిరం గురించి ప్రస్తావించని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు రాముడి మీద విమర్శలు చేస్తున్నారు. కులాలు, మతాలు ఆధారంగా విభజించడానికి పాకిస్తాన్ కూడా చేయలేని స్థాయిలో కాంగ్రెస్ నాయకులు అంబికా సోనీ, ఇంకొందరు రాష్ట్ర నాయకులు చేశారని కూడా జాఖడ్ చెప్పారు.

మళ్లీ వేర్పాటువాద రాజకీయాలు చూద్దాం. అమృత్‌పాల్‌కు సిమ్రన్‌జిత్‌సింగ్ మాన్, పరంజిత్ కౌర్ ఖల్డా మద్దతు పలికారు. ఈ ఇద్దరు 2019 ఎన్నికలలో పోటీ చేసి రెండు లక్షలకు పైగా ఓట్లు సాధించారు. ఇప్పుడు అమృత్‌పాల్‌కు మద్దతుగా తన పార్టీ అభ్యర్థిని సిమ్రన్‌జిత్ పోటీ నుంచి విరమింప చేశారు. ఆమ్ ఆద్మీ పార్టీ దగా కారణంగా ప్రజలంతా తన పట్ల విశేషమైన అభిమానాన్ని చూపుతున్నారని అమృత్‌పాల్ తెలియచేశారు కూడా. అమృత్‌పాల్ ఖదూర్ సాహెబ్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసుకోవడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. ఇతడి పూర్వికుల స్వగ్రామం ఈ నియోజకవర్గంలోనే ఉంది. అలాగే వందలాది ఖలిస్తానీ మద్దతుదారులు ఉన్న తరన్‌తరన్ ప్రాంతం కూడా ఇందులోదే. పైగా ఇది పాకిస్తాన్ సరిహద్దులోనే ఉంది. అమృత్‌పాల్ మీద అకాలీదళ్ విర్సా సింగ్ వాల్తోతాను నిలిపింది. చిత్రం ఏమిటంటే విర్సా సింగ్ కూడా ఒకప్పుడు ఖలిస్తానీ కార్యకర్త. అకాలీదళ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నా ఖలిస్తానీ కార్యకర్తగా గతంలో తాను ఎన్ని ఘనకార్యాలు చేసినదీ విర్సాసింగ్ బాహాటంగానే చెప్పుకుంటున్నాడు.

ఫరీద్‌కోటలో పోటీ గురించి కూడా తెలుసుకోవాలి. ఇక్కడ ఖలిస్తానీ వేర్పాటువాదుల తరఫున పోటీలో ఉన్న అభ్యర్థి సరబ్‌జిత్ సింగ్. ఇందిరను హత్య చేసిన బియాంత్ సింగ్ కుమారుడు ఇతడు. కేవలం 12వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న సరబ్‌జిత్ ఎన్నికలలో పోటీ చేయడం ఇది నాలుగోసారి. గతంలో ఫతేగఢ్ సాహెబ్, భటిండాలలో పోటీ చేసినా ఓటమి పాలయ్యాడు. ఇతడు కూడా అమృత్‌పాల్ సింగ్ అనుచరుడే. సరబ్‌జిత్ సింగ్ రాజకీయ కుటుంబం నుంచి వచ్చినవాడే. ఇతడి తాత సుచా సింగ్, తల్లి బిమల్ కౌర్ పార్లమెంట్‌లో అడుగు పెట్టిన వాళ్లే.

శివసేన నాయకుడు సుధీర్ సూరిని హత్య చేసిన సందీప్ సింగ్ సన్నీ కూడా ఈ ఎన్నికలలో పోటీ పడుతున్నాడు. ఇతడు కూడా అమృతపాల్ సింగ్ మద్దతుదారుడే. ఇతడు అమృత్‌సర్ నుంచి పోటీ చేస్తున్నాడు. అయితే ఇతడి అభ్యర్థిత్వాన్ని సిమ్రన్‌జిత్ సింగ్ మాన్ వ్యతిరేకించాడు. అక్కడ పోటీ విరమించి, తన కుమారుడు ఇమన్‌సింగ్ మాన్‌కు మద్దతు ఇవ్వమని సిమ్రన్‌జిత్ సందీప్ సింగ్‌ను ఆదేశించాడు. ఇక్కడ పోటీ తీవ్రంగా ఉంది.

మాకు భారత రాజ్యాంగం మీద ఎలాంటి విశ్వాసం లేదు. అయినా ఆ రాజ్యాంగం ఇచ్చిన హక్కుతోనే పోటీ చేస్తున్నాం అంటున్నారు సిమ్రన్‌జిత్ సింగ్ మాన్, అమృత్‌పాల్ సింగ్. ఉప ఎన్నికలలో నెగ్గిన సిమ్రన్‌జిత్ సింగ్ మాన్ జూలై 18, 2022న రాజ్యాంగం పట్ల విశ్వాసం ప్రకటిస్తూనే లోక్‌సభలో ప్రమాణం చేశారు. ఇంతకీ ఇంత మంది వేర్పాటువాదులు లోక్‌సభకు పోటీ చేయడానికి వెనుక ఉన్న ఉద్దేశం ఏమై ఉండాలి? ఇందులో పెద్ద తర్కం ఏమీ లేదు. రాజ్యాంగం మీద విశ్వాసం లేదు అంటే, మరే భారతీయ వ్యవస్థ మీద వీరికి నమ్మకం లేదనే అర్థం. అయినా పోటీ ఎందుకు అంటే, పార్ల మెంటులో ప్రవేశించడమే. అలాగే వేర్పాటువాదుల మధ్య ఐక్యతను సాధించడానికే. ఖదూర్ సాహెబ్ నియోజకవర్గంలో వేర్పాటువాద సానుభూతిపరుల ఓట్లు చీలిపోకుండా ఉండేందుకు అన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందుకోసం వేర్పాటువాద శక్తులన్నీ ఏకమైనాయి. వేర్పాటువాదుల మధ్య ఐక్యత సాధించడానికి సిమ్రన్‌జిత్ శ్రమిస్తున్నాడు. వీళ్ల ప్రచారం ఏమిటి? దేశాన్ని చీలుస్తామనే. ప్రచార మంతా భారత వ్యతిరేకత చుట్టూనే తిరుగుతుంది. అందుకే ఈ ముఠాల మీద అధికారుల నిఘా కూడా గట్టిగానే ఉంది. అమృత్‌పాల్ మద్దతుదారులు నిర్వహించే ఒక యాప్‌ను అధికారులు నిలిపివేశారు. సిమ్రన్‌జిత్ సింగ్ మాన్‌కు ఎన్నికల అనుభవం తక్కువేమీ కాదు. ఇతడు మొదట చెప్పుకున్నట్టు 2022 ఉప ఎన్నికలలో నెగ్గి లోక్‌సభలో ప్రవేశించాడు. అంతకు ముందు 1989లో ఇతడి మద్దతుదారులు ఆరుగురు గెలిచారు. 1999లో సిమ్రన్‌జిత్ సంగ్రూర్ నుంచి గెలిచాడు. ఇప్పుడు కూడా ఈ ఎనిమిది మంది వేర్పాటువాదులు గెలిచి పార్లమెంటుకు వస్తారా? జూన్ 4 తరువాత తేలుతుంది. ★



దేశవ్యాప్తంగా సార్వత్రిక సమరం నడుస్తోంది. దాదాపు నెలరోజుల పాటు ఓట్ల జాతర కొనసాగుతోంది. ఏడు దశలుగా సాగుతోన్న ఈ సమరంలో నాలుగో దశ యుద్ధానికి తెరపడింది. మరో మూడు దశలు మిగిలి ఉన్నాయి. దేశ పాలనా పగ్గాలు ఎవరికి దక్కుతాయో నిర్ణయించే ఈ మెగా ఓట్ల జాతరపై ఒక్క మనదేశంలోనే కాదు....ప్రపంచ దేశాలు కూడా ఓ కన్నేసి చూస్తున్నాయి. స్వతంత్ర భారతావనిలో ఈ స్థాయిలో ఇంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికలు ఇవే. గతంలో ఎన్నడూ, ఏనాడూ ఈ స్థాయిలో ప్రపంచ దేశాలన్నీ భారతావనిలో జరుగుతున్న ఎన్నికల గురించి చర్చించలేదు. మరి.. ఇలాంటి ప్రత్యేకతను సంతరించుకున్న ఈ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెలుగు రాష్ట్రాల్లో పోలింగ్ ఘట్టం ముగిసింది. నాలుగో విడతలో రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగాయి. తెలంగాణలో పూర్తి ప్రశాంతంగా పోలింగ్ ముగిసింది. కానీ.. ఆంధ్రప్రదేశ్‌లో పార్లమెంటుతో పాటు.. అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరగడంతో సహజంగానే ప్రాధాన్యత పెరిగింది. పోటీ తత్వం ఎక్కువ కనిపించింది. చెదురుమదురు ఘటనలకు తోడు.. హింసాత్మక సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. పోలీసుల కాల్పులకూ దారి తీశాయి. పోలింగ్ ముగిసిన తర్వాత కూడా హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. దాడులు, ప్రతిదాడులు జరుగుతున్నాయి.

డబుల్ డిజిట్ పక్కా

తెలంగాణలో చరిత్ర సృష్టించబోతున్న బీజేపీ?

ఇటు.. తెలంగాణలో చూస్తే.. లోక్‌సభ స్థానాలకు హోరాహోరీగా ఎన్నికలు జరిగాయి. రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలకు పోలింగ్ జరిగింది. తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీకి, కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపిస్తున్న బీజేపీకి మధ్య నువ్వా? నేనా? అన్నట్లుగా పోలింగ్ తంతు కొనసాగింది. ఎన్నికల ప్రచారం మొదటినుంచీ హాట్ హాట్‌గా కొనసాగింది. భారతీయ జనతాపార్టీ తరపున ప్రధానమంత్రి నరేంద్రమోదీ మొదలుకొని, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, ముఖ్యనేతలు యోగీ ఆదిత్యనాథ్, జేపీ నడ్డా సహా కేంద్రమంత్రులు, బీజేపీ జాతీయస్థాయి నాయకులు తెలంగాణ వ్యాప్తంగా ప్రచారం నిర్వహించారు. విడతల వారీగా.. ప్రచార పర్వంలో భాగస్వాములయ్యారు. అటు.. కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీతో పాటు.. పలువురు జాతీయస్థాయి నేతలు ప్రచారం చేశారు.

ఇక, మొన్నటిదాకా తెలంగాణలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి మాత్రం చతికిల పడింది. కనీస పోటీలో కూడా లేకుండా పోయిందన్న విశ్లేషణలు సాగాయి. క్షేత్రస్థాయిలో పరిస్థితులు కూడా ఇదే అంశాన్ని తేటతెల్లం చేశాయి.

మరోవైపు.. తెలంగాణ వ్యాప్తంగా పోలింగ్ శాతం ఆశాజనకమైన నమోదయ్యింది. కొద్దిరోజులుగా ఠారెత్తించిన ఎండలు.. పోలింగ్ జరిగిన మే 13వ తేదీకి శాంతించాయి. మధ్యాహ్నం సమయంలో కూడా పెద్దగా ఎండ తాకిడి కనిపించకపోవడంతో.. మధ్యాహ్నం తర్వాత ఓటింగ్‌శాతం పెరిగింది. వాతావరణం అనుకూలించిన ఫలితంగా గత యేడాది కంటే ఈసారి ఎక్కువగా పోలింగ్ నమోదయ్యింది. సాయంత్రం ఆరు గంటలకే పోలింగ్ సమయం ముగిసిపోగా.. అప్పటివరకూ క్యూలైన్లలో ఉన్నవాళ్లకు ఓటు వేసే అవకాశం కల్పించడంతో.. రాత్రి పది గంటలు దాటిన తర్వాత కూడా కొన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ కొనసాగిన దృశ్యాలు కనిపించాయి. గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఎక్కువగా ఈసారి పోలింగ్ నమోదైంది.

ఉదయం 9 గంటల కల్లా 9.4 శాతంగా ఉన్న పోలింగ్ క్రమక్రమంగా అంతకంతకూ పెరిగింది. 11 గంటలకు 24.31 శాతం, మధ్యాహ్నం ఒంటి గంటకు 40.38 శాతం, మధ్యాహ్నం 3 గంటలకు 52.34 శాతంగా, సాయంత్రం 5 గంటలకు 61.16 శాతానికి పెరిగింది. రాత్రి 12 గంటలకల్లా 64.93 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే తుది రిపోర్టు వచ్చేనాటికి పోలింగ్ శాతం మరింత పెరగవచ్చునని చెప్పారు. 10 స్థానాల్లో పోలింగ్ శాతం 70 దాటడం ప్రాధాన్యతను సంతరించుకుంది. జంటనగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, చేవెళ్ల మినహాయిస్తే మిగిలిన అన్ని చోట్ల కూడా 60 నుంచి 70 శాతం ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా చూస్తే... ఆదిలాబాద్– 72.96, పెద్దపల్లి– 67.88, కరీంనగర్– 72.33, నిజామాబాద్– 71.50, జహీరాబాద్– 74.54, మెదక్– 74.38, మల్కాజ్‌గిరి– 50.12, సికింద్రాబాద్– 48.11, హైదరాబాద్– 46.08, చేవెళ్ల– 55.45, మహబూబ్‌నగర్– 71.54, నాగర్‌కర్నూల్– 68.86, నల్గొండ– 73.78, భువనగిరి– 76.47, వరంగల్– 68.29, మహబూబాబాద్–70.68, ఖమ్మం– 75.19 శాతం పోలింగ్ రికార్డయింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 62.69 శాతం పోలింగ్ నమోదు అయింది.

ఇక జిల్లాల వారీగా చూస్తే భువనగిరిలో అత్యధికంగా 76.47 శాతం పోలింగ్ నమోదైంది. అత్యల్పంగా ఎప్పటిలాగే హైదరాబాద్‌లో తక్కువ ఓటింగ్ నమోదైంది. మెట్రో నగరంలో 46.08 శాతం పోలింగ్ నమోదైంది.

ఇక రెండు స్థానాల్లో మినహా మిగిలిన అన్ని సెగ్మెంట్లలో 2019 పార్లమెంట్ ఎన్నికల కంటే ఎక్కువగా పోలింగ్ శాతం నమోదైంది. కాంగ్రెస్ బలంగా ఉన్న.. ఆ పార్టీ కంచుకోటలుగా భావించే నల్గొండ, ఖమ్మం పార్లమెంట్ స్థానాల్లో గత ఎన్నికల కంటే తక్కువ ఓటింగ్ శాతం నమోదైంది. నల్గొండ పార్లమెంట్ స్థానంలో 2019లో 74.15 శాతం పోలింగ్ నమోదు కాగా.. ఈసారి మాత్రం 73.78 శాతం పోలింగ్ నమోదైంది. ఇక ఖమ్మం స్థానంలో

సుజాత గోపగోని, 6302164068

2019లో 75.30 శాతం నమోదు కాగా.. ఈసారి 75.19 శాతం పోలింగ్ నమోదైంది.

దేశమంతటా ఏడు దశల్లో ఎన్నికలు జరుగుతున్న కారణంగా తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడే పోలింగ్ పూర్తయినా.. జూన్ 4వ తేదీనే ఫలితాలు వెల్లడి కానున్నాయి. దీంతో, అప్పటిదాకా రాజకీయ పార్టీలన్నింటికీ టెన్షన్ తప్పదు. అయితే, తెలంగాణలో ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత మొదటినుంచీ ఉన్న వాతావరణం.. ఎన్నికల వేళ ఓటర్ల ట్రెండ్, పోలింగ్ రోజు ముఖ్యంగా యువ ఓటర్ల ఉత్సాహం చూస్తే.. ఆదినుంచీ అనుకున్న ఫలితాలే ప్రస్ఫుటమవుతాయన్న సంకేతాలు వచ్చేశాయి.

ప్రధానంగా తెలంగాణలో రాజకీయ పార్టీల పరిస్థితులు, వాటికి ఉన్న ఆదరణ గమనిస్తే.. భారత రాష్ట్ర సమితి కనీస పోటీ కూడా ఇచ్చే పరిస్థితి లేదన్నది విశ్లేషకుల మాట. పోలింగ్ సమీపిస్తున్న వేళ.. కేసీఆర్ షరామామూలు గానే ఫామ్‌హౌజ్ నుంచి బయటకు వచ్చి బస్సుయాత్ర చేపట్టినప్పటికీ ఆయన ప్రసంగశైలిలో అధికార దర్పం స్పష్టంగా కనిపించింది. ఇంకా అధికారంలో ఉన్నట్లుగానే ఆయన ప్రసంగమంతా సాగింది. ఎదుటివాళ్లను తక్కువ చేయడం, దూషణలతో హీటెక్కించడం వంటి పరిణామాలకు కారణమయ్యారు.

ఇక, తెలంగాణలో జాతీయ పార్టీలైన భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌పార్టీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. ఈ రెండు పార్టీల ముఖాముఖి పోరుకు కూడా ఓ కారణముంది. గత నవంబర్‌లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం సాధించడం, ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో సహజంగానే ప్రభుత్వంపై ఉండే ఆసక్తి, అనుకూల పరిస్థితులు ఆ పార్టీకి కాస్త ఊపును తీసుకొచ్చాయి. ఇక భారతీయ జనతాపార్టీ క్షేత్ర స్థాయిలో బలం పుంజుకోవడం.. జాతీయ స్థాయిలో ప్రధాని నరేంద్రమోదీకి ఉన్న ఛరిష్మా ఆ పార్టీకి జోష్‌ను తీసుకొచ్చాయి. అంతేకాదు.. ఇవి లోక్‌సభ ఎన్నికలు కాబట్టి.. రాష్ట్రస్థాయిలో ప్రభావం చూపించగలిగే పార్టీలు కాకుండా.. జాతీయస్థాయిలో సత్తాచాటే పార్టీపైనే జనం మొగ్గుచూపారు. దేశంలో ఎన్డీఏ సర్కారు రెండోసారి అధికారం చేపట్టి మూడోసారి జనంలోకి వచ్చింది.

ప్రపంచ దేశాల్లో భారతదేశం ప్రతిష్ట ముందెన్నడూ లేని విధంగా ఎవరెస్టు శిఖరమంతగా ఎగిసిపడుతోంది. ఓ రకంగా ప్రపంచాన్ని శాసించే శక్తి మంతమైన దేశంగాభారత్ అవతరించబోతోంది. ఆ దృశ్యాలు కళ్లముందు సాక్షాత్కరిస్తున్నాయి కూడా. ఈ పరిస్థితుల్లో ప్రజలు.. ముఖ్యంగా ఓటర్లు చైతన్య వంతమైనట్లు కనిపించారు. ఈ పరిస్థితులకు తోడు.. సోషల్ మీడియా ఈ ఎన్నికలను బాగా ప్రభావితం చేసింది. సోషల్ మీడియా ద్వారా ఓటర్లు చైతన్య వంతులయ్యారు.

అసెంబ్లీ ఎన్నికలకు, పార్లమెంటు ఎన్నికలకు మధ్య వ్యత్యాసాన్ని, ప్రాధాన్యతను, ఓటర్ల బాధ్యతను సోషల్ మీడియా తెలియజెప్పింది. ఫలితంగా స్థానిక అంశాలను పక్కనబెట్టిన ఓటర్లు.. కేవలం జాతీయ స్థాయి అంశాలు, దేశ రక్షణ, దేశ నిర్మాణం, దేశ సార్వభౌమాధికారం మాత్రమే చూసి ఓటేసినట్లు స్పష్టమవుతోంది.

కేంద్రంలోని ప్రస్తుత ఎన్డీఏ ప్రభుత్వం దేశ ఔన్నత్యాన్ని పెంచిన అంశమే కేంద్రీకృతంగా ఓటు ప్రక్రియ కొనసాగింది. అందుకే అసెంబ్లీ ఎన్నికల్లో ఇతర పార్టీలకు ఓటు వేసిన వాళ్లు కూడా ఈ సారి కమలం గుర్తుకు ఓటేశామని బహిరంగంగానే చెబుతున్నారు. అందుకే తెలంగాణలో బీజేపీ కొత్తశక్తిగా మారే సందర్భం సమీపించింది. ఫలితంగా తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ ఖాయమన్నది స్పష్టమయ్యింది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



ఆంధ్రప్రదేశ్ శాసనసభ, లోక్‌సభలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు పోటెత్తారు. పోలైన ఓట్ల శాతం పూర్తి వివరాలు ఇంతవరకు రానప్పటికీ 80 శాతం మించవచ్చని సమాచారం. పెరిగిన పోలింగ్ శాతం అధికార వైసీపీ పట్ల ప్రజల అనుగ్రహమా? లేక ఆగ్రహమా? అనేది జూన్ 4న తేలుతుంది. విద్య, ఉపాధి, ఉద్యోగం, అభివృద్ధి అనే అంశాలే అజెండాగా పోలింగ్ జరిగింది. యువత పోలింగ్‌లో ఎక్కువగా పాల్గొన్నారు. నిరుద్యోగులు ఓటు రూపంలో తమ ఆగ్రహాన్ని చూపించారు. అలాగే వారి తల్లిదండ్రులతో కూడా ఓట్లేయించారు. గల్ఫ్, నార్వే, స్వీడన్, కెనడా, మారిషస్ వంటి దేశాల్లో స్థిరపడిన వారు సహా పక్క రాష్ట్రాల్లో పనిచేస్తున్న లక్షల మంది యువత దొరికిన వాహనంలో రాష్ట్రానికి వచ్చి ఓటేసి వెళ్లిపోయారు. ఒక లక్ష్యం, కసితో ఓటు వేయాలన్న భావన వీరిలో కనిపించింది. 'ఈసారి ఓటేయకపోతే సర్వస్వం కోల్పోతాం!' అనే ఆందోళనతోనే వీరంతా తరలివచ్చినట్లు చెబుతున్నారు.

భారీ పో

ఆగ్రహమా?-

పోలింగ్ నాటి (మే 13) ఉదయం ఆరున్న గంటలకే పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరారు. 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ఓటర్ల కోలాహలంతో సాయంత్రం వరకు ఏకరీతిలో ఉత్సాహంగా సాగింది. సాధారణంగా ఉదయం మందకొడిగా మొదలై తర్వాత పుంజుకొని, సాయంత్రానికి పోలింగ్ జోరు తగ్గుతుంది. ఈసారి అలాలేదు. అత్యధిక బూత్‌లవద్ద రోజంతా ఓటర్ల బారులు కనిపించాయి. రాష్ట్రంలో మూడు వేలకు పైగా బూత్‌లలో అర్ధరాత్రి దాకా పోలింగ్ కొనసాగడం గమనార్హం. విద్యావంతులు, ఉద్యోగులు, యువత, ఎగువ మధ్య తరగతి వారు, గ్రామీణులు, రైతులు, కార్మికులు, అంతా పోలింగ్ బూత్‌లకు తరలివచ్చారు. క్యూలో ఓపిగ్గా నిలబడి గంటైనా, రెండు గంటలైనా వేచిచూసి ఓటేశారు.

హింసాత్మకమే... కానీ!

పోలింగ్ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఓటమి భయమో... ఓటు చేజారుతోందని అర్థమైందో గానీ వర్గాలు విచ్చలవిడిగా దాడులు, దౌర్జన్యాలకు దిగాయి. పల్నాడులో భారీగా దాడులు చేశారు. కొన్ని గ్రామాల్లో ఓటర్లను పోలింగ్‌లో పాల్గొనకుండా బెదిరించారు. ఈవీయంలను ధ్వంసం చేశారు. అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎస్పీ వాహనంపైనే దాడి చేశారు. పలుచోట్ల టీడీపీ ఏజెంట్లను కొట్టారు. జమ్మలమడుగులో వైసీపీ,బీజేపీ వర్గాల మధ్య భౌతిక దాడులు జరిగాయి. ఆయా ఘటనలపై టీడీపీ, బీజేపీ నేతలు ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేశారు. అయితే... గత ఎన్నికలతో పోల్చితే ఈసారి హింసాత్మక ఘటనలు తక్కువే అని, ఓట్ల గల్లంతు పైనా ఫిర్యాదులు తక్కువగానే వచ్చాయని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఓట్ల తొలగింపుపై మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో జనం ముందే అప్రమత్తమై, తమ ఓట్లను కాపాడుకున్నారు. ఈవీఎంలు మొరాయించడంతో పలుచోట్ల పోలింగ్ ఆలస్యంగా మొదలైంది.

గెలుపుపై బీజేపీ ధీమా

ఎన్నికల్లో గెలుపుపై బీజేపీ అభ్యర్థులు ధీమా వ్యక్తంచేస్తున్నారు. వైసీపీ ఐదేళ్ల ప్రజావ్యతిరేక పాలన, ఎన్డీఏ మ్యానిఫెస్టో ఓటర్లను బాగా ప్రభావితం చేశాయంటున్నారు. మిత్రపక్షాల సంపూర్ణ సహకారం వల్ల సామాజిక వర్గాల వారీగా ఓటర్ల నుంచి పూర్తి మద్దతు లభించిందంటున్నారు. వైసీపీ పాలనతో విసిగిపోయిన ఓటర్లు ఎన్డీయే వైపు మొగ్గు చూపడంతో తమ విజయావకాశాలు మరింత పెరిగాయని అభిప్రాయపడ్డారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సహా బీజేపీ అగ్రనేతలూ తమ ఎన్నికల ప్రచారంలో, జగన్ ప్రభుత్వ అవినీతి, అరాచకాలను తీవ్రంగా ఎండగట్టడం వంటివి ప్రజలపై విస్తృత ప్రభావం చూపాయన్న భావన వ్యక్తమవుతోంది. ఈ ఎన్నికల్లో బీజేపీ 6 లోక్‌సభ స్థానాల నుంచి.10 అసెంబ్లీ నియోజకవర్గాలలో పోటీ చేసింది. అరకు, అనకాపల్లి, రాజమహేంద్రవరం, నరసాపురం, రాజంపేట, తిరుపతి లోక్‌సభ నియోజకవర్గాల్లో అభ్యర్థులు కొత్తపల్లి గీత, సీఎం రమేశ్, పురందేశ్వరి, శ్రీనివాస వర్మ, నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, వరప్రసాదరావు గెలుపే లక్ష్యంగా చేసిన ప్రచారం సానుకూలంగా మారిందంటున్నారు. కనీసం నాలుగు స్థానాలు గెలిచే అవకాశాలు ఉన్నాయంటున్నారు. అలాగే ఎచ్చెర్ల, ధర్మవరం, ఆదోని, జమ్మలమడుగు, బద్వేలు, అరకు, విశాఖ నార్త్, కైకలూరు, విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు కూడా విజయాల ముంగిట నిలిచారు. విశాఖ నార్త్, కైకలూరు, విజయవాడ వెస్ట్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో భాజపా అభ్యర్థులు విష్ణుకుమార్ రాజు, మాజీమంత్రి కామినేని శ్రీనివాస్, నుజనాచౌదరి, అనవర్తి అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జమ్మల మడుగు అభ్యర్థి మాజీ మంత్రి ఆదినారాయణ రెడ్డి, ధర్మవరం అభ్యర్థి వై.నత్యకుమార్‌లు దాదావు విజయం సాధించినట్లుగానే పార్టీ వర్గాలు భావిస్తు న్నాయి. ఆదోని, ఎచ్చెర్ల, బద్వేలు, అరకు నియోజకవర్గాల్లో నువ్వా నేనా అన్నట్లు పోటీ ఉన్నా... ఓటింగ్ సరళి ప్రకారం గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు.

తెదేపాలో జోష్

ఈ ఎన్నికలు తెలుగుదేశం శ్రేణుల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి. ఈ ఏడాది జనవరి నుంచి ప్రభుత్వాన్ని మార్చాలన్న ధోరణి కనిపించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి ప్రజలలో ప్రభుత్వంపట్ల అయిదేళ్లుగా దాగిన ఆగ్రహం బహిర్గతమైంది. ప్రభుత్వ ప్రజా వ్యతిరేకవిధానాలు, పెరిగిన ధరలను అదుపుచేయలేకపోవడం, ఉపాధి అవకాశాలు కల్పించకపోవడం, తీవ్రమైన అవినీతి, ముఖ్యమంత్రి కేంద్రంగా అవినీతి ఆరోపణలు రావడం, అమరావతి రాజధానిని ఉద్దేశపూర్వకంగా అణచివేసేందుకు ప్రయత్నించడం, అభివృద్ధి మాట మరచి సంక్షేమం జపం చేయడం, రైతులు, నిర్మాణరంగ కార్మికులు, నిరుద్యోగులు, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు ఇలా అన్ని వర్గాలను ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో వాటిని తెలుగుదేశం పార్టీ మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లింది. దాంతో ప్రజల్లోనూ చైతన్యం పెరిగి ఓటేశారు. యువత పెద్ద సంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనడం... ఇతర రాష్ట్రాల నుంచి ఆరు లక్షలకుపైగా ఓటర్లు తరలి రావడం వంటి పరిణామాలు తమకు విజయం చేకూర్చనున్నట్లు తెదేపా శ్రేణులు పేర్కొంటున్నాయి. ఓటింగ్ 80 శాతం దాటుతుందన్న అంచనాలతో కనీసం 130-140 అసెంబ్లీ సీట్లు, 23 వరకు లోక్‌సభ

టీఎన్. భూషణ్



పోలింగ్ అనుగ్రహమా?

స్థానాలు గెలుస్తామని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఎన్నికల వ్యూహాలు, కార్యాచరణ, ప్రచారశైలిలో ప్రతి దశలోనూ అధికారపార్టీపై ఎన్డీయే పైచేయి సాధించిందని, ఓటింగ్ సరళి కూడా దానికి అద్దం పట్టిందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. సరియైన సమయంలో జనసేన, బీజేపీలతో తెదేపా జట్టుకట్టడం, సీట్ల సర్దుబాటు ప్రక్రియను సాఫీగా పూర్తిచేయడం, గతానికంటే భిన్నంగా ముందుగా మెజారిటీ స్థానాల్లో అభ్యర్థుల్ని ప్రకటించడం బాగా కలిసివచ్చిందని కూటమి శ్రేణులు భావిస్తున్నాయి. మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటులో ఎక్కడైనా క్షేత్రస్థాయిలో చిన్న చిన్న ఇబ్బందులు తలెత్తినా... అగ్రనాయకత్వం వెంటనే స్పందించి సర్దుబాటు చేయడం, ఓట్ల బదిలీ సజావుగా జరిగేలా చూడటం వంటివి ఎన్డీఏ బలాలుగా పేర్కొంటున్నాయి. అదే సమయంలో ప్రభుత్వంపై ప్రజల్లో పెల్లుబుకుతున్న వ్యతిరేకత ఎన్డీయేకు కలిసొచ్చి భారీ విజయాన్ని కట్టబెట్టబోతోందని అంచనాలు వేస్తున్నాయి.

జనసేనలో ఉత్సాహం

ఎన్డీయే కూటమిలోని జనసేన కూడా అత్యధిక స్థానాల్లో గెలుపుపై ధీమాగా ఉంది. తాను పోటీ చేసిన 2 లోక్‌సభ స్థానాల్లోనూ, 21 అసెంబ్లీ స్థానాల్లో 18 చోట్ల గెలుపు తథ్యమని, 3 చోట్ల గట్టిపోటీ ఉందని పార్టీ అంతర్గత అంచనాలు పేర్కొంటున్నాయి. పోలింగు పూర్తయ్యాక పరిస్థితుల్ని విశ్లేషించి, క్షేత్ర స్థాయి సమాచారం ఆధారంగా పార్టీ వర్గాలు ఈ లెక్కలు వేశాయి. ప్రభుత్వ వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందని సమాచారం. ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పోటీ చేసిన పిఠాపురంలో భారీ మెజారిటీ వస్తుందనే ధీమాతో పార్టీ శ్రేణులు ఉన్నాయి. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ బరిలో నిలిచిన తెనాలిలోనూ గెలుపు ఖాయంగా మారింది. అక్కడ వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పోలింగ్ కేంద్రంలో వ్యవహరించిన తీరు సంచలనమైంది. ఆయన అక్కడి ఓటరును కొట్టడంతో నియోజకవర్గంలో వైసీపీకి మరింత ప్రతికూల పరిస్థితి ఏర్పడింది. పాలకొండ, పోలవరం వంటి ఎస్టీ రిజర్వు నియోజక వర్గాల్లో జనసేన పోటీకి దిగింది. తొలుత అక్కడ గట్టి పోటీ కనిపించినా చివరకు రెండు స్థానాల్లోనూ పార్టీకి సానుకూల వాతావరణం ఏర్పడింది. రాజోలులో జనసేనకు మద్దతు ఏక పక్షంగా లభించిందని క్షేత్రస్థాయి సమాచారం. రాజా నగరంలో తొలుత గట్టిపోటీ ఉంటుందని భావించినా చివరకు సానుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా, విశాఖపట్నం జిల్లాల్లో జనసేన పోటీ చేసిన ప్రతి స్థానంలోనూ గెలుస్తుందని పార్టీ వర్గాలు పేర్కొంటున్నారు. నెల్లిమర్లలో తొలుత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నా క్రమేణా అభ్యర్థి మాధవికి తెదేపా, బీజేపీ శ్రేణులు పూర్తిస్థాయిలో సహకరించడం కలిసొచ్చింది. పి. గన్నవరం, రైల్వే కోడూరు, తిరుపతి శాసనసభ నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఎదురైంది. వీటిలో కొద్ది మెజారిటీతోనైనా బయటపడతా మనే ధీమాతో పార్టీ వర్గాలు ఉన్నాయి. మచిలీపట్నం లోక్‌సభ నియోజకవర్గంలో పూర్తి అనుకూల పరిస్థితులున్నాయని అంచనా. కాకినాడ లోక్‌సభ స్థానంలో కొంతమేర క్రాస్ ఓటింగ్ జరిగినట్లు తెలిసింది. కాకినాడ గ్రామీణ, పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గాల్లో జనసేన బరిలో నిలవడం, పార్టీ అధినేత పిఠాపురంలో పోటీ చేయడం ఇక్కడ లోకసభ అభ్యర్థికి అనుకూలాంశాలయ్యాయి. సామాజికవర్గంతో పాటు తెదేపా, బీజేపీ పొత్తు ఈ లోక్‌సభ నియోజకవర్గంలో జనసేనకు సానుకూలమైంది. కూటమి మద్దతు ఇచ్చిన అనేక నియోజక వర్గాల్లో తెదేపా, బీజేపీ అభ్యర్థులకు జనసేన యువత అండగా నిలిచింది.

వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే అన్నాబత్తుని శివ కుమార్ పోలింగ్ కేంద్రంలో వ్యవహరించిన తీరు సంచలనమైంది. ఆయన అక్కడి ఓటరును కొట్టడంతో నియోజకవర్గంలో వైసీపీకి మరింత ప్రతికూల పరిస్థితి ఏర్పడింది.

వైసీపీలో ఆందోళన

రాష్ట్రంలో పోలింగ్ సరళి పాలక పక్షం వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఓటర్లు భారీగా పోటెత్తడం, అర్ధరాత్రి దాటినా వెయ్యికిపైగా పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ కొనసాగడం తమకు అనుకూలమో కాదో ఆ పార్టీ నేతలకు అంతుపట్టడం లేదు. వారి మాటల్లో కాస్త నైరాశ్యం కనిపిస్తోందని ప్రత్యర్థులు అంటున్నారు. గెలుస్తామని చెబుతున్నా ఆత్మవిశ్వాసం మాత్రం లోపించిందంటున్నారు. మహిళలు పెద్దఎత్తున ఓటింగ్‌లో పాల్గొనడం తమకే లాభమని, సంక్షేమ పథకాల అమలువల్లే వారు పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చారని కొందరు అభ్యర్థులు తెలిపారు. మొత్తంగా 97 నుంచి 100 అసెంబ్లీ స్థానాలు దక్కించుకుంటామని అంటున్నారు. అయితే తాడేపల్లి ప్యాలెస్ మాత్రం 130 సీట్లకు తగ్గవని లెక్కలు వేస్తోంది. మహిళలు, యువత భారీసంఖ్యలో తమకే ఓట్లేశారని అంటోంది. గ్రామీణంలో తమకే అనుకూలంగా ఉంటుందని మొదటి నుంచి పార్టీ అంచనా వేస్తోంది. క్షేత్రస్థాయిలో మాత్రం ఇందుకు భిన్నంగా ఉందంటున్నారు. ప్రతి ఇంట్లోనూ ఒకరిద్దరు నిరుద్యోగులు ఏళ్ల తరబడి ఖాళీగా ఉండంటం వారికి ఉద్యోగం ఇప్పించలేని ప్రభుత్వం పట్ల భారీగా వ్యతిరేకత గూడుకట్టుకుందన్న విషయాన్ని వైసీపీ నాయకత్వం గుర్తించడం లేదు. పేదల తిండి సంగతి అటుంచి అప్పులు తీర్చడానికి కూడా సరిపోవడం లేదనే వాస్తవాన్ని వైసీపీ వైకాపా గుర్తించలేదు. పెరిగిన ధరలను అదుపు చేయక పోవడం కూడా ఆ పార్టీ తమ వైఫల్యంగా గుర్తించ లేదు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టు, టీడీపీ కూటమి సూపర్‌సిక్స్ హామీల ప్రభావం అంచనా వేయలేక పోతున్నారు. ఓటర్లలో వెల్లివిరిసిన చైతన్యం.. క్షేత్రస్థాయిలో ఎదురైన అనుభవాలతో వారిలో అంతర్గతంగా భయం నెలకొన్నట్లు వారి మాటలతో తెలిసిపోతోందని.రాజకీయ వర్గాలు అంటున్నాయి. ఏడాది కిందట 175 అసెంబ్లీ.. 25 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకుంటామని సీఎం జగన్ ఆర్భాటంగా ప్రకటించారు. వైసీపీ నేతలు, శ్రేణుల్లో అయితే పోలింగ్ ముగిశాక.. నైరాశ్యం కనిపించింది. కానీ అది కనబడకుండా భారీ విజయం తథ్యమని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



23

నాటి రామాయణం నేటి గ్రామాయణం

స్వరాజ్యాన్ని రామరాజ్యంగా మారుస్తామని మన నాయకులు చెపుతున్నారు. రామరాజ్యమంటే వీరికి తెలుసా?

లంకా విజయానంతరం రామచంద్రుడు అయోధ్యానగరాన్ని రాజధానిగా జేసికొని కోసలరాజ్యాన్ని నవ్యంగా భవ్యంగా పాలించాడు. ఆ మహారాజు ధ్యేయం ప్రజల కష్టాలను పారద్రోలడం. రామరాజ్యములో ప్రజలందరూ ఆనందనందోహనిస్యందతుందిల హృదయార విందులే. అందరూ ధర్మాత్ములే రామునే దేవునిగా భావిస్తుండేవారే. నేటి గ్రామాయణములో వలె విద్రోహాలు విద్వేషాలు నామమాత్రంగానైనా రామాయణ కాలములో లేవు.

"సర్వం ముదితమేవాసీత్
సర్వో ధర్మపరోభవతే
కామమేవానుపశ్యన్తో
నాభ్యహింపన్ పరస్పరమ్"

యుద్ధకాండ... 181-102 శ్లో।

"ఆసన్ వర్షసహస్రాణి
తథావుత్ర వహస్రిణ।
నిరామయా విశోకాశ్చ
రామేరాజ్యం ప్రజాపతి"

యుద్ధకాండ 103

రాముడు రాజ్యం చేస్తుంటే ప్రజలు వేయేండ్లు జీవించేవారట. బహుపుత్ర సంతానం పొందేవారట. రోగమన్నదే ఎరుగరట. అందరూ నిరోగులే అందరూ అశోకులే.

మన గ్రామాయణ కాలములోనో ఆకలి చావులు అద్భుతముగా వస్తుంటాయి. ఇక పిల్లల సంగ తంటారేమో దరిద్రనారాయణులకు పిల్లలెందుకు? అందుకే మన ప్రభుత్వమువారు ఇద్దరు, ముగ్గురు చాలంటూ ముద్దు ముద్దుగా హితోపదేశం చేయడానికి కోట్లకొలదీ ధనం ఖర్చు పెడుతున్నారు. ఇక రోగాల సంగతి ఆలోచిస్తే అవి అపూర్వాలు అద్భుతాలు. విభిషగ్వరేణ్యునికి తెలియరానిది. ఆసుపత్రులలో పడకల సంఖ్య పెంచుతూనే ఉంది ప్రభుత్వం. మందులమాట మరచిపోవాలి. ఉన్నా అంతా కల్తీ. పూర్వ 'వైద్యో నారాయణో హరిః" అన్నారు. హరి హరి ఇప్పుడామాట స్మరించనేరాదు. కాని వారంతా హరిస్తూనే ఉన్నారు. ఇక ఆనాడు ప్రజలు అశోకులైతే ఈ గ్రామాయణ కాలంలో సుశోకులౌతున్నారు. అన్నమో రామచంద్రాయని అరుస్తూనే ఉన్నారు. ధరవరలను చూచి గగ్గోలు పెడుతున్నారు.

వట్టాభి షేకంనాడు రాముడు తనకు ఇంద్రాదులవలన లభించిన కానుకలను తన మిత్రులకు వీరాధి వీరులకు పంచివేశాడు. ఇక మన నాయకులు మాత్రం ఊరుకొన్నారా? తనకు మంచి పదవి లభించగానే తనవారికే పదవులను, పారితోషికాలను పంచిపెడుతున్నారు. రామాయణ కాలములో ప్రజలందరు ధర్మనిరతులే. సత్యవ్రతులే, శుభలక్షణనంపన్నులే, ధర్మ పరాయణులే.

'ఆసన్ ప్రజా ధర్మరతా
రమేకావతి వానృతా।
సర్వే లక్షణ సంపన్నా
స్సర్వే ధర్మ పరాయణాః॥

ఇక మన గ్రామాయణ కాలములోనో ధర్మం నాలుగు పాదాలతో గాదు నలభై పాదాలతో నడుస్తుంది. దానిమార్గాలు చీకటిబజారులు, పానశాలలు, జూదగృహాలు. ఇక సత్యదేవతా? అదెక్కడ? పంచదార పర్మిటు కావలసివస్తే పంచాయితీ ప్రెసిడెంటుననో, మంత్రిగారి మనిషిననో అనత్యం ఆడాలి. సత్యవ్రతం వూనినవాడు గ్రామాయణములో ఏది దొరకక చచ్చిపోతాడు. అందుకే మనం నత్యార్థం మానుకొన్నాము మార్చుకొన్నాము. 'కాలానుమతోధర్మః' అన్నారు గదా పెద్దలు. ఇక నేడు శుభ లక్షణాల కేమికొరత? హిప్పీలలాగు, హీరోలలాగు రకరకాల వేషాలు, రంగురంగుల పూతలు.

నాటి రామాయణముకంటె, నేటి గ్రామయణం అత్యద్భుతము, వర్ణనాతీతం. దీనిని వ్రాయడానికి అపర వాల్మీకి జనించాలి.

శ్రీ వి.ఎల్.నాయుడు
జాగృతి 09.09.1974 సంచిక నుంచి

సప్తరుషులలో ఒకరైన అత్రి బ్రహ్మమానస పుత్రుడు. పదిమంది ప్రజాపతులు ఆయన సంతతి వారే. ఆయన గురించి రుగ్వేదంలో ప్రముఖంగా ఉంది. అందులోని ఐదవ మండలాన్ని ఆయన గౌరవార్థం 'అత్రి'మండలంగా పేర్కొన్నారు. అత్రి మహర్షి భార్య అనసూయ మహాపతివ్రత. దేవాహుతి కర్దము దంపతుల తొమ్మిది మంది కుమార్తెలలో ఒకరైన ఆమె అత్రి మహర్షి జీవిత ప్రస్థానంలో కీలక వ్యక్తి.ఆమె పాతివ్రత్య విశిష్టతను వివరించే అనేక కథనాలు ఉన్నాయి. అత్రి మహర్షి సత్వరజస్తమో త్రిగుణాలకు అతీతుడు కాగా, ఆమె 'అసూయ' లేనిది. అలా రెండే దివ్య వ్యక్తిత్వాలు కలిగి దాంపత్య జీవితానికి ఆదర్శులయ్యారు. ఆ దంపతులకు త్రిమూర్తుల అంశలతో చంద్రుడు, దత్తాత్రేయుడు, దుర్వాసుడు జన్మించారని భాగవతం చెబుతోంది.

పతివ్రత సుమతి (శీలవతి) శాపకారణంగా సూర్యోదయం నిలిచిపోవడంతో, త్రిమూర్తులు అనసూయ ద్వారా ఆమె శాపాన్ని ఉపసంహరింపచేశారు. అందుకు ప్రతిగా వారు వరం కోరుకోమనడంతో, త్రిమూర్తులే పుత్రులుగా జన్మించాలని అర్థించింది. అలా బ్రహ్మవిష్ణు మహేశ్వరులు పుత్రులుగా జన్మించారు.

అత్రి మహర్షి రాసిన ఆత్రేయ ధర్మశాస్త్ర గ్రంథాలు దానధర్మాలు, జపతపాలు, రహస్య ప్రాయశ్చిత్తాలు వంటి వాటిని వివరిస్తాయి. 'నీవు

మహాభారత యుద్ధకాలం

23



భారతదేశ చరిత్రలో మహాభారత యుద్ధం ఒక ప్రముఖ సంఘటన. కృష్ణద్వైపాయన నామధేయుడైన వేదవ్యాసుడు నేటి బిహార్‌లోని రాజగృహం అనే చోట ఒక గుహలో సమాధిస్తుడై మహాభారతాన్ని రచించాడు. సర్వకాల, సర్వధర్మ సర్వదేశ జ్ఞానకోశం మహాభారతం. ఇది పంచమ వేదంగా అభివర్ణితమైన సర్వ విజ్ఞానఎవర్వం. ఈ గ్రంథరచనకు మూడు సంవత్సరాలు పట్టింది. భారతదేశాన్ని ఏలిన రెండు వంశాలు తమ ఆధిపత్యస్థాపనకై జరిపిన సంగ్రామ గాథ ఇందులో వర్ణితం. ఇది ధర్మానికి, అధర్మానికి జరిగిన ధర్మయుద్ధం. భారతదేశ చరిత్రలోనే కాదు ప్రపంచ చరిత్రలోనే ఇది ఒక అపూర్వ సంఘటన.

క్రీస్తు పూర్వం 3101లో కలియుగం ప్రారంభానికి ముందు 36 సంవత్సరాల పూర్వమే అంటే క్రీస్తు పూర్వం 3137లో ఢిల్లీ సమీపంలోని కురుక్షేత్ర మైదానంలో ఈ యుద్ధం జరిగింది. అయితే ఆధునిక చారిత్రకవేత్తలు ఈ తేదీని రకరకాలుగా చెపుతున్నారు.

మేజర్ ఏల్ అనే చరిత్రకారుడు ఈ యుద్ధం క్రీస్తుపూర్వం 889లో జరిగిందన్నారు. బెంట్లీ ఈ తేదీని క్రీ.పూ. 575 గాను, పార్గిటెర్, కీ.పూ 850 అని, సీతానాథ్ ప్రధాన్ కీ.పూ 1250 అని, కె.పి. జైస్వాల్ కీ.పూ 1450 అని, ప్రీమ్యోరన్ హిస్టరీ ఆఫ్ బిహార్ అనే గ్రంథంలో త్రివేదికీ.పూ 1887 అని, వెలాండి అయ్యర్ క్రీ.పూ 1194 అక్టోబర్ 14, అని సతీశ్‌చంద్ర విద్యాభూషణ్ కీ.పూ1922 అని, డి.ఎస్. త్రివేది క్రీస్తు పూర్వం 3137 అని, తాల్బోయన్ వేలర్ కీ.పూ 6000 అని. జి.డి.య చౌలియత్ క్రీస్తుపూర్వం 19000 అని భావించాడు.

ఇక తిథుల విషయానికి వస్తే విద్వాంసులు రకరకాల తిథులు చెప్పారు. అలగ్జాండర్ సెంద్రోకొట్టస్ సమకాలికత్వాన్ని వేద ప్రమాణంగా తీసుకొన్నారు. ఐతే సెంద్రోకొట్టస్ వదాన్ని సముద్రగుప్తునికి పర్యాయపదంగా పరిగణించాలి. కాని అలా జరగలేదు.

చంద్రగుప్తమౌర్యునికి పర్యాయవదంగా పరిగణించారు. అందువల్ల చంద్రగుప్తమౌర్యుని పాలనా కాలాన్ని ప్రమాణంగా తీసుకొని తిథులు నిర్ణయించారు. నంద వంశాన్ని పతనం చేసి చంద్రగుప్తమౌర్యుడు అధికారాన్ని కైవసం చేసుకొన్నాడు. అయితే పురాణోక్తులను ఆలంబనంగా తీసుకొని మహాభారత యుద్ధకాలాన్ని సులభంగా నిర్ధారించవచ్చు. అర్జున పౌత్రుడైన పరీక్షిత్తు జననం మహాపద్మనందుని రాజ్యాభిషేక కాలానికి మధ్య గడచిన వ్యవధిని ఈ కింది విధంగా సాధించవచ్చు. మహాభారత యుద్ధకాలంలో పరీక్షిత్తు జన్మించాడు.

"మహాపద్మాభిషేకాత్తు
జన్మయాం సత్ పరిక్షిత
ఏకం వర్ష సహస్రంతు
జ్ఞేయమ్ పంచశతీత్తరమ్

పరీక్షిత్తు జననానికి, మహాపద్మనందుని రాజ్యాభిషేకానికి మధ్య 1501 సంవత్సరాలు గతించాయని దీని అర్థం. అయితే ఈ శ్లోకానికి అనేక రకాల అర్థాలు చెప్పారు. వేరువేరు లెక్కలు ఇచ్చారు. 515, 850, 950, 1015, 1050, 1115, 1500, 1501, 1053, 1510, 2500 సంవత్సరాలు. అలెగ్జాండరు. చంద్రగుప్త మౌర్యుడు క్రీస్తుపూర్వం 4వ శతాబ్ధికి చెందిన సమకాలికులని చరిత్రకారులు చెపుతున్నారు.

కాని భారతదేశ చరిత్రలో ఇది ఒక దోషం అలెగ్జాండర్ దండయాత్ర తేదీలు నిశ్చయంగా ఉన్నాయి. అలాగే చంద్రగుప్త మౌర్యుని కాలం గురించి కూడ ఇదమిత్థమైన వివరాలు ఉన్నాయి. ఈ రెండు తేది వివరాలు భారతదేశ చరిత్ర కాలగణనకు మూలాలు. దీనిని బట్టి నందవంశ సంస్థాపకుడైన మహాపద్మనందుని కాలం క్రీస్తు పూర్వం 5వ శతాబ్దం (322+40) లో 365 లేదా (322+100) 422గా భావించవచ్చు.

ఖగోళశాస్త్ర విజ్ఞానం అంతగా తెలియనందువల్ల పౌరాణిక భాష్యకారులు పై శ్లోకాన్ని సరిగా అవగాహన చేసుకోలేక పోతున్నారనిపిస్తుంది. ఈ శ్లోకంలోని సంఖ్య 1498 లేదా 1500 అయి ఉండాలని వీరు అంటున్నారు. నంద వంశానికి ముందు ఈ దేశాన్ని పాలించిన రాజవంశాల శాసన కాలాన్ని న్యాయసంగతంగా రుజువు పరచడానికి వారీ విధంగా అంటున్నారు.

జాగృతి
ఏప్రిల్ 27, 1974 సంచిక నుంచి

రుషి శ్రేష్ఠుడవు, విశ్వ విదుడవు. లోకానికి హితకరమైన ధర్మ సూక్ష్మాలను వివరించండి' అన్న పలువురు రుషులు, బ్రాహ్మణుల విన్నపం మేరకు వాటిని తన 'అత్రి సంహితి'లో పొందుపరిచారు. వాటిలో చాతుర్వర్ణ ధర్మాలు, సంతానం, దత్తత స్వీకారం వంటివి వివరిస్తాయి. దత్తత స్వీకరణ ప్రక్రియను మొదట ప్రవేశపెట్టింది అత్రిమహర్షే. సంతానం లేని దంపతులకు అలా పుత్రభిక్ష ప్రసాదించిన మహనీయుడుగా మన్ననలు అందుకున్నాడు. సీతారాములు, లక్ష్మణుడు వనవాస సమయంలో అత్రి మహర్షి ఆశ్రమాన్ని సందర్శించారు. రామపత్ని జానకికి అనసూయ పాతివ్రత్య ధర్మరహస్యాలను వివరించింది. ద్వాపర యుగంలో కురుపాండవుల మధ్య సయోధ్య కుదిర్చేందుకు యత్నించిన వారిలో అత్రి మహర్షి ఒకరు. గంగావతరణకు అత్రి దంపతులు అందిన సహకారానికి, వారికి తపస్సుకు మెచ్చిన పరమశివుడు, 'అత్రీశ్వరుని'గా వెలిసినట్లు శివపురాణం చెబుతోంది. రుషులు ఎంత మహిమాన్వితులైనా పాలకులను కీర్తించడం తప్పుకాదన్నది అత్రి మహర్షి భావన. అశ్వమేధయాగం నిర్వహించిన పృథు చక్రవర్తిని శ్లాఘించడం పట్ల అక్కడే ఉన్న గౌతమ మహర్షి అభ్యంతరం పెట్టారట. 'న విష్ణుః పృథ్వీ పతిః' (విష్ణువు అంశ లేకపోతే పృథ్వీపతి కాలేడు) అన్నట్టు ఆయనలోని విష్ణువు అంశనే గౌరవించాను తప్ప,ఇతర లక్షణాలను, గుణాగణాలను పరిగణనలోకి తీసుకోలేదని వివరించాడు. ధర్మ సూక్ష్మవేత్తగా ప్రసిద్ధుడైన సనత్కుమార రుషి కూడా ఆయన మాటలను సమర్థించారు.

– రామచంద్ర రామానుజ

వివేకానంద సూక్తిశతి

it is gentleness that has the strength to live on and to fructify, and not mere brutality and physical force.

సాధువర్తనమ్మె సాధించునేదైన
హింసవద్దు మనకు హీనమౌను
శక్తి వంతమైన సాధుగుణమె మిన్న
వినుడి స్వామి సద్వివేక వాణి!!

బండిరాజుల శంకర్

ఎలాంటి వ్యామోహపు పొరలు మనసుకు, శరీరానికి అంటించుకోకుండా ఓ రుషి పుంగవుడిలా ఉండిపోయాడు! సమాజ అవసరాల్ని గుర్తించి రుషులు గృహస్థాశ్రమం స్వీకరించినట్లుగా తనూ తన బాధ్యతలు నిర్వహిస్తూనే సాంసారికమైన అనుభూతులని ఎందుకు చవిచూడకూడదు?

అయితే... తనకు పరిశోధనలే ప్రాణం.

దానికి ఆటంకం కలిగించని స్త్రీ, సంతానాన్ని కనిచ్చి పెంచటానికి మాత్రమే ఉపయోగపడే స్త్రీ తనకు కావాలి.

ఆ నిర్ణయం తీసుకున్నాక అతడింక ఆలస్యం చెయ్యలేదు. వెంటనే తల్లి సత్యవతికి మెయిలిచ్చాడు. ఆమె ఆన్‌లైన్‌లోకి రాగానే, "ఈ మధ్య ప్రభుత్వాలు నాకొక ప్రపోజల్ పెట్టిన విషయం విన్నావా?" అడిగాడు.

"విన్నాను! అన్నీ తెలవకున్నా, తమ్ముడు చెప్పాడు! ఏమి లాభం కన్నా? నా కొడుక్కు పుట్టిన బిడ్డ, నా ఇంట్లో తిరిగి, నా ఇంట్లో పెరిగి, మా వంశాంకురంగా పెద్దవాడయి పేరు తెచ్చుకుంటే సంతోషంగాని, ఎవరికో పుట్టి, ఎక్కడో పెరిగితే, మాకానందమేమున్టుంది? వాడెలా పెరుగుతున్నాడో, ఏంచేస్తు న్నాడో మాకు తెలవదు కదా?" అంది.

"పిచ్చమ్మా! ఇప్పుడు సైన్సుతో పాటు న్యాయ నిబంధనలూ పెరిగాయి. డాక్టర్ వ్యాస్ రూపాంకురం ప్రపంచంలో ఏ మూలన జన్మించినా, నా సంతానంగా అది భారతదేశానికి చెందినవాడిగా మెడికల్ కౌన్సిల్, ఐ.ఎన్.ఓ నిర్ణయిస్తుంది. కాబట్టి నీకా

సందేహమక్కరలేదు.

"అసలు శారీరక సుఖాల మీద నాకు మనసు లేదు. ఇంతవరకు నాలో పురుషత్వపు జాడలను నేనే గమనించలేదు. ఒక్క మాటలో చెప్పాలంటే నేనింత వరకు నాలో నేను కూడా రమించని బ్రహ్మచారిని. ఇకముందా విషయమాలోచించాలి!" చెప్పాడు.

"వివాహం చేసుకుంటే నీకొచ్చిన నష్టమేమిటి?" అడిగింది.

''నష్టమేమీ లేదు. కానీ, ఓ వరవడిలో ప్రయాణిస్తున్న నే పెళ్లితో 'దిశ' మార్చుకున్న నదిలా అయిపోతే, నా ఆశయాలు దెబ్బతింటాయి. సంసారం కోసం నా సమయాన్ని వెచ్చించాల్సి వస్తుంది!" చెప్పాడు.

"ఏమిటో! తమ్ముడికి పెళ్లయి, పిల్లలు పుట్టక వాడలా! ఆరోగ్యం, చదువు, అందం, హోదా ఉండి నీవిలా! ఏదైతేనేమి, నా రెండు కళ్లకు చూపులేనట్లుగా ఉంది!" విచారించింది సత్యవతి.

"పోనీ, కాంట్రాక్టు మ్యారేజి, బిడ్డను కని, ఇచ్చి వెళ్లిపోయే అమ్మాయిలెవరయినా దొరుకుతారేమో చూడు. చదువు, అందం, సంస్కారం ఉంటే చాలు. గంగావతరణాన్ని భరించిన శివుడిలా నన్ను కేవలం బిడ్డను కనటానికి భరించే ఇల్లాలిగా ఉండాలి. ఆమెకు నేనన్నీ సమకూర్చగలను. అయితే, ఆమెకు సంబంధించిన అనుబంధాల సంకెళ్లు నాకుండ కూడదు. అంగీకారమయితే అలాంటి అమ్మాయిని చూడు!" చెప్పి ఫోన్ పెట్టేశాడు వ్యాస్.

అక్కడికే ఆవిడ చాలా ఆనందపడిపోయింది.

* * *

గీరా, భద్ర, వరూధిని, నాన్సీ, కల్పలత మరోసారి డాక్టర్ వరదను కలిశారు.

"హలో... ఏమిటిలా వచ్చారు?" చిరునవ్వుతూ పలకరించింది వరద.

డాక్టర్ వరద తత్వమే అంత. ఎంతగా శాస్త్ర విజ్ఞానం మీద పట్టు కలిగి ఉంటుందో, అంతకు రెట్టింపు సహనాన్ని పేషంట్ల పట్ల కనబరుస్తుంది.

ప్రస్తుతం ఆమె ఓ సరోగెట్ మదర్‌కు సిజేరియన్ చెయ్యాలి. అందుకే డేట్ నిర్ణయించింది. అయితే, ఆ పేషంటుకు అనుకోకుండా లేబర్ పెయిన్స్ ప్రారంభమయ్యాయి.

రౌండ్స్‌కు వెళ్లి చెక్ చేసినపుడు బేబి తల సరైన స్థితిలో లేదు. కానీ, కొన్ని లక్షణాలు కనిపించాయి. తను నిర్ణయించిన తేదీతో సంబంధం లేకుండా అనూహ్యంగా ఆ శిశువు తల క్రిందికొచ్చి సరోగేట్ మదర్‌కి పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి.

అది వరదను సందేహంలో పడేసింది. వెంటనే గూగుల్‌కు లాగినయి, అలా జరిగినా శిశువు క్షేమంగానే ఉంటుంది. అలాంటి దశలో సిజేరియన్ కన్నా సహజ ప్రసవమే క్షేమమని తేల్చుకుని రిలాక్సయింది.

'ఎందుకో వాడికంత తొందర, బైటపడటానికి' అనుకుంది. అంత టెన్షన్‌లో కూడా తన కోసం వచ్చినవారిని సున్నితంగా రిసీవ్ చేసుకుంది.

"చెప్పండి...!" తాపీగా ప్రశ్నించింది.

"మీరు సూచించిన విషయాల్ని మేం ఆలోచించాం. మంచిదేననిపించింది!" చెప్పింది నాన్సీ.

''గుడ్! పెళ్లయిన వారిలో కన్నా, మీలో యౌవ్వనం ప్రారంభమయినప్పటి నుంచి వెలువడే 'అండాలు' చాలా ఆరోగ్యవంతంగా, బలంగా, చైతన్యవంతంగా ఉంటాయి. రెండోది, అవి వృథాగా పోవడం. గృహిణులకయితే వారికే అవసరం. నేటి పరిస్థితుల్లో రేడియేషన్, కాలుష్యం, టెన్షన్ వంటివి ఎక్కువమంది స్త్రీ, పురుషుల్ని సంతానహీనులుగా నిలబెట్టాయి. మీ ఆలోచన చాలా ప్రయోజనకర మైనది. నేనెంత కమర్షియల్ డాక్టర్నయినా, నాకూ మానవత్వముంది. అందుకే, మీకు ఇన్‌ఫాం చేశాను. అఫ్‌కోర్స్! మీకన్ని విషయాలు తెలియజేసి, అంగీకారం తరువాతనే అనుకోండి!" చెప్పింది.

ఆమె మాటల్లో ఉద్వేగం లేదు. బక్రాలు దొరికారన్న సంతోషం లేదు. చాలా క్యాజ్‌వల్‌గా ఉంది. ఆ హుందాతనానికి ఆశ్చర్యపోయారు వాళ్లు.

"అందుకే మా 'అండాలు' వృథా కాకుండా, వాటిని 'దానం' చేద్దామనుకుంటున్నాం. మాకూ కొంచెం ఆర్థిక వెసులుబాటు ఉంటుంది" చెప్పింది భద్ర.

సంబరాజు లీల (లట్టుపల్లి)

"థాంక్యూ! మీరు గొప్పగా ఆలోచించి శాక్రిఫైజ్ చేస్తున్నారు" అంది వరద.

"దానికి మీరింత గొప్ప పేరు పెట్టనవసరం లేదు డాక్టర్! మాలో వృథాగా పోయే వాటిని, అంటే, మాకవసరం లేనివాటిని మాత్రమే ఇస్తున్నాం. అదీ ఫ్రీగా కాదు, డబ్బు డిమాండ్ చేసి మరీ తీసుకుంటున్నాం!" కరాఖండిగా చెప్పేసింది నాన్సి.

"ఆగు నాన్సీ! దీనికి శాస్త్రీయంగా వైజ్ఞానికంగా ఏవో ఆరోగ్యసూత్రాలు, సమస్యలు ముడివడే

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

ఉంటాయి. అంత తేలిగ్గా మాట్లాడకు! మనలో నెలకు ఒక అండం విడుదలవుతుంది కాబట్టి, అల్టర్‌నేట్ మంత్‌లో దానం చేసి, ఓ నెల ఉంచుకుని మరో నెల ఇద్దాం. లేకుంటే, మనకూ ముందు ముందు ఏమయినా అవసరపడొచ్చు!'' మధ్యేమార్గంగా ఆలోచిస్తున్నట్టు చెప్పింది వరూధిని.

''గుడ్ ఐడియా! నిజమే. మనం బ్యాలెన్స్‌గా ఉండటానికి హార్మోన్స్ ఉపయోగపడతాయి. అండాశయాలు లేకుంటే, అండాలు ఉత్పత్తి కావు. అందుకే గర్భసంచి తొలగించాల్సి వస్తే కూడా ఓవరీస్ ఉంచుతారు.

''భగవంతుడు అన్నీ ఆలోచించే, మానవదేహాల్ని సృష్టించాడు. తెలివైన మానవుడు వాటిని సొమ్ము చేసుకుంటున్నాడంతే! ప్రకృతి మనకు నిస్వార్థంగా ఇచ్చినవాటిని, ఆర్థికపరంగా మనం ఉపయోగించుకుంటున్నా వాటిని మరో మంచిపనికే ఉపయోగిస్తున్నందుకు చింతించవలసినదేమీ కాదిది!''వరూధిని చెప్పింది అంగీకరిస్తూ.

''మీరు చెప్పిందానికి అంగీకరిస్తున్నాం డాక్టర్! తొందరపెట్టకుండా మాకూ ఆలోచించుకునే సమయమిచ్చారు. భవిష్యత్తులో కుటుంబ జీవనం, ఐమీన్ దాంపత్య జీవనంలో మాకెలాంటి సమస్యలూ రావుగా!'' ఆరిందాలా ప్రశ్నించింది కల్పలత.

వారివంక ఒక్కక్షణం నవ్వుతూ చూసింది డాక్టర్ వరద. ఆమెకు వారి మనసులు అర్థమయ్యాయి. డాక్టర్స్‌కే కాదు, ఇలాంటి వారికి కూడా పెట్టుబడి లేని సంపాదన కావాలి. అది అవసరాలకు కావచ్చు, విలాసాలకు కావచ్చు. ఎప్పుడైనా ఇచ్చేవాళ్లుంటేనే తీసుకునేవాళ్లు తయారవుతారు. అందుకు వీళ్లు... సిద్ధంగానే ఉన్నారు. తేల్చాల్సింది తనే! వారి మనసుల లోని సందేహాల్ని తీర్చటమే తన పని అనుకుంటూ, ''మీకు ఎలాంటి సమస్యలూ రావు. రెండోది. ఈ విషయాలన్నీ చాలా గోప్యంగా ఉంటాయి. కడుపున మోసే మీరు గాని, మీ గర్భాన్ని అద్దెకు తీసుకున్న

''ప్రకృతిలో భగవంతుడు అన్నీ ఆలోచించే, మానవదేహాల్ని సృష్టించాడు. తెలివైన మానవుడు వాటిని సొమ్ము చేసుకుంటున్నా డంతే! ప్రకృతి మనకు నిస్వార్థంగా ఇచ్చిన వాటిని, ఆర్థికపరంగా మనం ఉపయోగించు కుంటున్నా వాటిని మరో మంచిపనికే ఉపయో గిస్తున్నందుకు చింతించవలసినదేమీ కాదిది!''వరూధిని చెప్పింది అంగీకరిస్తూ.

వాళ్లుగాని ఒకరినొకరు కలవరు. కేవలం డీఎన్ఏ పరీక్షతో వారి బిడ్డల్ని గుర్తించి తీసుకునివెళ్లిపోతారు. ఏ నెలలో 'అండం' అవసరమౌతుందో, ఆ నెలలో ముందు పదిహేను రోజులు, మీలో హార్మోన్స్ సరిగా పనిచెయ్యటానికి, అండాలు చైతన్యవంతంగా, ఆరోగ్యంగా విడుదల కావటానికి 'ప్రాజెస్తాన్' టాబలెట్స్ ఇస్తాం.

''దానివల్ల సరోగేట్ మదర్‌కు ఎలాంటి పునరుత్పత్తి సమస్యలు రావు. డొనేట్ చేసే గర్భస్థశిశువు ఆరోగ్యంగా ఎదగటానికి గర్భాశయపు గోడలు గట్టిపడి పిండాన్ని రక్షిస్తాయి.

''మీరెలాంటి సందేహాలు పెట్టుకోకుండా ముందుకు సాగవచ్చు. దీనికి మీకు నేను హామీగా ఉంటాను!'' చెప్పింది డాక్టర్ వరద.

వాళ్లు నవ్వి ఊరుకున్నారు.

గీరా మాత్రం ''ఓకే, లాస్టు ఒన్ థింగ్. జన్యుపరంగా, మా డీఎన్ఏ కూడా ఉంటుంది కాబట్టి, శిశువు మీద భవిష్యత్తులో మాకేమయినా హక్కుంటుందా?'' ప్రశ్నించింది.

''ఉండదు. అయినా, శిశువు ఎవరో, ఎక్కడుందో మీకు తెలిస్తేగా హక్కు గురించి ఆలోచించటానికి! రెండోది, జన్యుపరంగానయినా మీరు దాన్ని దానంగా ఇచ్చేశారు. ఆర్థికపరంగా డబ్బు తీసుకుని ఒప్పందం చేసుకున్నారు కాబట్టి, కోర్టుకు వెళ్లినా మీ హక్కు ఫలించదు'' చెప్పింది.

తిరిగి ''మీరేమి వర్రీ కావద్దు. మీ పిల్లలు మీకూ పుడతారు'' అంది డాక్టర్ వరద.



''ఇదేదో అపరాధంగా భావించొద్దు. మీరివ్వకున్నా అది నిరుపయోగమై మీ ఋతుచక్రం లోంచి జారిపోయేదే. ఇలా మీరు డొనేట్ చేయడానికి ముందుకొచ్చినందుకు పిల్లల్లేని ఎంతోమంది దంపతులకు ఉపయోగపడతారు. వాళ్లు తల్లిదండ్రులయి, ఆ తల్లులు మాతృత్వం సాధిస్తే, ఆ గొప్పదనానికి పరోక్షంగా కారణం మీరే అవుతారు!'' చెప్పింది డాక్టర్ వరద.

''మేము అండాలని డొనేట్ చేస్తాం. మా వివాహం అయ్యేంతవరకు!'' చెప్పారు.

''నేను దేనికయినా, ఐమీన్ సరోగెట్ మదర్ గానయినా సిద్ధమే!'' చెప్పింది నాన్సి.

''నాకూ సరోగెట్ మదర్‌గా రావాలనుంది. నాకు తొమ్మిది నెలలు బిడ్డను మోసి కనాలనుంది. నిజానికి నాకా అవకాశం లేదు. నేను, పెళ్లయి, భర్త వదిలేసిన అమ్మాయిని కాబట్టి, అక్రమంగా పిల్లల్ని కనలేను. ఓ తల్లిగా అది లేకుండా ఉండలేను'' స్థిరంగా చెప్పింది గీరా.

వరద వాళ్లను పంపేసి లేచింది రౌండ్స్‌కు.

* * *

డాక్టర్ వ్యాన్ విశ్రాంతిగా తన గదిలో కూర్చున్నాడు. మనసు నిలకడగా లేదని తొలిసారిగా అతనికే అనిపించింది.

ఎందుకు నా మైండిలా అప్‌సెట్ అయింది? అమ్మ కోరిక సహజమేగదా! అందులో తప్పేముంది?

నిజమే, ఒక వ్యక్తిగా చూసుకుంటే నా పర్సనల్ లైఫ్ నా స్వంతం. కానీ నా ప్రతిభను నమ్మి నా పైన ప్రతీ ప్రభుత్వం బిలియన్‌ల కొద్దీ డాలర్లు ఖర్చు చేస్తున్నది. అలాంటప్పుడు. నా జీవితం, నా ఒక్కనిది కాదు. సమాజానిది. నా తదనంతరం నా తెలివితేటల్ని, మేధస్సును మరో తరానికందించే బాధ్యత నాదే కదా!

అలా ఇవ్వనని, అది నా వ్యక్తిగతమనుకోవటం తప్పే! అయితే అమ్మ కోరిక తీర్చటంలో తప్పులేదు. కేవలం బిడ్డను కనిచ్చే ఒప్పందంపై ఏ అమ్మాయి అయినా కాంట్రాక్టు పద్ధతికి ఒప్పుకుంటే... తన ఆలోచనలకు తనే నవ్వుకున్నాడు.

వివాహం, సంతానం, గృహస్థజీవనం అనేది భారతీయ వ్యవస్థలో సర్వసాధారణం. అది సామాజికమైనది కూడా. ఆ సమాజంలోంచి వచ్చిన తను ఇంతగా ఆలోచించాల్సి రావటం ఆశ్చర్యం అనిపించింది. **(సశేషం)**

నీల

యుఎస్ వర్సిటీల్లో అరాచకం

చెప్పేటందుకే నీతులని రుజువు చేస్తున్న అమెరికా

అసలు మతమనేదే మత్తుమందు లాంటిదని భావించే కమ్యూనిస్టులు, వారికి తోడు స్వలింగసంపర్కులు, ఫెమినిస్టులు కలిసి... దైవ నిందకు మొండెం నుంచి తలను వేరు చేయడమే శిక్ష అని విశ్వసించే మతం... స్వలింగ సంపర్కుల కాళ్లు, చేతులు తీసివేసే మతం, ట్రాన్స్‌జెండర్లను మేడల మీద నుంచి మిద్దెల మీద నుంచి విసిరేసే మతం.. మహిళలకు స్వేచ్ఛే ఉండదని భావించి వారిని బురఖాలకు పరిమితం చేసే మతమైన ఇస్లామ్‌ను విశ్వసించే ఇస్లామిస్టులతో కలిసి.. అమెరికాలోని యూనివర్సిటీలలో పాలస్తీనాకు అనుకూలంగా, ఇజ్రాయె ల్‌కు వ్యతిరేకంగా చేపడుతున్న నిరసనలు, సృష్టిస్తున్న గందరగోళం ప్రపంచాన్ని నిశ్చేష్టులను చేయడం విచిత్రం కాదు. సైద్ధాంతికంగా పరస్పర విరుద్ధమైన, విపరీత భావజాలం కలిగిన శక్తులు చేతులు కలిపితే సమాజంలో ఏర్పడేది అరాచకమేనన్నది యుఎస్‌కు అనుభవమైంది. నిన్నటివరకూ, మానవ హక్కులు, వాక్ స్వాతంత్ర్యంపై ప్రపంచానికి ఉపన్యాసాలు ఇచ్చిన అమెరికా ప్రభుత్వం, నేడు తన నట్టింట్లో జరుగుతున్న ఆ నిరసనలపై ఉక్కుపాదం మోపి, అరెస్టులు చేయడం ఆ దేశపు ద్వంద్వ వైఖరిని ప్రపంచం ఎదుట బట్టబయలు చేసింది.

పాలస్తీనా, ఇజ్రాయెల్ యుద్ధంతో అమెరికాకు ప్రత్యక్ష సంబంధం ఏమీలేదు. ఇజ్రాయెల్ మిత్రదేశం కనుక దానికి మద్దతుగా నిలబడ్డదనుకుంటే పొర పాటే. పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో ఉన్న కుబేరులలో తొంభై శాతంమంది యూదులే. ఆర్థిక వ్యవస్థకు ఊపిర్లు ఊదేవారు. అందుకే, తాను ప్రపంచానికి ఇచ్చే ఉపన్యాసాలను పక్కకు పెట్టి మరీ ఈ నిరసనలను యుఎస్ అణిచేస్తున్నదన్నది.

యుఎస్ వర్సిటీల్లో సమస్య ఎప్పుడు ప్రారంభమైంది?

సున్నీ ఇస్లామిస్టు తీవ్రవాద సంస్థ హమాస్, మరొక నాలుగు ఇతర పాలస్తీనా తీవ్రవాద గ్రూపులతో కలిసి అక్టోబర్ 7వ తేదీని 'ఆపరేషన్ అల్ అక్సా స్టార్మ్' పేరుతో ఇజ్రాయెల్‌పై మిలటరీ స్థాయి తీవ్రవాద దాడి చేసింది. ఈ దాడిలో దాదాపు 1200మంది ఇజ్రాయెలీలు, విదేశీయులు మరణించగా, సుమారు 240మందిని ఇజ్రాయెల్ నుంచి గాజాకు బందీలుగా ఈ తీవ్రవాదులు పట్టుకుపోయారు. దీనితో ఆగ్రహించిన ఇజ్రాయెల్ హమాస్‌ను నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేసి, గాజాపై దాడులు ప్రారంభించింది. అప్పటి నుంచి 34,596మంది పాలస్తీనా పౌరులు మరణించారని హమాస్ పాలనా యంత్రాంగం చెబుతోంది.

ఈ నేపథ్యంలో, అమెరికాలోని యూనివర్సిటీలు అన్నింటిలో ఇజ్రాయెల్‌కు, యూదులకు వ్యతిరేకంగా ఆ రోజు నుంచే తీవ్ర చర్చలు, విభేదాలు, హింస ప్రారంభమయ్యాయి. అమెరికాలో విశిష్టమైనవిగా చెప్పుకునే 30 యూనివర్సిటీ క్యాంపస్‌లలో నిరసన కారులను చెదరగొట్టేందుకు వారిపై బ్యాటన్లను, టేజర్లను ప్రయోగించి 2000మందికిపైగా నిరసన చేస్తున్న విద్యార్థులను, ఇతరులను పోలీసులు గత నెలలో అరెస్టు చేశారు. వీరిలో భారతీయులు, భారతీయ సంతతికి చెందిన వారు ఉండడం ఆందోళన కలిగించే విషయం. కాగా, అరెస్టు అయిన వారిలో విద్యార్థులు కాని వారు కూడా ఉండడం ఈ నిరసనల వెనుక ఉన్న ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని

ప్రశ్నించేలా చేస్తోంది. కొలంబియా వర్సిటీలోని హామిల్టన్ హాల్‌పై దాడి చేసి, పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నవారిలో 30శాతంమంది తమ విద్యార్థులే కాదని వర్సిటీ అధికారులు చెప్పడం గమనార్హం. ఈ ఘటనలతో మానవహక్కులు, వాక్‌స్వాతంత్ర్య ప్రతిపాదకుడిగా చెప్పుకుంటూ అందరిపై పెత్తనం చేసే అమెరికా ఇమేజ్‌పై మబ్బులు కమ్ముకుంటున్నాయి. అందరికీ చెప్పే నీతులు తాను ఆచరించకపోవడంతో దాని విశ్వసనీయతే ప్రశ్నార్థకం అవుతోంది.

పాలస్తీనా అనుకూల వైఖరికి ఎప్పుడో విత్తనాలు పడ్డాయా?

గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెలీలపై హమాస్ దాడి చేసిన కొద్ది గంటల నుంచే అమెరికన్ యూనివర్సిటీలలో ఉత్సాహం వెల్లివిరిసింది. విద్యార్థులు పాలస్తీనాను సమర్థిస్తూ, యూదులకు వ్యతిరేకంగా జరిగిన హింసపై నంబరాలు జరుపుకోవడం, అక్కడి యూనివర్సిటీల మానవత్వం, సమ్మిళితత్వం అన్న ఆదర్శాలపై ప్రశ్నలు తలెత్తాలా చేశాయి. పాలస్తీనా చేపట్టిన మిస్సైల్, భూమిపై దాడులకు స్పందనగా ఇజ్రాయెల్ చేపట్టిన దాడులను మొదటగా హార్వార్డ్ యూనివర్సిటీ, కొలంబియా యూనివర్సిటీ, జార్జ్‌టౌన్ యూనివర్సిటీలలో ఉన్న పాలస్తీనా అనుకూల సిబ్బంది, విద్యార్థులు ఖండించి ఆందోళనలు ప్రారంభించారు. దీనితోపాటుగా యూదు విద్యార్థులను, అధ్యాపకులను, ఇజ్రాయెలీ మద్దతుదారులను వేధించడం, బెదిరించడం మొదలైంది. తర్వాత నెలల్లో దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు అన్నింటి నుంచీ ఇటువంటి ఘటనలు జరుగుతున్నాయనే విషయం వెలుగులోకి వచ్చింది. అమెరికన్ విశ్వవిద్యాలయ ఆవరణలలో యూదుల పట్ల వ్యతిరేకత, ద్వేషం తీవ్రమయ్యాయి.

కాంగ్రెస్ విచారణలు

దీనితో డిసెంబర్ 5, 2023న జరిగిన కాంగ్రెస్ (అమెరికా అత్యున్నత చట్టసభ) విచారణలో విద్యావేత్తలవర్గంలో అంతర్లీనంగా ఉన్న యూదు వ్యతిరేకత బయటపడింది. కొన్ని సందర్భాలలో యూదులను హననం చేయడాన్ని సమర్థించ వచ్చన్న అభిప్రాయాలను కొందరు ప్రొఫెసర్లు తమ వాజ్మూలాలలో వ్యక్తం చేసిన ప్పుడు యుఎస్ విద్యావేత్తలలో పాతుకుపోయిన అజెండాలు బయటపడ్డాయి. ఈ విచారణ తర్వాత హార్వార్డ్ యూనివర్సిటీ, యూనివర్సిటీ ఆఫ్ పెన్సిల్వేనియా అధ్యక్షులు క్లాడిన్ గే, లిజ్ మాగిల్ తమ పదవుల నుంచి తప్పుకోగా, ఎంఐటి ప్రస్తుత అధ్యక్షురాలు శాలీ కార్న్‌బ్లూత్ తీవ్రమైన ప్రశ్నలను ఎదుర్కొనడం గమనిస్తే, యుఎస్‌లోని ఈ అగ్ర విద్యా సంస్థలలో యూదు వ్యతిరేకతను పరిష్కరించే ఉద్దేశం వారికి లేదనే విషయం స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. ఐదు గంటల కాంగ్రెస్ విచారణ తర్వాత కూడా, యూదుల హననానికి అనుకూలంగా చేసిన నినాదాలు, ఇచ్చిన పిలుపులు వ్యవస్థ విధానాలను ఉల్లంఘిస్తున్నాయా అన్న ప్రశ్నకు స్పష్టమైన జవాబులు విద్యావేత్తలు ఇవ్వకపోవడం అన్నది, యుఎస్ విద్యావేత్తలలో, విశ్వవిద్యాలయాల వ్యవస్థలలో పాతుకుపోయిన అజెండాలను, వాటిని ప్రొఫెసర్లు బలపరచడాన్ని బయటపెట్టింది. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, గాజాల మధ్య దాడులు కొనసాగుతున్న క్రమంలో, యూదు వ్యతిరేకత అంశంలో యూఎస్ యూనివర్సిటీలపై నిఘా పెరిగింది.

యూదులకు వ్యతిరేకంగా కాల్పనిక కథనాలు

పశ్చిమాసియాలో ఈ ఘటనలు వెలుగులోకి రావడం నడుమ యుఎస్ యూనివర్సిటీలలో యూదులకు వ్యతిరేక కథనాలు, ప్రచారాలు తీవ్రమయ్యాయి. ఈ క్రమంలోనే యూదు విద్యార్థులను, ఇజ్రాయెల్ మద్దతుదారులను లక్ష్యంగా చేసుకుంటున్న విషయంలో తగిన చర్యల కోసం డిమాండ్లు పెరిగాయి. నిధులలో కోత, ఆంక్షలు అన్నవి యూదు వ్యతిరేక, యూదులు మెజారిటీగా ఉన్న ఇజ్రాయెల్ వ్యతిరేక భావనలకు ఆజ్యం పోయడంతో, ఈ ఘటనలను రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు నాజీ పార్టీ అధికారంలోకి రావడం, హోలోకాస్ట్ జరిగిన కాలమైన 1930ల్లో జర్మనీలో జరిగిన యూదు వ్యతిరేక ర్యాలీలతో పోలుస్తూ, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తీవ్రంగా ఖండించారు.

తాజా పరిణామాలు

గత ఏడాది డిసెంబర్‌లో జరిగిన విచారణకు కొనసాగింపుగా ఏప్రిల్ 17వ తేదీన జరిగిన కాంగ్రెస్ విచారణతో యుఎస్ యూనివర్సిటీలలో విస్ఫోటనంలా నిరసనలు పెరిగాయి. అంతకు ముందు జరిగిన విచారణ అనంతరం, హార్వార్డ్, పెన్సిల్వేనియా అధ్యక్షుల రాజీనామాల సహా చెప్పుకోదగిన పరిణామాలే సంభవించాయి. ఏప్రిల్‌లో జరిగిన విచారణకు కొలంబియా యూనివర్సిటీ అధ్యక్షురాలు నెమాత్ షఫీక్‌ను వివరణ ఇచ్చేందుకు పిలిచారు. న్యూయార్క్ కేంద్రంగా ఉన్న కొలంబియా సహా అమెరికాలో రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే యూనివర్సిటీలలో యూదు వ్యతిరేక కార్యకలాపాల వ్యాప్తిని దర్యాప్తు చేసే లక్ష్యంతో రిపబ్లికన్ శాసనసభ్యులు ఈ విచారణకు నాయకత్వం వహించారు. చిత్రమైన విషయం ఏమిటంటే, అమెరికాలోనే అతిపెద్ద యూదు విద్యార్థుల సంస్థ కలిగిన, ఆరోగ్యవంతమైన మధ్య ప్రాచ్య ప్రోగ్రాం, చెప్పుకోదగిన సంఖ్యలో అరబ్ ముస్లిం జనాభా, టెల్ అవీవ్ యూనివర్సిటీతో రెండు డిగ్రీల ప్రోగ్రాం కలిగిన కొలంబియా యూనివర్సిటీ ఈ యూదు వ్యతిరేక చర్చలకు కూడలి కావడం. 1960ల్లో విద్యార్థుల చైతన్యానికి సంకేతంగా నిలిచిన చరిత్ర కలిగిన ఈ విశ్వ విద్యాలయం– ప్రస్తుతం యుఎస్ యూనివర్సిటీల సంక్షోభంలో తన పాత్రను విస్తరింపచేసింది. కాగా, అంతకుముందు జరిగిన విచారణల నుంచి సంకేతాలను అందుకున్న షఫీక్, ముందుగానే తయారై వచ్చి శాసనసభ్యులు వినాలనుకున్న మాటలు చెప్పడంతో ఆమెకు విద్యార్థులనుంచి తిరుగుబాటు ఎదురైంది. అమె అధికారాన్ని ధిక్కరించి విద్యార్థులు విశ్వవిద్యాలయం ఆవరణలో పాలస్తీనా అనుకూల శిబిరాలను లేదా విముక్తి జోన్లను ఏర్పాటు చేశారు.

నిరసనలకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి?

కేవలం యూనివర్సిటీ విద్యార్థులే కాదు, దాని పరిధిలో, సమీపంలో ఉన్న కాలేజీలు కూడా ఈ నిరసనల్లో పాల్గొంటున్నాయి. ఇంత భారీ ఎత్తున

నిరసనలు నిర్వహించేందుకు, టెంట్లు వేసుకొని అక్కడే గడిపేందుకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? పైగా, అమెరికావ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలలో జరుగుతున్న నిరసనలలో భాగంగా వేసిన టెంట్లన్నీ ఒకేరకమైనవి కావడం గమనార్హం. దీని ద్వారానే ఈ ఉద్యమం నడిచేందుకు బయటి నుంచి నిధులు అందుతున్నాయనే విషయం అర్థమవుతుంది. ఇటువంటి అరాచక కార్యకలాపాలను ప్రోత్సహించి, దేశాలలో గందరగోళాలు సృష్టిస్తారని పేరుపొందిన అరాచకవాదులైన జార్జ్ సోరోస్, రాకెఫెల్లర్ బ్రదర్స్ ఫండ్, ప్రెట్ ఎ మాంగే వంటి కార్పొరేట్లతో పాటు గా అదృశ్యంగా ఇరాన్, చైనా హస్తాలు కూడా ఉన్నాయనే వాదనలు ఉన్నాయి. ఈ ప్రభావాలు కొన్ని కథనాలను బలపరచి, కొన్నింటి నోరుమూయించి, లక్ష్యిత యాక్టివిజమ్ దిశగా వాదనను నడిపిస్తాయి. ఇది అమెరికా ప్రజాస్వామిక సూత్రాలకు పునాదిగా ఉన్న విలువలను బలహీన పరచేందుకు ధనం, రాజకీయాలు, విద్య మధ్య ఆదానప్రదానాలతో భారీ వ్యవస్థాగత సమస్యకు ప్రతీకగా కనిపిస్తుంది. అందుకే, ఈ క్యాంపస్‌లలో కేవలం పాలస్తీనా అనుకూల గొంతుకే వినిపిస్తోంది కానీ, మిగిలిన వాదనలు వినిపించడం లేదు. ఈ కారణంగా యూదు విద్యార్థులే కాదు, ఇతర మైనార్టీ గ్రూపుల హక్కులు, భద్రతకు ముప్పు పెరిగిపోతోంది.

ఇంతకీ పాలస్తీనా చరిత్ర ఏమిటి?

ఈ ఉద్యమాల్లో పాల్గొంటున్న విద్యార్థులు, విద్యావేత్తలు సహా పాలస్తీనా అనే ప్రాంతం అనాదిగా ఉన్నదని, దానిని యూదులు అక్రమించి పాలస్తీనియన్లను నిర్వాసితులను చేశారన్నట్టు ప్రచారం చేస్తున్నారు. ఇందులో ఎంత వాస్తవముందో చూద్దాం... మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఒట్టమాన్ సామ్రాజ్యం కుప్పకూలిన అనంతరం మధ్య, పశ్చిమ ఆసియా ప్రాంతంలో గల ఈ ప్రదేశాన్ని పాలస్తీనా అనే పేరుతో బ్రిటిష్ పాలించింది. ఈ పాలస్తీనా జీవితకాలం నాలుగైదు దశాబ్దాలు మాత్రమే. అందుకే, ఈ ప్రాంత చరిత్రను తరచి చూస్తే మనకు పాలస్తీనా అన్న పేరు కలిగిన సామ్రాజ్యం కనిపించదు.

తొలి ప్రపంచ యుద్ధానికి ముందు ఉన్న ఒట్టమాన్ సామ్రాజ్యానికి ముందు ఈజిప్టుకు చెందిన మామ్లుక్‌లు ఈ ప్రాంతాన్ని పాలించారు. వీరికన్నా ముందు ఆయుబిద్ అరబ్ – కుర్దిష్ సామ్రాజ్యం ఉండేది. ఆయుబిద్ సామ్రాజ్యానికి ముందు ఈ ప్రాంతం క్రైస్తవ రాజ్యమైన జెరూసాలెంగా కొనసాగింది. దీనికన్నా ముందు ఉమయ్యద్, ఫతీమిద్ రాజ్యాలు ఈ ప్రాంతంలో ఉనికిలో ఉన్నాయని చరిత్ర చెప్తుంది. ఈ రాజ్యాలు ఏర్పడటానికి ముందున్నది బైజాంటైన్ సామ్రాజ్యం. వారికి ముందు సస్సానిడ్లు, వారికన్నా ముందు బైజాంటైన్ సామ్రాజ్యం, దానికి ముందు రోమన్ సామ్రాజ్యం ఈ భౌగోళిక ప్రాంతాన్ని పాలించాయి. అంతకు ముందు ఈ ప్రాంతంలో హస్మోనియన్ రాజ్యం ఉండేది. ఇంకా వెనక్కి వెళ్లి తరచి చూడాలనుకునే వారికి దానికి ముందు సెల్యూసిడ్, అంతకన్నా ముందు అలెగ్జాండర్ ది గ్రేట్‌గా పేరొందిన అలెగ్జాండర్ సామ్రాజ్యం ఉండేవని తెలుస్తుంది. అలెగ్జాండర్‌కు ముందు పెర్షియన్ సామ్రాజ్యం, దానికి ముందు బాబిలోనియన్ సామ్రాజ్యం ఈ ప్రాంతాన్ని పాలించాయి. బాబిలోన్ సామ్రాజ్యానికి ముందు ఇజ్రాయెల్, జుడా రాజ్యాలు ఈ భౌగోళిక ప్రాంతంలో ఉన్నాయి. ఈ రెండు సామ్రాజ్యాలకు ముందు ఇజ్రాయెల్ రాజ్యం ఉండేది. దానికన్నా ముందు ఇజ్రాయెల్‌కు చెందిన పన్నెండు జాతులతో కూడిన మత రాజ్యవ్యవస్థ ఉండేది. దానికన్నా ముందు స్వతంత్ర కనానైట్ రాజ్యాల సముదాయం ఉండేది. కనుక, పాలస్తీనా అన్నది వేల ఏళ్ల కిందట ఏర్పడిందని, వారు ఏదో భిన్నమైనవారని భావనలో ఉండటం, అటువంటి ప్రచారాలను విశ్వసించడం అజ్ఞానమే అవుతుంది. ఎందుకంటే, వారు కూడా అరబ్బులే. వారిలో కూడా అనేక తెగలున్నాయి కానీ పాలస్తీనియన్లు అనే తెగలేదు.

ఆధునిక ఇజ్రాయెల్ అవతరణ

రెండువేల ఏళ్లకుపైగా గల చరిత్ర పొడవునా యూదులు, అరబ్బులు ఈ ప్రాంతంలో సహజీవనమే చేశారు. కాగా, రెండవ ప్రపంచ యుద్ధానంతరం బ్రిటిష్ సామ్రాజ్యం పతనం కావడంతో పాలస్తీనా ప్రాంతంలో దాని పాలనకు ముగింపు పలుకుతూ 29 నవంబర్ 1947లో ఐక్యరాజ్య సమితి తీర్మానం 181 (విభజన తీర్మానం– దానిని యూదు, అరబ్ ప్రాంతాలుగా విభజించే)ను ఆమోదించింది. అనంతరం మే 14,1948లో బ్రిటిష్ పాలన అంతమైన వెంటనే ఇజ్రాయెల్ రాష్ట్రం ఏర్పాటును ఆమోదించింది. ఆ రకంగా అదే రోజున ఇజ్రాయెల్ ప్రత్యేక దేశంగా అవతరించింది. దీనిని ఆ రోజే నాటి అమెరికాకు అధ్యక్షుడు హారీ ఎస్ ట్రూమెన్ గుర్తిస్తున్నట్టుగా ప్రకటించారు. అప్పటి నుంచీ చుట్టూ అరబ్బు, ముస్లిం దేశాల ముప్పుతో, తీవ్రవాదంతో ఇజ్రాయెల్ యుద్ధం చేస్తూ వస్తున్నది. ఇజ్రాయెల్ ఏర్పడిన వెంటనే పొరుగుదేశాలతో జరిగిన తొలి ఆరబ్– ఇజ్రాయెలీ యుద్ధంలో పాలస్తీనా ప్రాంతంలో నివసిస్తున్న ఆరబ్‌లు నిర్వాసితులయ్యారు, పెద్ద సంఖ్యలో ఇజ్రాయెలీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. ఆ ఘటన అనంతరం అంత పెద్దస్థాయిలో జరిగిన ఘటన అక్టోబర్ 7, 2023న ప్రారంభమై, కొనసాగుతోంది.

ఈ క్రమంలోనే ఇజ్రాయెల్ తర్వాత యూదులు అధికంగా నివసించే యుఎస్‌లో నిరసనలు ప్రారంభం అయ్యాయి. ఎలా అయినా యూదులను నిర్వీర్యులను చేయాలన్న లక్ష్యంతో సాగుతున్న ఈ నిరసనలు, హింసకు నిధులు ఇచ్చి ఆజ్యం పోస్తున్నది యూదు అయిన సోరోస్ కావడం నమ్మలేని విషయం.

ఇక భారత్ వంటి దేశాలలో మానవ హక్కుల ఉల్లంఘనలను పట్టి చూపడంలో ముందుండే యుఎస్ ప్రభుత్వం, స్వంత ఇంట్లో యూదు వ్యతిరేకత, జాతిపరమైన వివక్ష/ అన్యాయాలు నుంచి వాక్ స్వాతంత్ర్యాన్ని అణచివేసేవరకు అనేక సవాళ్లతో పోరాడుతోంది. ఎదుటివారికి చెప్పడం, తాను ఆచరించడం మధ్యగల ద్వంద్వత్వం అన్నది అమెరికా దౌత్య వైఖరిని బలహీనపరచడమే కాక యుఎస్ కపటత్వాన్ని బట్టబయలు చేస్తుంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే, అమెరికా ఒక కీలకమైన కాలం మలుపును ఎదుర్కొంటున్నది. ఇతరులను వేలెత్తి చూపే ముందు తన విద్యా సంస్థలు, విస్తృతమైన సామాజిక నిర్మితుల మధ్య ఉన్న వైరుధ్యాలను పరిష్కరించేందుకు ఆమెరికా లోతైన, తీవ్రమైన ఆత్మపరిశీలన చేసుకోవలసి ఉందన్నది వాస్తవం. ★

జయజయ నృసింహ సర్వేశా...

నృసింహావతారం ఇతర అవతారాల కంటే భిన్నమైనది. మహాభాగవతం పేర్కొన్న 21 అవతారాలలో ఇది 14వది కాగా, దశావతారాలలో నాలుగది. 'పదునాలుగవదియైన నరసింహ రూపంబున కనక కశిపుని సంహరించె' అన్నారు పోతనామాత్యులు. భగవంతుడు సర్వాంతర్యామి. జగత్తంతా నిండి నిబిడీకృతమైన ఉన్నాడని చాటడమే ఈ అవతారతత్త్వం. ఇతర అవతారాల లక్ష్యం నెరవేరినంతనే శ్రీమహావిష్ణువు వైకుంఠానికి తరలి వెళితే సర్వవ్యాపకుడైన నృసిహుండు భక్తపాలన కోసం ఇలలోనే ఉండిపోయాడు.

నృసింహావతారం సర్వశక్తి సమన్విత స్వరూపం. త్రిమూర్తుల సమన్వయశక్తితో దనుజ సంహారానికి అవిర్భవించిన పరబ్రహ్మ స్వరూపం. ***'ఇందుగల దందులేదని సందేహము వలదు/చక్రి సర్వోగతుండెందుందు వెదకి చూచిన అందందే కలడు....'*** అన్న ప్రహ్లాదుడిని మాటలను నిజం చేస్తూ సర్వవ్యాపిత్వాన్ని చాటిన అవతారం.

'నృసింహావతారం త్రిమూర్త్యాత్మకం. పాదాల నుంచి నాభివరకు బ్రహ్మ రూపం, నాభి నుంచి కంఠవరకు విష్ణురూపం, కంఠం నుంచి శిరస్సు వరకు రుద్రస్వరూపంగా ఆధ్యాత్మికులు అభివర్ణించారు. మరో కోణంలో, ద్వైయరూపాలు సాక్షాత్కరిస్తాయి. పాదాల నుంచి కంఠం వరకు నరత్వం, కంఠంపై భాగం సింహత్వం నిండి ఉంటుంది. 'నర' అంటే నరుడు (జీవుడు), 'సింహ' అంటే హింసించేది (నాశనం చేసేది) అని అర్థం. అంటే అజ్ఞానం, అహంకారాది జీవభావాలను నిర్మూలించేవాడు నరసింహుడు అని చెబుతారు.

హిరణ్య కశిపుని సంహారం సందర్భంగా స్వామివారి సింహగర్జన, గంభీరత్వం పౌరుషం లక్షణాలు చూసి విధాతాదులే వెరపు చెందారు. హిరణ్యకశిపుడినే కాకుండా ముల్లోకాలను అల్లకల్లోలం చేస్తారేమో అన్నంతగా భీతి చెందారు. ఉగ్రరూపాన్ని ఉపసంహరించి త్రిలోకాలకు ప్రియమైన ప్రసన్నాకృతిని ప్రసాదించాలంటూ ప్రహ్లాదుడు వేడుకున్నాడు. అతని కోసమే నరసింహ రూపంలో వచ్చిన స్వామి అతని ప్రార్థనతో శాంతించి 'ప్రహ్లాద వరదుడు'గా ప్రసిద్ధుల య్యారు. దుష్టులకు ఎంత భయంకరుడో శిష్టులకు అంతటి ప్రసన్నుడు.భీకరత్వం, ప్రసన్నతను ఏకకాలంలో చూపిన భగవానుడు. ఉగ్రరూపుడే ఆయన శరణుకోరిన వారికి కొంగు బంగారం. శంకర భగవత్పాదులు భక్తకోటికి 'లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం' అందించారు.

దక్షిణభారతదేశంలో అనేక నృసింహ క్షేత్రాలు విశేష పూజలు అందుకుంటున్నాయి. తెలుగు రాష్ట్రాలలో ఉత్తరాంధ్రలోని సింహచలం నుంచి రాయలసీమలోని కదిరి వరకు, తెలంగాణలోని యాదాద్రి తదితర క్షేత్రాలు నారసింహ దివ్య క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి.అప్పన్నగా సంభావించుకునే సింహాచలంలోని వరహా లక్ష్మీనృసింహ స్వామి ఏడాదిలో పన్నెండు గంటలు మాత్రమే (వైశాఖ

అ'ద్వితీయం' కూర్మావతారం

మే 23 కూర్మ జయంతి

శ్రీమహావిష్ణువు ధరించిన ప్రసిద్ధ అవతారాలలోని అ'ద్వితీయం' కూర్మావతారం. దేవదానవులు క్షీరసాగరంలో అమృత మథనానికి యత్నించినప్పుడు కవ్వమైన మంధర గిరి సాగరజలాల పాలుకాకుండా కాపాడేందుకు హరి కూర్మరూపుడిగా అవతరించాడు. ఆ గిరిని వీపున మోస్తూ సముద్ర మథనానికి చేయూతనిచ్చాడు.

దానవుల చేతిలో పరాజితులైన దేవతలు మృత్యుభయ నివారణ, విజయసిద్ధికి శ్రీహరిని శరణు వేడారు. అమృతపానం కోసం క్షీరసాగరాన్ని మథించాలని హితవు చెప్పాడు దేవదేవుడు. కానీ 'అది అత్యంత క్లిష్ట ప్రక్రియ. మథనానికి కవ్వం, తాడులాంటి సాధనాలు, కడలిని చిలికేందుకు తాడుకు ఇరువైపుల బలగం కావాలి. అది తమ వల్ల మాత్రమే సాధ్యం కాదు' అనే ఆలోచనలో పడ్డారు సురలు. వారి మనోగతాన్ని ఎరిగిన హరి, అసురులతో సఖ్యత కుదుర్చుకుని కార్యం ప్రారంభించాలని ఉపాయం చెప్పాడు.ఆయన ఆజ్ఞపై గరుడుడు, మంధరగిరిని కవ్వంగా సాగరతీరానికి చేర్చాడు. సర్పరాజు వాసుకి కవ్వపు తాడుగా నియుక్తుడయ్యాడు. దానవులు వాసుకి శిరోభాగం వైపు, దేవతలు తోకభాగంవైపు పట్టుకుని సాగర మథనం ప్రారంభించారు. అంతలో అదుపుతప్పిన మంధరం నీట మునుగుతుండడంతో శ్రీమహా విష్ణువు కూర్మరూపుడై గిరిని ధరించాడు. అది అటుఇటు ఊగకుండా గిరిశిఖరాన్ని వేయి చేతులతో పట్టుకున్నాడు. జలధి గడవ సేయు శైలంభు గవ్వంబు.. సిరియు, సుధయు బడయు శ్రీవల్లభుడు దక్క నొరుడు శక్తి మంతుడొకడు గలడె? (సముద్రాన్ని కడవగా, పర్వతాన్ని కవ్వంగా చేసి చిలకడా నికి, లక్ష్మిని, అమృతాన్ని సంపాదించడానికి శ్రీహరియే శక్తిమంతుడు) అన్నారు పోతనామాత్యుడు.

ఆది శ్రీకూర్మం

యావత్ భారత దేశంలోనే ఏకైక కూర్మనాథాలయం ఆంధ్రప్రదేశ్ శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి నదుల మధ్య వెలసింది. ఈ ఆది కూర్మ క్షేత్రం నెలవైన శాలిహుండం కొండను 'కూర్మాద్రి' అనీ వ్యవహరిస్తారు.ఈ క్షేత్రం గురించి పద్మ, బ్రహ్మ పురాణాలలో వర్ణితమైంది. బ్రహ్మ పరమేశ్వరుడిని (పాతాళ సిద్ధేశ్వరుడు) క్షేత్రపాల కుడిగా నియమించాడని పురాణ కథనం. ఈ క్షేత్రం వైష్ణవ, శైవ సంప్రదాయాల సమైక్యతకు ఆలవాలమై, అరుదైన విశేషాలతో విరాజిల్లుతోంది. దాని చుట్టూ ఐదు శివాలయాలు (సుందరేశ్వర, కర్పూరేశ్వర, కోటేశ్వర, హాటకేశ్వర, పాతాళసిద్ధేశ్వర) ఉన్నందున ఈ ప్రదేశాన్ని పంచలింగాత్మక క్షేత్రమనీ వ్యవహరిస్తారు. గర్భాలయంలోకి భక్తులను అనుమతించడం ఇక్కడి ప్రత్యేకత. ఈ ప్రాంతాన్ని ఏలిన శ్వేత చక్రవర్తి తపస్సుకు మెచ్చి కూర్మరూపంలో సాక్షాత్కరించిన విష్ణువు ఆ రూపంలోనే తనను అర్చించాలని చెప్పినట్లు, ఒక వటవృక్షం వద్ద చక్ర ప్రయోగంతో నిర్మించాడని, అదే చక్రతీర్థం, కూర్మగుండం, శ్వేతగుండం అనే పేర్లతో ప్రసిద్ధికెక్కిందని స్థలపురాణం

శుద్ధ తదియ) నిజరూప దర్శనమిస్తారు. తూర్పు గోదావరి జిల్లాలోని అంతర్వేది తీర్థం ప్రసిద్ధమైనది. కృష్ణాజిల్లాలోని వేదాద్రిలోని యోగానంద నరసింహస్వామి, గుంటూరు జిల్లా మంగళగిరిలో పానకాల లక్ష్మీ నృసింహ స్వామి కొలువుదీరారు. కర్నూలు జిల్లా అహోబిలంలో స్వామి బలాన్ని, శక్తిని దేవతలు ప్రశంసించడం వల్ల ఈ క్షేత్రం 'అహోబలం' అనీ వ్యవహారంలోకి వచ్చిందట. అక్కడి సమీపంలోని కొండపై నవ నారసింహ మూర్తులు కొలువై ఉన్నారు. కదిరిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరో ప్రత్యేకత ఉంది. హిరణ్యకశిపుని వధ అనంతరం స్వామి వారు ఆగ్రహావేశాలతో కదిరి అడవి ప్రాంతానికి వచ్చి క్రూర జంతువులను వేటాడారని, అలా అయనకు 'వేటరాయుడు' అని పేరు వచ్చిందని చెబుతారు. వేటరాయుడే జనవ్యవహారంలో బేట్రాయుడుగా మారిందని తెలుస్తోంది. తెలంగాణలోని యాదాద్రి (యాదగిరిగుట్ట)లో యాదగిరి మహర్షి తపస్సుకు మెచ్చిన స్వామి అక్కడ వెలసి జ్వాలా, యోగానంద, గండభేరుండ, లక్ష్మీనరసింహులుగా పూజలు అందుకుంటున్నారు. పెంచలకోన, కాంచీపురం, కుంభకోణం, రామేశ్వరం, గయ, బ్రహ్మకపాలం, హరిద్వారం తదితర నృసింహ క్షేత్రాలు భక్తకోటిని అలరిస్తున్నాయి. దేశవ్యాప్తంగా వందలాది నృసింహ ఆలయాలు ఉండగా, ఒక్కొక్క చోట ఒక్కొక్క విశిష్టత గోచరిస్తుంది.

డా॥ ఆరవెల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

ఆ నరసన్సులో అవత రించిన శ్రీమహాలక్ష్మి, 'శ్రీకూర్మ నాయిక'గా పూజలందు కుంటున్నారు. ఈ పుష్కరిణిని 'మోక్ష స్థానం'గా వ్యవహరిస్తారు. కాశీ, పూరీ క్షేత్రాలలో మాదిరిగా ఇక్కడ పిండప్రదా నాలు చేస్తారు. నదీతీరాలలో మాదిరిగా పుష్కరిణిలో అస్థి నిమజ్జనం చేస్తారు. అవి సాలగ్రామాలవు తాయని ప్రతీతి. ఈ పుష్కరిణిలో మాఘ శుక్ల చవితి నాడు గంగాగమన యాత్ర జరుగుతుంది. కూర్మనాథుడు శనీశ్వరునికి అధిదేవత కనుక ఈ ఆలయం దర్శనంతో శని దోష నివారణ అవుతుందని చెబుతారు.ఇతర వైష్ణవ క్షేత్రాలకు భిన్నంగా జంట ధ్వజ స్తంభాలు ఉండడం ఈ ఆలయ ప్రత్యేకత. ఆలయ తూర్పు దిక్కున ధ్వజ స్తంభం ఉండడం సర్వ సాధారణం. ఈ క్షేత్రంలో స్వామి పడమర వైపు చూస్తున్నాడు కనుక అటువైపున రెండవ ధ్వజస్తంభం ఏర్పాటైంది. భగవద్రామానుజులు పూరీ జగన్నాథస్వామి దర్శనానంతరం ఈ ఆలయాన్ని పునఃప్రతిష్ఠించారని ఈ క్షేత్రంలోని శాసనం బట్టి తెలుస్తోంది. తేత, ద్వాపరయుగాలకు చెందిన లవకుశులు, బలరాముడు, ఈ యుగంలో శంకరభగవత్పాదులు సహా ఎందరో మహనీయులు ఈ క్షేత్రాన్ని సందర్శించారని పురాణేతిహాసాలు పేర్కొంటున్నాయి. ఆదిశంకరులు తమ ఆరాధనలోనుంచి ప్రసాదించిన సుదర్శన సాలగ్రామ మూర్తిని మూలవరుల వాల భాగంలో నేటికీ దర్శించుకోవచ్చు. ★

కలహప్రియుడు కాదు... కల్యాణాభిలాషి

నారదుడు బ్రహ్మ మానస పుత్రుడు. దేవరుషలలో అగ్రగణ్యుడు. ఆయన ప్రస్తావనలేని పురాణం లేదంటే అతిశయోక్తి లేదు. వేదాలు, ఆగమాలు పురాణాలలో నారదమహర్షి పాత్ర బహు ముఖాలుగా కనిపిస్తుంది. బ్రహ్మ శాపం కారణంగా ఆయన ఏడుసార్లు జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయి. 'నార' అనే సంస్కృత పదానికి ఉన్న అనేక అర్థాలలో 'జ్ఞానం' కూడా ఒకటి. నారదుడు అంటే 'జ్ఞానమును ప్రసాదించగలవాడు' అని అర్థం.

నారదుడు పూర్వ జన్మలో దాసీపుత్రుడు. బ్రాహ్మణుల ఇంట ఊడిగం చేస్తున్న తల్లి వెంట వెళ్లి, అక్కడ వేదవేదాంగాలను వింటూ స్వేచ్ఛగా విహరించేవాడు. ఒకసారి చాతుర్మాస్య దీక్ష గడపాటాకి వచ్చిన సన్యాసులకు సేవలు చేయడానికి ఆతను నియుక్తుడయ్యాడు. ఆయన సేవలకు ముచ్చటపడిన ఆ యతులు వాత్సల్యంతో చేరదీసి ద్వాదశాక్షరీ మహామంత్రం, ప్రణవాన్ని ఉపదేశించారు. సత్యం, మాయ వంటి వాటిని బోధించారు. పాముకాటుతో తల్లి కన్నుమూయడంతో నారదుడు ఈశ్వరాన్వేషణకు అరణ్యమార్గం పట్టాడు. ఒక రావిచెట్టు కింద కూర్చొని ద్వాదశాక్షరీని ఏకాగ్రతతో జపిస్తున్న ఆయనకు మెరుపులా, లీలగా శ్రీమన్నారాయణుడి సాక్షాత్కారమైంది. 'సత్పురుషుల సాన్నిహిత్యం కారణంగా నీవు లీలామాత్రంగా నా దర్శనం పొందావు. నా ఈ రూపాన్ని స్పష్టంగా దర్శించేందుకు, నా గురించి చెబుతూ, కీర్తిస్తూ దేహ త్యాగం చేసిన తరువాత బ్రహ్మదేవుడి కుమారుడిగా జన్మిస్తావు. ఆనాడు 'మహతి' అనే వీణను బహుకరిస్తాను. దానితో నారాయణ స్తోత్రం చేస్తూ సర్వలోకాల్లో స్వేచ్ఛగా విహరిస్తావు' అని అశరీరవాణిగా అనుగ్రహించాడు.

మన జాతికి జ్ఞానభిక్ష ప్రసాదించిన శ్రీమద్రామాయణ, శ్రీమద్భాగవత కృతికర్తలు వాల్మీకి, వేదవ్యాస మహర్షులకే ఆయన గురువు. వాల్మీకిమౌని ధర్మస్వరూపుడైన శ్రీరామచంద్రుని దివ్యచరితను భవ్యంగా అందించడానికి, వ్యాసమహర్షి లీలామానుష విగ్రహుడు శ్యామసుందరుని కథను రమ్యంగా అనుగ్రహించడానికి స్ఫూర్తి ప్రదాత. విష్ణుభక్తి గురించి వ్యాసభగవానుడికి తెలిపిన భక్తి సూత్రాలు 'నారద భక్తిసూత్రాలు' గా ప్రసిద్ధి చెందాయి. శుక, ప్రహ్లాద, ధ్రువుడు లాంటి వారిని మహాభక్తులుగా, మహా పురుషులుగా మలచిన పరమ గురువరేణ్యుడు.

ఆయన 'వేదజనిత వరవీణా వాదన తత్వజ్ఞుడు'– వేదాలలో ఉద్భవించిన వీణావాదన రహస్యాలను ఎరిగినవాడు. సంగీత శాస్త్రంలో ఆయనను మించిన జ్ఞానులు, మధుర గాయకులు ముల్లోకాలలో లేరు. నాదబ్రహ్మ త్యాగయ్య ఆయనను 'నాద సరసీరుహ భృంగ' అని ఉన్నంతగా భావిస్తాడు. అంటే 'నాదమనే పద్మములో నిరంతరమూ అమృతాన్ని ఆస్వాదిస్తున్న తుమ్మెద' వంటి వాడని భావం.'నారదీయ భక్తి' ఒక్కటే తరించడానికి శరణ్యమని రామకృష్ణ పరమహంస కూడా ఉద్బోధించారు. నారద మునీంద్రుడు. సాక్షాత్తు భగవంతుని ప్రతినిధి.పరమ కరుణామూర్తి. దీనులను, దారితప్పిన సాధకులను, దిక్కుతోచని ఆర్తులను కనికరించి భగవత్ సాక్షాత్కారం కలిగే మార్గమును ఉపదేశించినట్లు గాథలు ఉన్నాయి. 'పూర్వ జన్మలో సన్యాసులు ఉపదేశించిన జ్ఞానం వల్లనే ఇంతటి వాడిని కాగలిగాను. భగవద్భక్తుల సమాహారం భాగవతాన్ని నీవు చెప్పగలిగితే దానిని విన్నవారు భక్తులు, మహాజ్ఞానులు కాగలుగుతారు' అని వేదవ్యాసుడికి హితవు పలికాడు దేవర్షి లోకోపకారుడు అనడానికి ఇదే పరమ నిదర్శనం.. అలా భక్త్యాచార్యునిగా, బ్రహ్మజ్ఞానిగా, ప్రజ్ఞానిధిగా, లోకోపకారిగా, వేదశాస్త్ర, నృత్యవాద్య విశేషాలలో ప్రావీణ్యునిగా సర్వలోకపూజనీయుడయ్యాడు. ఆయన లోక కల్యాణాభిలాషే కాని కలహప్రియుడు కాదని, ఎన్ని జన్మలు ఎత్తినా, ఎవరితో ఎలా సంభాషించినా అవన్నీ మంచికోసమే తప్ప వాటి వెనుక ఈర్ష్యాసుయలు ఉండవని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి మహనీయుడిని నాటకాలు, చలనచిత్రాలలో హాస్యపాత్రగా, వెకిలి మనిషిగా, తంపులమారిగా చిత్రీకరించడం, కలహభోజనుడు, మాయలమారి లాంటి విశేషణాలతో అపహాస్యం చేయడం బాధాకరం. ప్రాతఃస్మరణీయుడైన ఒక మహాయోగికి దక్కుతున్న మర్యాద ఇది.కట్టుకథలను పక్కనపెట్టి అష్టాదశ పురాణాలను అధ్యయనం చేయగలిగితే ఆయన ఉన్నతి అవగతమవుతుంది. కర్ణాటకలోని చిగటేరిలో నారదముని దేవాలయం చాలా ముఖ్యమైనది. ఆయన అంశంతో విష్ణుసేవకుడు పురందరదాసుగా అవతరించారని కొందరు విశ్వసిస్తారు. ★

మే 25 నుంచి దుర్గావాహిని శౌర్య ప్రశిక్షణ వర్గ

బాల, లలిత, అన్నపూర్ణ, వారాహి,పరాశక్తి, భువనేశ్వరి, చండి...ఈ అన్నీ కనకదుర్గ నామాంతరాలు. దుర్గాభవానిగా లోకాన్ని కాపాడుతుంది. బాల లలితాన్నపూర్ణగా సున్నిత తత్వమున్నా, సందర్భానుసారం సునిశితంగా వ్యవహరిస్తుంది. విమలగాత్రిగా విజయధాత్రిగా నిలిచి, సంరక్షక కంచుకోటలా గెలిచి ఘన బావుటాను ఎగురవేస్తుంది. కనకదుర్గా భవానీమాత ఆశీస్సులే సకల జన పరిరక్షకాలు. అపరాజిత ఆమె. శిష్టరంజని, దుష్టగర్వభంజని అచల, అనంత, భార్గవి, భద్రకాళి బుద్ధి, సిద్ధి, కల్యాణీ, కాత్యాయని అన్నీ తానే!

వాహిని అంటే నదీ ప్రవాహధార. మరో కోణంలో సేనా విశేషం. ఖ్యాతి అని కూడా అర్థం.

ఇప్పుడు అవగతమవుతోంది కదూ! దుర్గావాహిని ఒక అజేయ శక్తిశాలిని.

జగత్ కంటకుడైన నరకుడి దురహంకారాన్ని నేలమట్టం చేసింది సాత్రాజితి.

విశేష విభ్రాజదవక్ర విక్రమ పరాక్రమ భారత వీరనారి కాబట్టే అంతటి జైత్రయాత్ర.

'ఇది మహాశక్తి విజయ, మియ్యది దురంత
దుర్మద పరాజయమ్ము! ఘాతుక కిరాత
జాతి పెనుభూతములకు శాశ్వత సమాధి!'

అంటూ గర్జించింది సింహేంద్ర వాహన. అందుకే నిఖిలలోకమూ జయజయ ధ్వానాలు పలికింది.

అబల అనే పదాన్ని నిషేధించి, 'సబల'ను ఆవిష్కరించింది దుర్గావాహిని మహిళాశక్తి. నేటి యువతుల్లో ధార్మిక నిష్ఠతోపాటు ఆత్మస్థైర్యాన్ని పెంచి పరిపోషించేందుకు వారంరోజుల విస్తృతస్థాయి 'శౌర్య ప్రశిక్షణ'ను ఈమే నెలాఖరు వరకు నిర్వహిస్తోంది. శ్రీకాకుళంలోని గాయత్రీ కళాశాల ప్రాంగణ వేదికగా మార్గదర్శనం అందిస్తోంది. యుద్ధవిద్యలో మరింత నేర్పు కలిగించి, సాంస్కృతిక వికాసాన్ని అంతటా విస్తరించి, సమైక్య కుటుంబ భావనను ఫలప్రదం చేస్తోంది.

సంస్థాగతంగా విశ్వహిందూ పరిషత్‌ది అర్ధశతాబ్దికి మించిన, తరతరాల ధీరత నిండిన చరిత్ర. సామాజిక సేవాకార్యక్రమాల పరంపరతో, సంకల్ప బలంతో పురోగమిస్తున్న వ్యవస్థ. బజరంగదళ్ మహిళా విభాగమే దుర్గావాహిని. ధర్మోరక్షతి రక్షితః అన్నదే నాదం, విధానం, ఏకైక సూత్రం.

జాతికి భవ్యదీక్ష, భాగ్యరక్ష
లలిత నవోషస్సువోలె విలసిల్లిన బాల
జీవన సౌఖ్యామృతము నిండిన కల్యాణి
ఇంటిని వెలిగించే నిరుపమ దీపం –
కుటుంబ జీవనయానమంతటికీ సూచిక మార్గం!
భవిష్యత్ భానుదీప్తి, నిత్యనిరంతర క్రాంతి!

ఇంతింత ప్రాధాన్యమున్నందునే, దుర్గావాహిని ప్రత్యేక కార్యాచరణ చేపట్టింది. యువతుల పాత్ర ఏమిటి?గృహిణిగా ప్రాథమిక కర్తవ్యాలేమిటి? మాతృమూర్తిగా సంతానాన్ని ఎలా రూపుదిద్దాలి? అనే అంశాలను విస్తారంగా వివరిస్తూ వస్తోంది. ఇంటాబయటా కూడా నిర్వర్తించాల్సిన వాటి గురించి అధ్యయన, అవగాహన, శిక్షణ, ఆచరణీయ శిబిరాలను నిర్వహిస్తోంది. ముఖ్యంగా 16 నుంచి 36 సంవత్సరాల వారికి మేలిమి బాట చూపుతోంది.

జీవితం అనేక అంశాల సమాహారం. చరిత్ర తెలుసుకోవడం, అధ్యాత్మికత పెంచుకోవడం అందులో అంతర్భాగాలు. వాటితోపాటు వివిధ స్థితిగతుల్లో తనను తాను అన్ని విధాలా రక్షించుకోవడం, ఇతరులనూ సంరక్షించడానికి ముందడుగు వేయడం అత్యవసరాలు. సరిగ్గా ఈ విధమైన వాతావరణాన్ని సృజించడమే ప్రథమ ధ్యేయమని, ప్రతీ కుటుంబం నుంచీ యువతులు స్ఫూర్తి పొందాలనీ విభాగ నేతలు లోకనాథం ఆనందరావు, శ్రీరంగం మధుసూదనరావు, దుర్గావాహిని ప్రముఖ్ సింహాద్రి హైందవి అభిలాష.

మన సంస్కృతిలోని జీవన మూల్యాలు అనేకం. వాటన్నింటినీ యువతకు విశదీకరించడం ముందుగా జరగాల్సిన పని. కార్యక్షేత్రంలో తటస్థపడిన బాధితులను ఓదార్చి, చెంత చేర్చుకుని ఆదరించి, న్యాయం జరిగేలా చూపడడం అత్యంత ముఖ్యం. సహాయ సహకార సమన్వయాల ద్వారా వెలుగుపూలు పూయించాలన్నదీ విభాగ అంతస్సూత్రం.

నిస్సహాయత, నిరాదరణ స్థితి, సహించడం, భరించడం... ఇంకెంతకాలం? సామాజిక దురన్యాయాలను ఎక్కడికక్కడ ప్రతిఘటించడం... ఇంకెప్పుడు సాధ్యం?

'జీవనగీతం' కర్త అవలోకించినట్లు –

పాపలేని ఊయలను ఊచే బాలెంత కడుపుతీపు/ శాపంతో రూపుచెడిన వనిత జాలి చూపు/కలతల నలతల ఒడిలో చిక్కి సొక్కి సోలుతున్నవారి బాధ గట్టుమీది గడ్డిపరక చెప్పిన కన్నీటి కరుణామయ గాథ/ వీటన్నింటిని చూసీ, వినీ, తెలుసుకునీ స్పందించని మనసంటూ ఉంటుందా?/ తనమీద తనకు నమ్మకం, తనదైన శక్తితో సాగే ప్రాబల్యం/ ఈ రెండూ ఉంటే, ప్రతీ యువతీ ధీర. శాసించగలిగిన వీర.

ఇటువంటి జీవనాంశాలన్నింటినీ విపులీకరిస్తోంది దుర్గావాహిని. గృహ వైద్యం, ప్రాథమిక చికిత్సలతోపాటు సంప్రదాయ ఔషధీయ, మానవీయ వైనాలనూ ఉదాహరణలతో సహా చెప్తోంది. దేశీయ భావనా నిష్ఠను పెంపొందిస్తోంది.

సంఘటన శక్తి, ఇదంతా ఉంటే, ఏదీ అసాధ్యం కాదు. అభ్యుదయాలను ఎదిరించి నిలువరించే యుక్తి. ఇదే జరిగితే, పీడన అన్నదే ఉండదు. స్త్రీ

ధీర గుణమణి

గౌరవానికి ఎప్పుడు ఎక్కడ భంగం కలిగినా ముందుకు దూకుతుంది యువతీశక్తి. కలసికట్టుగా రంగ ప్రవేశం చేసి, న్యాయసాధన కోసమే ఉద్యమిస్తుంది.

రుద్రమదేవిని గుర్తుచేసుకుందాం. శౌర్య ధైర్యాలను స్మరించుకుందాం.

అశ్వారోహణలో ఆరితేరిన
ఖడ్గయుద్ధంలో నిపుణత గడించిన
శస్త్ర శాస్త్ర సకల కళా సంపన్న ఆమె.
చతురోపాయముల చతురురాలు
ధనుర విద్యాకౌశలమున దక్షురాలు,

తెలుగుతల్లి గౌరవ శిఖరం మీద తేజోరేఖలా మెరిసి / తెలుగు రాణి రతనాల మౌళిమీద ఆశీస్సుమాలు కురిసి / ఆ భుజశౌర్య దీధితులన్నీ అఖండంగా మనగలిగాయి ఆనాడు! / దురన్యాయాల పైన పోరాటభేరి మోగించి నప్పుడు... / ఆమె ప్రళయకాల మహోగ్ర భానుకిరణం / కల్పాంత కుపిత సాగర తరంగవేగం! / వీరనారీ శిరోమణి భారతీయ / గౌరవపతాక రుద్రాంబికా మతల్లి / విజయదుందుభి మోగించి ప్రజల నేలె / దేశమందెల్ల సుఖశాంతి తేజరిల్ల / వెలుగు వెల్లువలు నింపిన

ఆ తెలుగురాణిని ఆదర్శంగా భావిస్తుంది దుర్గావాహినీ బృందం. లక్ష జనసంఖ్య ఉన్న ప్రతీ నగరాన్నీ ఎంపిక చేసుకుంది. నిర్ణీత ప్రాంతంలో సేవా కార్యక్రమాలు అమలు జరుపుతోంది. విభాగం నిర్వహించే కార్యకలాపాల పేర్లే వాటి విశేషాన్ని తేటతెల్లం చేస్తాయి.

బాల సంస్కార కేంద్రం: పిల్లలలను భావిభారత ఆదర్శపౌరులుగా తీర్చిదిద్దడం.

శక్తి సాధనా కేంద్రం: అంతర్లీన శక్తియుక్తులను వెలికితెచ్చే కార్యక్రమ భాగం.

అదేవిధంగా సంఘంలో విద్య, వైద్యం వంటి కీలక రంగాల పరంగా ప్రత్యేకత నిలబెట్టే పనులను రూపొందిస్తోంది.

దుర్గావాహిని ఆరంభమైంది దుర్గాష్టమి రోజున. ఆనాడే అంటే నలభై ఏళ్ల కిందటే శక్తిపూజ అయింది. సేవ, సురక్ష, సంస్కారం అనేవి త్రిసూత్రాలు. యువతులను జాగృతపరచడం ద్వారా ధర్మ సంస్కృతులను పరిరక్షించాలన్నదే పరమాశయం. కోమలతత్వానికి, శక్తిమంత ప్రవృత్తిని జోడించి సకల విధాల ఆరోగ్యకర వాతావరణాన్ని సృష్టించాలన్నది మేటి సంకల్పం.

నేడు మన కళ్లముందు ఎన్నో కనిపిస్తున్నాయి. ధార్మిక రాహిత్యం పెచ్చరిల్లుతోంది. అభద్రత ఇంకా తాండవిస్తూనే ఉంది. అసమానత ఇప్పటికీ పట్టి పీడిస్తోంది. నీతిరహిత వర్తనం సరేసరి. వీటన్నింటినీ తిట్టుకుంటూ కూర్చుంటే సరిపోతుందా? అంధకారాన్ని తరిమేయాలి. కాంతిని ఆహ్వానించాలి. ఈ ప్రయత్నంలో వ్యక్తిగా, సంఘ భాగస్వామిగా ఎవరు ఎంత చేయగలరో అంతా చేస్తేనే సమున్నతి. ప్రయత్నిం చకపోతే, కనీసం చిరుదీపాన్ని అయినా వెలిగించడానికి ముందుకు రాకుండా ఉంటే ఎలా? అన్నది యువతులందరికీ ఈ విభాగం వేస్తున్న సూటి ప్రశ్న. సమాధానమూ మన దగ్గరే ఉందని, ఉమ్మడి బలంతో లక్ష్యాలు సాధిద్దామనీ ఎంతగానో ప్రోత్సహిస్తోంది.

అది సుపర్వదినం, సగర్వకారణం/ఆ రోజున అదొక అరుణోదయ సమయం / దుర్గామహాదేవి ఆలయ ఆవరణం/ వీరమాత జిజియా ఆరాధిస్తోంది జగజ్జనని./వచ్చి కూర్చున్న బాలశివాజీ నుదుటన/ పూజా కుంకుమంతో విజయ తిలకం దిద్దింది./కళకళ వెలిగే కర్పూరహారతిని/కన్నబిడ్డ కన్నులకు సుతారంగా అద్దింది/కరిగిన హృదయంలో నిండారా మదితో/ శివుని శిరసును మెలమెల్లన నిమిరింది/ఆ జనని ఆనంద బాష్పాలు -లోకజనని ఆశీః పుష్పాలు!/ బంగరు బిడ్డకు ప్రబోధిస్తూ పలికిందిలా అంతర్వాణి-/ నీతోటివారిని మరవకు, అధర్మానికి వెరవకు/ మంటలు రేపిన తుంటరులను మన్నించకు/చెలువల వలువలూడ్చిన తులువలను క్షమించకు/ఖండించు క్రౌర కౌటిల్యాల శిరస్సు/పండించు భరతవంశం తపస్సు!

'జయభవాని! పేరున కరుణశ్రీ వెలువరించిన ఈ రచనాంశాన్ని నేటికీ సమన్వయించుకోవాలి. తల్లి జిజియా, తనయ/తనయుడు ధీరగాథలను తలపులోకి తెచ్చుకోవాలి. పురాణకథలు, ఇతిహాసాల వివరాలు యువతులు తెలుసుకుంటే, అనంతర కాలంలో వారి కుటుంబాలు కర్తవ్య నిబద్ధతతో వర్ధిల్లుతాయి. అందువల్లనే ప్రత్యేక సమ్మేళనాల నిర్వహణతో యువతీ దక్షతను విస్తారం చేస్తోంది దుర్గావాహిని.

ప్రతీ ఒక్కరికీ వివేకం, అలాగే సాహసమూ ఉండి తీరాలి. ఆ రెండింటి కలయికే అద్భుత ఫలితాలకు నాంది. అభ్యాస వర్గలూ ప్రశిక్షణా వర్గలూ నడపటంలో సంస్థ అంతరార్థం ఇదే. మనో ధైర్యాన్ని వృద్ధి చేయడం దేహశక్తినీ పెంపొందించడం ఐక్యత, శూరత విస్తరించడం సంయోజిక లేదా ప్రముఖ్ ద్వారా పనుల నిర్వహణ కొనసాగించడం.

రోజులో ఎంతైనా సమయమిచ్చే దుర్గల వల్ల సంఘటనా కార్యం ఎంతెంతగానో విస్తృమవుతోంది. సహయోగంతో బాల సంస్కార కేంద్రాలు నిర్వహిస్తున్నారు. వైద్య సేవలో భాగంగా రక్తదాన శిబిరాలనూ నిర్వర్తిస్తున్నారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే యువ అభ్యర్థినులకు ఉచిత శిక్షణలు చేపడుతున్నారు. రక్షణ అనేది మూడు విధాలు. స్వీయ, సమాజ, సురక్షలు. వీటికి మొదటగా కావాల్సింది శారీరక దారుఢ్యం. ఈ కారణంగానే దుర్గావాహిని ఆధ్వర్యాన కర్రసాము తరగతులు నడుస్తున్నాయి.

నియమిత వ్యాయామంవల్ల శారీరక పటిమ పెరుగుతుంది. విశాల ఆలోచనల మూలంగా భావ విస్తృతి సాధ్యపడుతుంది.మనసు, శరీరం బలంగా ఉంటే ఇక కావాల్సింది ఏముంటుంది? వీరమాతల చరితలు చదివి (స్వాధ్యాయం) మనో దృఢత్వం వ్యాయామ శిక్షణల అమలుతో శారీరక పటుత్వం వీటికోసమే అవతరించిన దుర్గావాహిని...రమ్యగుణమణి, ఆశల సంజీవని, శర్వాణి ఆ యువతీలలామ చేతిలోని ధీరభారత పతాక దిగ్విదంతాల కాంతులు దిద్దితీర్చి గణుతిగనుగాక, వేయి యుగాల దాక! ★

జంధ్యాల శరత్‌బాబు
సీనియర్ జర్నలిస్ట్

మీడియా అంటే కేవలం ప్రభుత్వ వ్యతిరేకతను కలిగి ఉండడం, వామపక్ష భావజాలాన్ని వ్యాప్తి చేయడం అనే భావన ప్రపంచవ్యాప్తంగా స్థిరపడిపోయిన అభిప్రాయం. ఇప్పుడు దీనికి అదనంగా, పత్రికా సంస్థలు, జర్నలిస్టులు దేశాన్ని విచ్ఛిన్నం చేసే వ్యాసాలు రాయడం, వివిధ వర్గాల మధ్య చిచ్చు పెట్టడం, అందుకు విదేశాల నుంచి తాయిలాలు అందుకోవడం కూడా మీడియా స్వేచ్ఛగా చెలామణి అయిపోతోంది. మీడియా ఎంత ఎక్కువ దేశ వ్యతిరేక ప్రచారం చేసేందుకు స్వతంత్రాన్ని కలిగి ఉంటే ఆ దేశంలో మీడియా అంత స్వేచ్ఛను కలిగి ఉన్నదనే భావనను అంతర్జాతీయ సంస్థలు విడుదల చేసే సూచీలు చెప్తుంటాయి. కానీ, దేశ వ్యతిరేక ప్రచారాలకు పాల్పడడం అన్నది దేశవిద్రోహ చర్య అని మాత్రం అవి అంగీకరించవు. అందుకే, సంఘవ్యతిరేక శక్తులకు, ఉగ్రవాదులకు తోడ్పడే 'న్యూస్‌క్లిక్' వంటి సంస్థలు సమాజంలో, మేధావుల నడుమ అత్యంత నత్యవంతమైనవిగా చలామణి అయిపోతుంటాయి.

అసత్యాలు, అర్ధసత్యాలే

న్యూస్‌క్లిక్ సంస్థ విదేశాల నుంచి నిధులు అందుకుంటోందన్న సమాచారం మేరకు మన నిఘా సిబ్బంది ఆ సంస్థపై సోదాలు నిర్వహించినప్పుడు దేశంలో ఒక వర్గం మీడియా ఆగ్రహంతో తిరగబడి పోయింది. తమకు వ్యతిరేకంగా రాస్తున్నారు కనుక ప్రభుత్వమే చట్ట సంస్థలను ఉపయోగించి మీడియా నోరుమూయిస్తోందంటూ విమర్శల వర్షం కురిసింది. అయితే, ఢిల్లీ పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీటులోని అంశాలు అటువంటివారి నోరు మూయించేలానే కాదు అత్యంత విస్ఫోటకంగా ఉన్నాయి. గుజరాత్ అల్లర్లలోనూ, ఆ తర్వాత జరిగిన ఇష్రత్ జెహాన్ ఫేక్ ఎన్‌కౌంటర్‌లోనూ నేటి ప్రధాని, నాటి ముఖ్యమంత్రి నరేంద్ర మోదీని, హోంమంత్రి అమిత్ షాను బాధ్యులను చేసేందుకు రకరకాల కుట్రలు పన్ని, ప్రచారాలు చేసిన తీస్తా సెతిల్వాద్ తన పోర్టల్ 'సబ్‌రంగ్ ఇండియా'ను పునరుద్ధరించేందుకు న్యూస్‌క్లిక్ ద్వారా నైవేలీ రాయ్ సింఘం నుంచి నిధులు అందాయని ఛార్జిషీటు పేర్కొంది.

న్యూస్ క్లిక్ మీడియా పోర్టల్‌లో పని చేసి, సాక్షులుగా ముందుకు వచ్చిన సిబ్బంది ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు చేస్తున్నవారిని కూడా షాక్‌కు గురి చేసింది. హింస, అల్లర్లకు పాల్పడ వలసిందిగా ముస్లింలను రెచ్చగొట్టమని తమ సంస్థ ఆదేశాలు ఇచ్చిందని వారు ఆరోపించారు. సీఏఏ వ్యతిరేక (పౌరసత్వ సవరణ చట్టం), షాహీన్‌బాగ్ ప్రదర్శనల సందర్భంలో నిరసనకారులకు పంచవలసిందిగా తమకు నగదు అందచేసినట్టుగా కూడా వారు ఆరోపించడం గమనార్హం. జాతి చైతన్యాన్ని విధ్వంసం చేసి, వేర్పాటువాదాన్ని ప్రోత్సహించడం, చైనాతో సంబంధం కలిగిన సమాచార యుద్ధంలో న్యూస్‌క్లిక్ పాల్గొందని పోలీసులు తమ ఛార్జిషీటులో ఆరోపించారు.

అంతేకాదు, అల్లరిమూకలు అశాంతిని, విధ్వంసాన్ని సృష్టించేందుకు ఆయుధాలను కొనుగోలు చేసేందుకు ఈ మీడియా సంస్థ ద్వారా చైనా నుంచి కూడా నిధులు అందుకున్నారని సాక్షులు పేర్కొన్నారు. ఒక ప్రముఖ మీడియా సంస్థ ఛార్జిషీటు ఆధారంగా దాఖలు చేసిన నివేదిక ప్రకారం కశ్మీర్‌లో తిరుగుబాటును సృష్టించేందుకు కూడా వ్యక్తులకు డబ్బును అందించారు.

చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ)లోని సెక్షన్ 41 కింద ఈ రక్షిత సాక్షుల వాంగ్మూలాలు కోర్టులో నమోదు చేయడమే కాక ఢిల్లీ పోలీసులు ఇటీవల సమర్పించిన ఛార్జిషీట్‌లో కూడా చేర్చారు. ఒక మతానికి వ్యతిరేకంగా ఆందోళనకారులను రెచ్చగొట్టేందుకు తమను సీఏఏ వ్యతిరేక, షాహీన్ బాగ్ ప్రదర్శనలకు సిబ్బందిని పంపిన విషయాన్ని న్యూస్‌క్లిక్‌లో పని చేసినవారు, సాక్షులు వెల్లడించారు. న్యూస్‌క్లిక్ సిబ్బంది అల్లర్లను మరింత పెంచడానికి ఉపయోగించేందుకు కంపెనీ నుంచి డబ్బులు తీసుకుని వారికి బదిలీ చేసేవారు.

అనేక గ్రూపులు, ముఖ్యంగా వాట్సాప్ పై రెండు గ్రూపులు చురుకుగా ఉండేవని, ఇందులో ఒక గ్రూపు సీఏఏ వ్యతిరేక, రైతుల, షాహీన్‌బాగ్ ప్రదర్శనలు సమాజంలో సంక్షోభాన్ని పెంచేందుకు మరింత తీవ్రతరం కావాలని కోరుకునేది. మరొక గ్రూపు కశ్మీర్‌లో తిరుగుబాటు కొనసాగేందుకు ప్రయత్నాలు చేస్తూ ఉండేది. న్యూస్‌క్లిక్‌లో పేరోల్‌లో కేవలం జర్నలిస్టులుగా పని చేస్తున్నవారే కాక, దుష్ప్రచారాన్ని తీవ్రతరం చేసేందుకు ఇతర 'మేధావులు' కూడా ఉండేవారు. కశ్మీర్, అరుణాచల్ ప్రదేశ్ వంటి సున్నిత ప్రాంతాల మ్యాపులను కూడా మార్చారు.

అంతేకాకుండా, సీఏఏ వ్యతిరేక హింస కేసులో నిందితుడైన షర్జీల్ ఇమామ్ పేరు కూడా బయటకు రావడం విశేషం. తన కుట్రపూరిత అజెండాను ముందుకు తీసుకువెళ్లేందుకు న్యూస్‌క్లిక్ అధిపతి ప్రబీర్ పురకాయస్థ నుంచి అతడు డబ్బు తీసుకున్నాడని తేలింది. చార్జిషీటును, సాక్షుల వాంగ్మూలాలను, నిధులకు సంబంధించిన ఆధారాలను అన్నింటినీ ఢిల్లీ పోలీసులు కోర్టుకు సమర్పించారు.

నైవేలీ రాయ్ సింఘం నుంచి అక్రమంగా నిధుల మళ్లింపు

పోర్టల్ ద్వారా విదేశీ ఫండింగ్‌ను అందుకున్న వ్యక్తులలో యాక్టివిస్టు తీస్తా సెతల్వాద్ ఒకరు. 'సబ్‌రంగ్ ఇండియా' పోర్టల్‌ను పునరుద్ధరించేందుకు అత్యంత 'అనుకూల మార్గాల' ద్వారా ఆమె నిధులను అందుకున్నారు. ఇందులో జరిగిన స్కాంను పోలీసులు ఛార్జిషీటులో బయటపెట్టారు. ఈ 'న్యూస్ సిండికేషన్ల స్కాం'లో తీస్తా సెతల్వాద్ కోసం పని

జాగృతి డెస్క్

మీడియా స్వేచ్ఛా?

చేసే కాలమిస్టులు, రచయితలకు ప్రబీర్ పురకాయస్థ పారితోషికాలు చెల్లించేవాడు. పోర్టల్‌లో ప్రచురితం చేసేందుకు తీస్తా గ్రూపు వ్యాసాలను వెలువరించేది. వీటి రచయితల పేర్లను 'సబ్‌రంగ్ ఇండియా'గా పేర్కొనేవారు తప్ప అసలు రచయితలు ఎవరో వెల్లడించేవారు కాదు. ఇది 'సబ్‌రంగ్ ఇండియా' దాదాపు రూ. 3 లక్షలు ఆర్జించడానికి, ఆమె సిబ్బంది రూ.1 కోటి రూపాయలకు పైగా ఆర్జించేందుకు, ఆమె కుటుంబం రూ.39 లక్షలు వ్యక్తిగతంగా వినియోగించుకునేందుకు తోడ్పడిందని చార్జిషీటు పేర్కొంది. ఒకవైపు నిధూ ఏజెన్సీల రాడార్‌లో ఉన్న ప్పటికీ తీస్తా సెతల్వాద్ విదేశీ నిధులను అందుకునేందుకు ఇది అత్యంత అనుకూలమైన మార్గమని ఢిల్లీ పోలీసుల ఛార్జిషీటు వ్యాఖ్యానించడం గమనార్హం. రిట్రీవ్ చేసిన ఇమెయిళ్లు, సాక్షుల విచారణ, ఆర్థిక ప్రేరణలు, రక్షిత సాక్షుల వాంగ్మూలాలు అన్నీ కూడా తీస్తా సెతల్వాద్, ప్రబీర్ పురకాయస్థ, నైవేలీ రాయ్ సింఘం ముగ్గురూ అంతర్‌కార్యాచరణ నిర్వహించే త్రిమూర్తులని చార్జీషీటు అభివర్ణించింది. పురకాయస్థకు దీర్ఘకాలిక సహచరుడు, అమెరికన్ మిలియనీర్ సింఘం.

ఈ ముగ్గురు వ్యక్తులూ వామపక్ష తీవ్రవాదం అజెండాను అమలుతో పాటుగా తమ వ్యక్తిగత అవసరాలకు ఒకరికొకరు తోడ్పాటు నందించు కునేవారట. తీస్తా సెతల్వాద్‌కు, నైవేలీ రాయ్ సింఘంకు మధ్య నడిచిన ఇమెయిళ్లన్నీ కూడా నైవేలీ రాయ్ సింఘమే 'సబ్‌రంగ్ ఇండియా' పోర్టల్‌ను, 'సిటిజన్స్ ఫర్ జస్టిస్ అండ్ పీస్' (సిజెపి) అనే స్వచ్ఛంద సంస్థకు ప్రబీర్ పురకాయస్థ ద్వారా నిధులను ఏర్పాటు చేస్తున్నారనే విషయాన్ని బయటపెట్టాయి.

ఛార్జిషీటు ప్రకారం, డిసెంబర్ 13, 2023న ప్రత్యేక సెల్ బృందం ఈ విషయంపై దర్యాప్తు చేసేందుకు ముంబై వెళ్లి, తీస్తా సెతల్వాద్‌కు, ఆమె భర్త – సబ్‌రంగ్ ఇండియా ఎడిటర్ జావేద్ ఆనంద్‌కు ఈ లావాదేవీల వివరాలను అందించవలసిందిగా నోటీసులు ఇచ్చింది. కార్మికశక్తి, వేతనాల వివరాలు, వారు రాసిన వ్యాసాలు, తీసిన వీడియోలతో పాటుగా న్యూస్‌క్లిక్ వ్యవస్థాపక, ఎడిటర్‌తో సబ్‌రంగ్ ఇండియా చేసుకున్న ఒప్పందాన్ని సమర్పించాలని కోరింది.

వివిధ చైనీస్ కార్పొరేషన్ల నుంచి రూ. 80 కోట్ల మేరకు నిధులను న్యూస్ క్లిక్ వసూలు చేసిందని ఆరోపణ. 'భారతదేశ సార్వభౌమత్వాన్ని భంగపరిచేందుకు,' దేశం పట్ల ద్వేషాన్ని రగిల్చే లక్ష్యంతో ఈ డబ్బును చైనా సంస్థల నుంచి తీసు కున్నట్టుగా ఎఫ్ఐఆర్ పేర్కొంది. ఇంతకుముందు, ప్రబీర్ పురకాయస్థపై దర్యాప్తును పూర్తి చేసేందుకు పోలీసులకు కోర్టు 10 రోజుల గడువు ఇచ్చింది. న్యూస్‌క్లిక్ హెచ్ఆర్ విభాగం అధిపతి, ప్రస్తుతం అప్రూవర్‌గా మారిన అమిత్ చక్రవర్తి జుడిషియల్ కస్టడీని మరో పదిరోజులు పెంచారు.

ఎఫ్ఐఆర్‌లో జోడించిన వ్యక్తులతో పాటు డాటా విశ్లేషణలో బయటపడిన వారిని లక్ష్యంగా చేసుకొని ఢిల్లీతో పాటుగా ఏడు ఇతర రాష్ట్రాలలోని 88 ప్రాంతాలలో అక్టోబర్ 2023లో దాడులు నిర్వహించినట్టు పోలీసులు తెలిపారు. అంతే కాకుండా, పీపుల్స్ అలయెన్స్ ఫర్ డెమొక్రసీ అండ్ సెక్యులరిజం (పిఎడిఎస్)తో కలిసి ప్రబీర్ పురకాయస్థ 2019 లోక్‌సభ ఎన్నికలను చెడగొట్టేందుకు కుట్రపన్నాడని ఆరోపణలు చేశారు.

చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం (యుఎపిఎ)కింద గత ఏడాది అక్టోబర్ 3వ తేదీన న్యూస్‌క్లిక్ వ్యవస్థాపకుడు, ఎడిటర్ ప్రబీర్ పురకాయస్థను, హెచ్ఆర్ అధిపతి అమిత్ చక్రవర్తిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే రోజున న్యూస్‌క్లిక్ కార్యాలయంపై దాడి చేసి, సీల్ చేశారు.

నిజానికి భారత్ అభివృద్ధి బాట పట్టినప్పటి నుంచీ అంతర్జాతీయ మీడియాకు, నైవేలీ, సోరోస్ వంటి వ్యక్తులకు ప్రబీర్, తీస్తా, రాణా అయ్యుబ్ వంటి వారి అవసరం పెరిగిపోయింది. తిన్న ఇంటివాసాలు లెక్కపెట్టేందుకు ఏ మాత్రం మొహమాట పడని వీరిని కూలీలుగా ఉపయోగించుకుని భారత్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారానికి విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లుతున్నారన్న విషయం అనేక సందర్భాలలో వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటువంటి ఇతివృత్తాల యుద్ధంలో మనం గెలుపు సాధించాలంటే, మన దేశం పట్ల ప్రేమ, గౌరవం చాలు. అదే వంద అబద్ధాలను కూడా ఇట్టే నిర్వీర్యం చేయగలదు.

దీనితో పాటు కొవిడ్-19 కాలంలో అంత ర్జాతీయంగా విమర్శల వర్షం కురుస్తున్నా చైనా అనుకూల ప్రచారానికి నైవేలీ, విజయ్‌ప్రసాద్, ప్రబీర్ వారి సహచరులు న్యూస్‌క్లిక్ ద్వారా శ్రీకారం చుట్టారని ఛార్జిషీటు ఆరోపించింది. ఇందుకోసం 'ది చైనా టీమ్' పేరిట ఒక బృందాన్ని కూడా సృష్టించారని పేర్కొంది. మహమ్మారి తీవ్రంగా ఉన్న సమయంలో చైనా వర్షన్ కథనాన్ని ప్రచారం చేసేందుకు ప్రబీర్‌పై ఒత్తిడి కూడా వచ్చిన విషయం కూడా చార్జిషీటు ప్రస్తావిం చింది. కొవిడ్-19 కాలంలో వ్యాసాలు, వీడియోల ద్వారా ప్రబీర్, అతడి బృందం చైనా అనుకూల/ తప్పుడు సమాచారాన్ని ప్రబీర్ ప్రచారం చేసినట్టు సాక్షులు నొక్కి చెప్పారు.

నిజానికి భారత్ అభివృద్ధి బాట పట్టినప్పటి నుంచీ అంతర్జాతీయ మీడియాకు, నైవేలీ, సోరోస్ వంటి వ్యక్తులకు ప్రబీర్, తీస్తా, రాణా అయ్యుబ్ వంటి వారి అవసరం పెరిగిపోయింది. తిన్న ఇంటివాసాలు లెక్కపెట్టేందుకు ఏ మాత్రం మొహ మాట పడని వీరిని కూలీలుగా ఉపయోగించుకుని భారత్‌కు వ్యతిరేకంగా దుష్ప్రచారానికి విచ్చలవిడిగా డబ్బులు వెదజల్లుతున్నారన్న విషయం అనేక సందర్భాలలో వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటువంటి ఇతివృత్తాల యుద్ధంలో మనం గెలుపు సాధించాలంటే, మన దేశం పట్ల ప్రేమ, గౌరవం చాలు. అదే వంద అబద్ధాలను కూడా ఇట్టే నిర్వీర్యం చేయగలదు.

ఇదిలా ఉండగా, "ఈ ఏడాది ప్రపంచవ్యాప్తంగా అత్యధిక జనాభా ఎన్నికలలో పాల్గొననుంది. ఈ నేపథ్యంలో దేశాలు, రాజకీయశక్తులు పత్రికాస్వేచ్ఛను పరిరక్షించడంలో చాలా అల్పపాత్ర పోషిస్తున్నాయి. కొన్ని సందర్భాలలో జర్నలిస్టుల పాత్రను తక్కువ చేయడం లేదా తప్పుడు సమాచారం లేదా ప్రచారాల వేదింపులకు వారిని పరికరంగా చేసుకుని మీడియాను నిర్వీర్యం చేస్తున్నాయి. జర్నలిజం దాని లక్ష్యాలకు విరుద్ధంగా ఉంది," రిపోర్టర్స్ వితౌట్ బార్డర్స్ సంస్థ పత్రికాస్వేచ్ఛ 2024కు గాను విడుదల చేసిన సూచీలో చేసిన వ్యాఖ్యలు ఇవి. కానీ, ఈ సంస్థ స్వదేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మీడియా సంస్థలు విదేశాల నుంచి నిధులను అందుకుని, తప్పుడు ప్రచారాలను చేయడం గురించి వ్యాఖ్యా నించక పోవడం గమనార్హం. ★

ఏదీ పోలిక?

56 అంగుళాల ఛాతీ అంటూ చూపినా, ఆ గుండె నిండా జాతీయవాదం. మాట నిండా మట్టివాసన. పురాణ పురుషులంటే మైమరచిపోతారు. చరిత్రపురుషులంటే పరవశిస్తారు. నరేంద్ర మోదీకి కుటుంబం లేదు అని ఓ విపక్ష నేత అంటే, కొన్ని గంటలలోనే ఇటలీ ప్రధాని మెలోనీ నుంచి సహా మేమంతా మోదీ కుటుంబికులమే అంటూ లక్షలలో ట్వీట్లు వచ్చాయి. గోడల మీద పోస్టర్లు వెలిశాయి. మోదీ అంటే భారతీయులకు ఉన్న గురి అలాంటిది. నామినేషన్ సమర్పణకు కొన్ని గంటలు మాత్రమే గడువు మిగిలిన ఉన్న తరుణంలో మొత్తానికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ధైర్యం చేసి రాయ బరేలీ నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు. రాహుల్ తాతగారు ఫిరోజ్ గాంధీ అక్కడి నుంచే 1952, 1962 ఎన్నికలలో పోటీ చేసి గెలిచారు. తరువాత వరసగా ఆ కుటుంబికులే పోటీ చేస్తున్నారు. ఇప్పుడు రాహుల్. ఆ విధంగా కుటుంబం పేరు చెబితే తప్ప మనుగడ లేదన్న సంగతిని ఆయనే ప్రకటించినట్టయింది. పక్కనే అమేఠీ. ఇదీ కాంగ్రెస్ కంచుకోటే. కానీ కేంద్ర మంత్రి, బీజేపీ నాయకురాలు స్మృతీ ఇరానీ 2019 ఎన్నికలలో కంచుకోటలో రాహుల్‌ని ఖంగు తినిపించారు. కేరళలోని వయనాడ్ నియోజకవర్గం నుంచి కూడా పోటీ చేశారు కాబట్టి రాహుల్ లోక్‌సభలో అడుగుపెట్టారు. ఇప్పుడు వయనాడ్‌లో పరాజయ ఘంటికలు కర్ణభేరీలు పగిలే స్థాయిలో వినిపిస్తూ ఉండడంతో మళ్లీ అమేఠీని ఆశ్రయిస్తున్నారు.



మోదీ

అంటే ఇది వయనాడ్ పోలింగ్ సరళిని చూశాక జరిగిన నిర్ణయమే. రాహుల్ నిర్ణయాలను, ప్రకటనలను భరించలేక ఒక్కొక్కరుగా పార్టీని వీడిపోతుంటే జరిగిన మరొక వింత నిర్ణయం నామినేషన్ గడువు గంటలలో ముగుస్తుండగా నిర్ణయం ప్రకటించడం. భారత రాజకీయాలలో ఏ నాయకుడు ఈ రీతిలో ప్రవర్తించి ఉండడు. కానీ రాహుల్ భారత రాజకీయాలలో నరేంద్ర మోదీకి ప్రత్యర్థి అన్న ఒక కల్పన చేయడానికి పదేళ్లుగా ప్రయత్నం సాగుతోంది. ఆ ప్రయత్నం ప్రతి అడుగులోను విఫలమవుతూనే ఉంది. అయినా మోదీ పక్కన రాహుల్‌ను నిలబెట్టే పని కొందరు పత్రికా రచయితలు, కాంగ్రెస్ తైనాతీలు, విపక్షాలు చేస్తున్నాయి.

'గడచిన 23 సంవత్సరాలలో ఒక్క సెలవు కూడా తీసుకోకుండా దేశం కోసం పనిచేసిన వారు నరేంద్ర మోదీ. రాహుల్ గాంధీ ప్రతి వేసవికి విశ్రాంతి కోసం వెళతారు. ఆ ఇద్దరికి మధ్య అసలు పోలిక ఏమిటి?' ఈ ఏప్రిల్ మాసంలోనే బెంగళూరులో జరిగిన కర్ణాటక శక్తికేంద్ర ప్రముఖుల సమ్మేళనంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నమాటలివి. 18వ లోక్‌సభ ఎన్నికలు మోదీ, రాహుల్ మధ్య పోరుగా కొన్ని టీవీ చానళ్లు, ప్రతిపక్ష నాయకులు అభివర్ణిస్తున్నారు. ఇది అసంబద్ధం. మోదీని అభిమానించవచ్చు. లేదా విమర్శించవచ్చు. రాహుల్ విషయమూ అంతే. ఆ ఇద్దరి మధ్య పోలిక అంటే ప్రజామోదం, దేశం కోసం కష్టపడే తత్వం, దేశం పట్ల, భారతీయత పట్ల ఆ ఇద్దరికీ ఉన్న దృష్టిని ఆవిష్కరించాలి. దానికి వాస్తవికత కావాలి. లేకపోతే, కష్టించే తత్వం, దేశం పట్ల ఉన్న దృక్పథం విషయంలో మోదీ వట్ల జాతీయంగా అంతర్జాతీయంగా స్థిరపడిన అభిప్రా యంతో పలచనైపోయేది రాహులే. మోదీ మీద ప్రజలలో ఉన్న అభిప్రాయం ఏమిటి? వారంలో ఏడు రోజులు, 24 గంటలు కష్టించే నేత. కొన్నిచోట్ల ఆయన విఫలమైనట్టు విమర్శలు రావచ్చు. కానీ సమస్యను పరిష్కరించాలన్న సంకల్పం కనిపిస్తుంది. రాహుల్, సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయకుండా, అలాంటి ప్రయత్నాన్ని ఎద్దేవా చేస్తారని పేరు. మోదీ స్థాయికి రాహుల్ ఎదగవలసి ఉంది. ఇది నిజం.

మోదీ ఈ దేశానికి రక్ష అని సాధారణ ప్రజలు అంటున్నారు. మోదీ ఈజ్ బాస్ అని ఒక విదేశ నేత పెద్ద సభలోనే అన్నారు. అయోధ్య ఆలయ నిర్మాణం తన కీర్తికీ, పార్టీ ప్రతిష్ఠకీ ఎంత ఉపయోగమో తూకం వేసినట్టు ఊహించారాయన. కరోనాలో మోదీ ఏమీ చేయలేదు అంది విపక్షం. కానీ అంతటి కల్లోలంలోను మోదీ వల్లనే దేశం నిలబడిందని

సాధారణ ప్రజలు అన్నారు. ఒక్క పేలుడు కూడా దేశంలో జరగలేదంటే మోదీ వల్లనే అనేవారు ఎందరో! ఒక వ్యక్తి ఘనతని కుటుంబంతో వచ్చిన కీర్తి, ప్లాటినమ్ చెమ్చా నోట్లో పెట్టుకుని పుట్టడం వంటి కొలమానాలతో అంచనా వేయడం ప్రజాస్వామ్యంలో కుదరని పని.

నిజానికి ఇది ఇండీ కూటమికీ, బీజేపీకి మధ్య పోటీ అనడమే అసంబద్ధం. ఇండీ కూటమి అవినీతిపరులుకు చిరునామా. కుటుంబ పాలకుల అడ్డా. మెజారిటీ ప్రజల మనోభావాలను నిరంతరం కించపరిచే ప్రజాస్వామ్య ద్వేషుల కూటమి. వీరికైనా రాహుల్ మీద నమ్మకం ఉందా? చెప్పలేం! ఏదో ఒకనాడు మోదీ భారత రాజకీయ యవనిక నుంచి నిష్క్రమించడం అనివార్యం కాబట్టి ఆ క్రమంలో మోదీ స్థానంలో రాహుల్‌ను నిలబెట్టే దింపుడు కల్లం ఆశ కాంగ్రెస్‌లో మాత్రమే నిండుగా ఉంది. బీజేపీ బలహీనపడితే ఆ స్థానం కాంగ్రెస్‌కే దక్కడం, అప్పుడు రాహుల్ మాత్రమే ప్రధాని కావడం సహజ పరిణామాలని ఆ పార్టీ నమ్ముతున్నది.

నెహ్రూ, ఇందిర, రాజీవ్, మన్మోహన్‌సింగ్ ప్రభుత్వాల మీద అనేక ఘోర అవినీతి ఆరోపణలు ఉన్నాయి. కానీ 23 ఏళ్లుగా అటు గుజరాత్ ముఖ్య మంత్రిగా, ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మోదీ మీద ఏ ఒక్క విపక్షం అవినీతి ఆరోపణలు చేయలేక పోయింది. దేశంలో బీజేపీ ప్రభుత్వం సృష్టించిన చరిత్ర ఇది. అటల్ బిహారీ వాజపేయి నాయకత్వంలో ఏర్పడిన తొలి బీజేపీ ప్రభుత్వాల మీద కూడా ఎవరూ ఆరోపణలు చేయలేకపోయారు. కొన్ని ఆరోపణలు వచ్చినా ఎన్‌డీఏ భాగస్వాముల మీద వచ్చాయి. కాంగ్రెస్ హయాంలో జరిగిన స్కామ్‌ల గురించి చర్చించాలంటే మహాగ్రంథం కావాలి. నెహ్రూ హయాం నాటి జీపుల కొనుగోలు అవకతవకలు మొదలు, నగర్‌వాలా, బొఫోర్స్, టూజీ, ఆసియాడ్ క్రీడోత్సవం అవకతవకలు ఎన్నో! ఒక్క సోనియా–మన్మోహన్ సింగ్ హయాంలోనే 12 లక్షల కోట్లు యూపీఏ దోచేసిందని అమిత్ షా ఆరోపించారు. ఇండీ కూటమిలోని డీఎంకే పెద్ద అవినీతి అనకొండ. లాలూ ప్రసాద్ అంతకంటే తక్కువేమీ కాదు. సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆప్–ఏ భాగస్వామిని చూసినా అవినీతిలో రికార్డులు సృష్టించినదే. వీళ్లంతా జైలులో లేదా స్టే మీద ఉంటారు.

2013లో గుజరాత్ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడే బీజేపీ మోదీని ప్రధాని అభ్యర్థిగా తెర మీదకు తెచ్చింది. ఆ సమయంలోనే సీమా ముస్తాఫా అనే ప్రముఖ జర్నలిస్ట్, రాహుల్‌ను మోదీకి ప్రత్యర్థి స్థానంలో నిలపడం తెలివైన కుట్రగానే వర్ణించారు. మోదీ మంచి వక్త. సాధారణ ప్రజలకు విషయం చేరవేయడంలో దిట్ట. అమోఘమైన విషయపరిజ్ఞానం. మాస్ రాజకీయవేత్త. కానీ రాహుల్‌ను ఈ విధంగా చెప్పలేమని, తనను తాను నాయకునిగా జాతీయ అంతర్జాతీయ సమాజాల చేత గుర్తింపు తెచ్చుకోవలసిన అవసరం రాహుల్‌కు ఉందనే సీమ అభిప్రాయపడ్డారు. మోదీ కింది స్థాయి నుంచి ఎదగడం ఒక అంశమైతే, వంశపారంపర్యంగా, కుటుంబ కీర్తి అనే సోపానాలు ఎక్కి రాహుల్ పైకి వచ్చారు. మోదీ ప్రధాని కావడానికి ముందే ఇదే అంశం మీద జరిగిన టీవీ చర్చలో ఒక విద్యార్థి కుండబద్దలు కొట్టి చెప్పిన విషయం ఉంది. మోదీ జనం నుంచి వచ్చిన వారు. ఆయనకు ప్రజల సమస్యలు తెలుసు. వాటికి పరిష్కారాలు తెలుసు. పరిష్కరించడానికి నిర్ణయాలు తీసుకోగలరు. ఆ సామర్థ్యం ఆయనకు ఉంది. ఎందుకంటే మోదీ నాయకుడు. కానీ రాహుల్‌లో వీటిని ఆశించలేం అన్నాడతడు. ఇదంతా కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడో అర్థమైపోయింది కాబట్టే రాహుల్‌ను ఏనాడూ మోదీకి ప్రత్యామ్నాయంగా నిలబెట్టే సాహసం చేయదన్న అభిప్రాయం ఉంది.

మోదీ ఉత్తరాది పార్టీ నేత అని ఒక పచ్చి అబద్ధాన్ని ప్రచారం చేశారు. కానీ 2018 జనవరిలో లోక్‌నీతి, సీఎస్‌డీఎస్ నిర్వహించిన సర్వేలో దక్షిణ భారతదేశంలో కూడా మోదీ హవాయే కనిపించింది. మోదీని ప్రధానిగా మరొకసారి చూడాలన్నవారు భారతదేశం మొత్తం మీద 37 శాతం ఉన్నారు. అదే రాహుల్ ప్రధాని కావాలన్నవారు 20 శాతం. మోదీ, రాహుల్ పట్ల ఉత్తర భారతం 44 శాతం/ 15 శాతం, దక్షిణ భారతం 24శాతం/ 27 శాతం, తూర్పు భారతం 39 శాతం/15 శాతం, పశ్చిమ భారతం 42 శాతం/27 శాతం కనిపించారు. ఒక్క దక్షిణ భారతంలో మూడు శాతం మినహా మిగిలిన ఎక్కడా రాహుల్‌కు ఆధిక్యం కనపడలేదు. పదేళ్ల క్రితమే ది గార్డియన్ పత్రిక కూడా 'హిందూ జాతీయ వాద పక్షం' బీజేపీ చేతిలో రాహుల్ పరాజయం పాలవుతున్నాడనే జోస్యం చెప్పింది. మోదీని ఓడించాలంటూ సల్మాన్ రష్దీ, మరో ఇద్దరు అంతర్జాతీయ ప్రముఖులు ఒక బ్రిటిష్ పత్రికలో లేఖ రాశారు.

2013 జనవరిలో అట్టహాసంగా రాహుల్‌కు ఉపాధ్యక్షపట్టాభిషేకం జరిగింది. అప్పటి నుంచి 2018 వరకు 39 శాసనసభ ఎన్నికలు జరిగాయి. వాటిలో కాంగ్రెస్ గెలిచినవి కేవలం 8. 2014 లోక్‌సభ ఎన్నికలలో కేంద్రంలో అధికారం కోల్పోయింది. 282 స్థానాలు బీజేపీ వచ్చాయి. కాంగ్రెస్ స్థానాలు 59కి పడిపోయాయి. అలాగే అసెంబ్లీ సమరాలలో కమలం పార్టీ ఘన విజయాలు మూట గట్టుకుంది. 2017లో ఆరు అసెంబ్లీలు కమలం ఖాతాలో చేరాయి.

ఇటలీ మూలాలు ఉన్న సోనియా, ఆమె కుమారుడు రాహుల్ కాంగ్రెస్‌లో కీలకంగా మారడం, ఆ పార్టీ ప్రాభవం శరవేగంతో పడిపోవడం

రాహుల్

ఏకకాలంలో జరిగాయి. 1998 మార్చిలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం కేసరిని అత్యంత అప్రజాస్వామిక పంథాలో పదవి నుంచి తొలగించింది. ఆయన చాంబర్ వద్ద నేమ్‌ప్లేట్‌ను తొలగించి 'సోనియా గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షురాలు' అన్న కంప్యూటర్ ప్రింటవుట్‌ను ఆదరాబాదరా అతికించారు. తరువాత 20 ఏళ్లు కాంగ్రెస్ పగ్గాలు సోనియా చేతిలో ఉన్నాయి. ఆ శతాధిక సంవత్సరాల రాజకీయ పక్షానికి అత్యధిక కాలం అధ్యక్ష పదవిని నిర్వహించిన వ్యక్తిగా చరిత్రకెక్కారామె. పదేళ్లు కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంది.

2004లో రాహుల్ తమ వంశపారంపర్య రాజకీయ వేదిక కాంగ్రెస్‌లో ప్రవేశించారు. ఆ

సంవత్సరమే అమేఠీ నుంచి నెగ్గారు. 2007లో పార్టీ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 2013లో ఉపాధ్యక్షుడు. సోనియా క్రమంగా వెనక్కి తగ్గడం కాంగ్రెస్‌కు రాహుల్ పెద్దదిక్కు కావడం అప్పుడే. అనతికాలంలోనే పార్టీకి అధ్యక్షుడయ్యారు. అంతకు ముందు ఆ పదవిలో ఉన్న గాంధీజీ, నెహ్రూ, ఇందిర వంటివారితో చూసుకుంటే రాహుల్ అతి పెద్ద వైఫల్యం. ఆఖరికి తమ కుటుంబ రాజకీయాలకు ఆలవాలంగా ఉన్న ఉత్తర ప్రదేశ్‌ను కూడా కాపాడుకోలేకపోయారు. అమేఠీలో ఓడిపోయారు. ఆయన ఉపాధ్యక్షుడు కావడంతోనే లోక్‌సభలో పార్టీ బలం 44కు పడిపోయింది. ప్రాంతీయ పార్టీలను దేబరించి కొన్ని సీట్లలో పోటీ చేసే దుస్థితికి తెచ్చినది ఆయనే. ఆయన నాయకత్వం కాంగ్రెస్‌కి అస్తిత్వ సమస్యను తెచ్చిపెట్టింది.

రాహుల్ పార్లమెంట్ సభ్యునిగా 2004 నుంచి పొదుపుగానే బాధ్యతలు నిర్వహించారు. సాధారణ హాజరు ఆయన హాజరును చూసి సిగ్గుపడేది. దీనితోనే బీజేపీయే కాకుండా, ఒక వర్గం మీడియా కూడా ఆయన రాజకీయాలను పట్టించుకోవలసినంతగా పట్టించుకోవడం లేదన్న అభిప్రాయాన్ని ప్రకటించాయి. సభ బయట కూడా ప్రజా సమస్యల కంటే తన కుటుంబ త్యాగాల గురించి ఊదరగొట్టడానికే ప్రాధాన్యం ఇస్తారు. లేదంటే విదేశాలకు వెళ్లి, అక్కడి విశ్వవిద్యాలయాలలో భారతీయ ముస్లింలకు రక్షణ లేదని, దళితులకు గౌరవం లేదని భారత వ్యతిరేక ప్రచారం చేస్తారు. ఇక్కడేమో పార్టీ సీనియర్లు మోదీ గుజరాత్ వెళ్లి టీ అమ్ముకుంటే మంచిదని ప్రకటనలు ఇచ్చి బీజేపీ గెలుపునకు దోహదం చేస్తారు.

ఈ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ దానికి తగ్గ స్థాయిలో విజయాలు సాధించలేకపోతే రాహుల్ ఇక పార్టీ వ్యవహారాల నుంచి నిష్క్రమించడం గురించి గట్టిగా ఆలోచించాలని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ (పీకే) చక్కని సలహా ఇచ్చారు. ఏప్రిల్ 8న పీటీఐ వార్తా సంస్థతో మాట్లాడుతూ కిశోర్, ఈ పదేళ్ల పని తీరును ఆయనే సమీక్షించుకుని స్వయంగా పక్కకి తప్పుకోవడం, వేరొకరికి పగ్గాలు అప్పగించడం గురించి యోచించాలని అన్నారు. లేకపోతే వేరే వారే ఆ పని చేస్తారన్న హెచ్చరిక కూడా ఇందులో లేకపోలేదు. పదేళ్లుగా అదే పని చేస్తూ ఒక్క విజయం కూడా నమోదు చేయకపోతే విశ్రాంతి తీసుకోవడం వల్ల భారత రాజకీయాలకి ఎలాంటి ప్రమాదం రాదని పీకే తేల్చి చెప్పారు. 1991లో రాజీవ్ హత్య తరువాత తాను ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకుని సోనియా గాంధీ పీవీ నరసింహారావుకు పార్టీ పగ్గాలు అప్పగించిన సంగతిని పీకే గుర్తు చేశారు. 2019 ఎన్నికలలో పార్టీ ఓటమి దృష్ట్యా తాను అధ్యక్ష పదవికి రాజీనామా చేస్తున్నానని ప్రకటించి, ఆ బాధ్యతలు

కుటుంబానికి అవతలి వారు ఎవరు నిర్వహించినా తాను వెనక ఉంటానని ప్రకటించారు కానీ, అది ఆచరణలో చూపించలేదు. ఈ పరిణామం తరువాత కూడా పార్టీ నాయకులు చెబుతున్నది ఒక్కటే. తాము ఏ ఒక్క నిర్ణయం తీసుకోలేం. ఒక సీటు లేదా పొత్తు అయినా అంతే. దేనికైనా ఎక్స్‌వైజడ్ అనుమతి పొందవలసిందే అంటున్నారు. ఆ ఎక్స్‌వైజడ్ ఎవరో తెలియనిది కాదు. ప్రధాన ప్రతిపక్షం నిర్మాణ లేదా వ్యవస్థాపరమైన లోపాలతో బాధపడుతోందనే కిశోర్ చెబుతున్నారు. అలా అని ఆ పార్టీ కాలగర్భంలో కలసి పోతుందన్న అభిప్రాయంతో కూడా కిశోర్ ఏకీభవించడం లేదు. భారత్‌లో ప్రతిపక్షం అన్న స్థానాన్ని భర్తీ చేయవలసి వస్తే అది కాంగ్రెస్ ద్వారానే సాధ్యమని అంటారు. కిశోర్ ఇంత నిశితంగా చెప్పడానికి కారణం ఉంది. పోనీ విపక్షంగా కాంగ్రెస్ భర్తీ చేయలేకపోతున్న స్థానాన్ని ఆమ్ ఆద్మీ పార్టీ భర్తీ చేస్తుందనుకున్నా, ముఖ్యంగా జాతీయ స్థాయి విపక్షం కాగలదని ఊహించినా పప్పులో కాలేసినట్టేనని ఆయన చెబుతున్నారు. ఆప్‌కు అటు సైద్ధాంతిక మూలాలు కానీ, ఇటు సంస్థాగతమైన మూలాలు గాని లేనేలేవని, ఇదే ఆ పార్టీకి పెద్ద బలహీనత అని తాను అభిప్రాయపడుతున్నానని ఆయన చెప్పారు. ఇంటిపేరును బట్టి రాజకీయాలలో చెలామణి కావడం స్వాతంత్ర్యం తొలి రోజులలో సాధ్యమైంది తప్ప, ఇప్పుడు ఇంటిపేరే వారికి భారంగా మారిందని అభిప్రాయపడ్డారు. ఒక్క రాహుల్ అనే కాదు, ఇంటి పేరు విషయంలో అఖిలేశ్, తేజస్వీ యాదవ్ వంటివారిది కూడా ఇదే సమస్య అని, ఆ ఇంటి పేరును, వారసత్వాన్ని పార్టీ శ్రేణులు శిరోధార్యంగా భావిస్తున్నా, సాధారణ ప్రజానీకం ఆమోదించడం లేదనే ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు.

ఇటీవలి కాలంలో కాంగ్రెస్ నేతలు, శ్రేణులు మౌనంగాను, ప్రజాస్వామ్య ప్రియులు చిదంబర రహస్యం మాదిరిగాను కాంగ్రెస్‌ను పట్టి పీడిస్తున్న అతి పెద్ద సమస్య ఏమిటో వ్యక్తీకరిస్తున్నారు. ఆ సమస్య రాహుల్ గాంధీయే. ఆయన నరేంద్ర మోదీ వంటి ప్రత్యర్థితో పోరాడడానికి కావలసిన ప్రణాళికను సిద్ధం చేయగలిగిన స్థితిలో లేరు. రాహుల్‌కు కాంగ్రెస్ పగ్గాలు అప్పగించినప్పటి నుంచి ఆయన దేశంలో ఒక కీలకనేత, భారతీయ సమాజం అనివార్యంగా మోయవలసిన నాయకుడు అని చిత్రించడానికి కాంగ్రెస్ అవకాశం కోసం ఎదురు చూస్తున్నది. అది జరగడం లేదు, జరగదు. కేవలం సెక్యులరిజం గురించి, హిందూత్వకు వ్యతిరేకంగాను, సామాజిక న్యాయం అంటూ గొంతు చించుకుంటే మోదీని ఇంటికి పంపవచ్చునన్న చిలిపి ఊహతో మాత్రమే రాహుల్ రాజకీయాలు నడుపుతున్నారు. రాహుల్ నాయకత్వంలో కాంగ్రెస్‌లో ప్రతిపక్ష పాత్ర నిర్వర్తించే లక్షణం కూడా చచ్చిపోయింది. పార్లమెంట్ సమావేశాలు, రాష్ట్రాల ఎన్నికలు, దేశంలో కనిపిస్తున్న అలజడి, సొంత పార్టీలో సంక్షోభం ఇవేమీ ఆయన విదేశీ యాత్రలకీ, పుట్టిన రోజు వేడుకలకీ, విహారయాత్రలకీ అడ్డురావు.

రాహుల్ నాయకత్వ లక్షణాలు ఇప్పటికీ సందేహాస్పదమేనని ప్రముఖ ఆర్థికవేత్త సుర్జిత్ భల్లా (ఆర్థిక సలహామండలి మాజీ సభ్యుడు) అంటారు. సంపద పంపిణీ అన్న విషయాన్ని సమర్థిస్తూనే రాహుల్ నాయకత్వం పట్ల అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు భల్లా. నాయకత్వమంటే చాలా పెద్ద విషయం. కానీ 2013లో తన పార్టీ ప్రధాని ఎదుటే ప్రభుత్వ ఆర్డినెన్స్‌ను పరపరా చింపేసిన ఘనత రాహుల్‌కు ఉందని గుర్తు చేశారు. నాయకత్వ లక్షణాలు ఉన్నవారు అలాంటి పనిచేయరనే భల్లా అన్నారు. ఇప్పటి ఎన్నికలు 2014 ముందు జరిగిన ఎన్నికల మాదిరిగా కాకుండా ప్రతిభ ఆధారంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతిపక్షంలో (ప్రధానిగా) చెప్పుకోదగిన వ్యక్తి ఎవరు? నాకు మాత్రం ఎవరూ కనిపించడం లేదనే అన్నారు భల్లా. కానీ బీజేపీ వారు మోదీని చూపుతున్నారు. కాబట్టి ఆ పార్టీ విజయం సాధిస్తుంది అన్నారు అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కూడా పనిచేసిన భల్లా. ★

డి. అరుణ

ఆక్రమిత కశ్మీర్ అల్లర్ల వెనుక..!

ఇటీవలే ఒక జాతీయ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ, పాకిస్తాన్‌తో ఎటువంటి సంబంధాలను నెరిపేందుకు భారత్ ఆసక్తితో లేదని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేసిన నలభై ఎనిమిది గంటల్లోనే పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అల్లర్లు వెలుగులోకి రావడం, సోషల్ మీడియాలో దానికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు చక్కర్లు చేయడం యాదృచ్ఛికమేనా? ఆ ప్రాంతం భారత్‌కు చెందిందని, దానిని తాము తిరిగి తీసుకుంటామని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తరచుగా ప్రకటనలు చేస్తూనే ఉన్నారు. విదేశాంగ మంత్రి జయశంకర్ అల్లర్ల నడుమ పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో భాగమని, ఏదో ఒకరోజు అక్కడ పాక్ ఆక్రమణను అంతం చేస్తామని ప్రకటించి సంచలనం సృష్టించారు తప్ప ఎప్పుడో చెప్పలేదు. ప్రస్తుత అల్లర్లలో కలుగచేసుకునేందుకు మాత్రం భారత్ సుముఖత చూపనట్టే కనిపిస్తున్నది. దాని వెనుక కారణాలు ఏమిటన్నది ఇంకా బహిరంగంగా ఎవరికీ తెలియకపోవడంతో ఎవరికి తోచినట్టుగా వారు వ్యాఖ్యానాలు చేస్తున్నారు. బహుశ, అక్కడి ప్రజలు మానసికంగా భారత్‌కు అనుకూలం అయ్యి, తమను అంగీకరించమనే వరకూ వేచి ఉండాలన్నది ప్రభుత్వ లక్ష్యం కావచ్చని కొందరు విశ్లేషకులంటుండగా, మీడియా మాత్రం ప్రధాని మోదీ తిరిగి అధికారం చేపట్టిన తర్వాత ఇది జరుగుతుందని ఊహాగానాలు చేస్తున్నది.

చిత్రంగా, పాక్‌ను అలుసుగా చూడవద్దని, వారి వద్ద ఆటంబాంబు ఉందని కాంగ్రెస్‌కు చెందిన మణిశంకర్ అయ్యర్, నేషనల్ కాంగ్రెస్‌కు చెందిన ఫరూక్ అబ్దుల్లా వంటివారు ఇటీవల భారత ప్రభుత్వాన్ని హెచ్చరించిన క్రమంలో ఈ అల్లర్ల సందర్భంగా ఆ ప్రాంతాలలో భారత్‌కు అనుకూల పోస్టర్లు , జెండాలు కనిపించడానికి కారణం ఏమిటో వారే చెప్పాలి. అసలే రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో, అధికార, నిధుల దుర్వినియోగం, బంధుప్రీతి కారణంగా అల్లాడుతున్న పాక్‌కు ఈ పరిణామాలు మూలిగే నక్క మీద తాటిపండు పడ్డ చందంలా ఉన్నాయి.

కాగా, ఈ అల్లర్లను భారత్‌కు చెందిన రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (రా) రెచ్చగొడుతోందని యథాప్రకారంగా పాకిస్తాన్ ఆరోపణలు చేస్తోంది. పాక్ పోలీసులపై, సైనికులపై అక్కడి ప్రజలు తిరగబడి వారిని చావగొడుతుండడంతో ఆ ప్రాంతంలో పాక్ ప్రభుత్వం 144సెక్షన్‌ను విధించింది, ఇంటర్నెట్‌ను సస్పెండ్ చేసింది.

వలసపాలన రీతిలో ఆక్రమిత ప్రాంతాల పాలన

నిజానికి 1947 నుంచి జమ్ము, కశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలు పాకిస్తాన్ ఆక్రమణలో ఉన్నాయి. భారత్ ఈ ప్రాంతాన్ని పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే)గా వ్యవహరిస్తోంది. ఆక్రమిత ప్రాంత భౌగోళిక వైశాల్యం 13,297 చదరపు కిమీలు. కాగా, జనవరి 1, 1949నుంచి కాల్పుల విరమణ అమలులోకి రావడంతో ఈ ప్రాంతం పాకిస్తానీ దళాల నియంత్రణలో ఉండిపోయింది. పాక్ ఆక్రమించుకున్న ప్రాంతంలో జాతివరంగా, భాషాపరంగా కూడా భిన్నమైన రెండు ప్రాంతాలు ఉన్నాయి. అందులో మీర్‌పూర్, ముజాఫరాబాద్‌లతో కూడిన పీఓకే కాగా, రెండవది గిల్గిత్ బల్టిస్తాన్. ఇది కశ్మీర్‌కు ఉత్తరపు అంచుల్లో ఉండి, లద్దాక్‌లోని కొన్ని ప్రాంతాలతో కలుస్తుంది. వాస్తవానికి గిల్గిత్ బల్టిస్తాన్ ప్రాంతమే పిఒకె మొత్తం వైశాల్యంలో 86శాతం ఉంటుంది. గత కొంతకాలంగా ఈ ప్రాంతం కూడా అసంతృప్తితో, నిరసనలతో అట్టుడుకుతున్నది. ఇక్కడ సమస్యలకు కారణం – పాకిస్తాన్ ప్రభుత్వం ఈ ప్రాంత పాలనలో రాజకీయ అణచివేత, హక్కుల నిరాకరణ, ఆర్థిక దోపిడీ, వారి సంస్కృతిని హననం చేయడం వంటి వలసవాద పాలన లక్షణాలనే అనుసరించడమే.

దీనితో పాటుగా, స్థానిక ప్రజలను ప్రభుత్వో ద్యోగాలలో ఉన్నత స్థాయికి చేరుకోవడం నుంచి పాకిస్తాన్ తెలివిగా మినహాయించింది. ఈ ప్రాంతంలో ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ నుంచి ప్రధాన కార్యదర్శి వరకూ ముఖ్య పదవుల్లో ఉన్నవారు పంజాబీ బ్యూరోక్రాట్లే కావడం గమనార్హం. స్థానికులు మహా అయితే కిందిస్థాయి గుమాస్తాలుగా ఉండగలరేమో కానీ, ఏనాడు వారి స్థాయిని చేరలేరు. విభజన సమయంలో ఈ ప్రాంతంలో మెజారిటీ షియా ముస్లింలు ఉండగా, బ్యూరోక్రసీలో ఉన్నత పదవుల్లో కేవలం సున్నీ ముస్లింలు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. అంతేకాదు, న్యాయవ్యవస్థలో కూడా స్థానికులు ఉన్నత పదవులకు చేరకుండా చర్యలు తీసుకుంది. ఈ అంశాలు కూడా ఆ ప్రాంతంలో అసంతృప్తికి కారణమయ్యాయి.

వీటన్నింటినీ మించి ఐక్యరాజ్య సమితి ప్లెబిసైట్ ద్వారా తమ ఎంపికను తెలియచేయవలసిన ప్రజలను పాకిస్తానీ చట్టాలను ఉపయోగించి తమ పౌరులుగా చేసేసుకుంది. దీనితోపాటుగా, వారి సాంస్కృతిక, జాతిపరమైన అస్తిత్వాలను మట్టిలో కలిపేందుకు జనరల్ జియా ఉల్ హక్ కాలంలో ఇస్లామీకరణ తీవ్రంగా జరిగింది. ఈ ప్రక్రియ ఈ ప్రాంతంలో షియా, సున్నీల మధ్య ఉద్రిక్తతలకు దారి తీయడమే కాక పాక్‌లో అతివాద సున్నీ భావజాలం వేళ్లూనుకోవడానికి దారితీసింది.

ఇప్పుడు అల్లర్లు ఎందుకు?

ఇంతకీ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో అల్లర్లకు కారణమేమిటి? సహజ వనరులతో సుసంపన్నమైన ప్రాంతం పీఓకే. కానీ అక్కడి ప్రజల జీవితం మాత్రం దుర్భరం. ఆహార, ఇంధన, విద్య సహా అన్ని రంగాల లోనూ సామాన్యుడు భరించలేని స్థాయిలో ధరలు పెరిగిపోతుండడంతో ప్రజలు తిరగబడుతున్నారు. తినడానికి తిండి లేక, విద్యుత్తు లేక, సరైన విద్యా,ఉపాధి అవకాశాలు లేక అక్కడి ప్రజలు అలమటించిపోతున్నా, తమ ప్రభుత్వానికి అర్జీల మీద అర్జీలు పెడుతున్నా పట్టించుకోక పోవడంతో వారు ఈ బాట పట్టారు.

తమను దశాబ్దాలుగా పాక్ ప్రభుత్వం విస్మరిస్తూ వస్తోందని, అందుకే తాము ఇంత నిరుపేద పరిస్థితుల్లో జీవించాల్సి వస్తోందని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా, పీఓకే ప్రాంతంలో నీలం-ఝీలం జలవిద్యుత్ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయ్యే 2,600 మెగావాట్ల విద్యుత్తులో తమకు న్యాయమైన వాటా రాకపోగా, విద్యుత్ ధరలు పెరిగిపోవడం అన్నది వారి అసహనానికి కారణం కావడంలో ఆశ్చర్యం లేదు. ఈ విషయాన్ని 'డాన్' వంటి పాకిస్తానీ పత్రికలు కూడా అంగీకరించాయి. ఝీలం నదికి ఉపనది అయిన నీలం నది, కున్హార్ నది ఈ ప్రాంతం నుంచి పారేవే అయినప్పటికీ,

స్థానికులకు చుక్కనీరు మిగల్చకుండా వాటిని కాలువల ద్వారా పంజాబ్ ప్రాంతానికి మళ్లించి, స్థానికులు మంచి నీటికి కూడా అలమటించేలా ప్రభుత్వాలు చేస్తుండడం ప్రజల సహనానికి పరీక్ష పెట్టింది.

జమ్ముకశ్మీర్ జాయింట్ ఆవామీ యాక్షన్ కమిటీ (జేఏఏసీ) నేతృత్వంలో ఆ ప్రాంతంలో ఉత్పత్తి చేస్తున్న జలవిద్యుత్ ఉత్పాదక ధరలకు అనుగుణంగా విద్యుత్ రేట్లతో ఇవ్వాలని, సబ్సిడీపై గోధుమ పిండి అందించాలని, ఉన్నతవర్గాలకు ఇచ్చే విశేషాధికారాలకు, అదనపు హక్కులకు ముగింపు పలకాలని శాంతియు తంగానే ఉద్యమిస్తున్న వారికి నాయకత్వం వహిస్తున్న వ్యాపారస్తులలో 70మందిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడ హింస నెలకొంది. ప్రజలు అక్కడకు వచ్చిన పోలీసులపై దాడి చేసి చావ గొట్టడమే కాదు, వారి ఒంటిపై దుస్తులు, ఆయుధాలు లాక్కొని వారిని దిగంబరం చేయడం గమనార్హం. ఒక పోలీసును అయితే, ఆ ఆవేశంలో ఉద్యమకారులు కొండపై నుంచి తోసివేశారు. పోలీసులకు, ఉద్యమకారులకు మధ్య జరిగిన సంఘర్షణలలో వందమంది గాయపడ్డారు, ఒక పోలీసు మరణించినట్టు వార్తలు చెబుతున్నాయి. పాకిస్తాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం, తత్ఫలితంగా చుక్కలనంటుతున్న ద్రవ్యో ల్బణం ఫలితంగా నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి ప్రజల జీవితాలు దేశ వ్యాప్తంగా అస్తవ్యస్తమవుతున్నాయి. కాగా, పీఓకే వంటి నిర్లక్షిత ప్రాంతాల్లో వారి జీవితాలు మరింత దుర్భరమయ్యాయి. ప్రధానిగా ఇమ్రాన్ ఖాన్ ఉన్న సమయంలో భారత్‌తో వాణిజ్య సంబంధాలను నిలిపివేయడంతో ఇక్కడి వ్యాపారస్తుల లావాదేవీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

గత కొన్నిరోజుల నుంచి అధిక విద్యుత్, ఆహార ధరలకు వ్యతిరేకంగా వ్యాపారులు, ప్రజలు నిరసన ప్రారంభించారు. పీఓకే రాజధాని ముజఫరాబాద్‌లో సమ్మె చేయడంతో అక్కడ ప్రభుత్వ రవాణా, దుకాణాలు, మార్కెట్లు, వ్యాపారాలు సహా సమస్తం మూతపడ్డాయి. తమను నిలవరించేందుకు వేసిన బారికేడ్లను విరకొట్టి మరీ మీర్‌పూర్, ముజాఫరాబాద్‌లో నిరసనకారులు పోలీసులతో తలపడ్డారు. ఈ పరిణామాలతో అక్కడి ప్రభుత్వం అసెంబ్లీ, కోర్టు వంటి ప్రభుత్వ భవనాలకు రక్షణ కల్పించేందుకు పారా మిలటరీ రేంజర్లను పిలిపించడం నిరసనకారులలో మరింత ఆగ్రహాన్ని పెంచింది.



తరాలపాటు ఈ ప్రజలు ఆర్థికంగా వృద్ధి చెందకుండా నిలవరించడమే కాకుండా, అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు వ్యతిరేకంగా పాకిస్తాన్ రాజకీయ అజెండాను సమర్థించుకునేందుకు వీరిని ఉపయోగించుకున్నారని విశ్లేషకులు పేర్కొనడం గమనార్హం. కేవలం పెరుగుతున్న విద్యుత్ బిల్లులు, వన్నులు, నిత్యావసర వస్తువులు, నిరుద్యోగిత ఈ నిరసనలకు కారణమని భావించడం సరికాదన్నది వారి వాదన. పాకిస్తాన్ పోలీసుల ఆగడాలు, పాకిస్తాన్ సైన్యం చేసే అత్యాచారాల పట్ల ఆగ్రహం కూడా ఒక ప్రధాన కారణం. మీర్‌పూర్, ముజాఫరాబాద్ ప్రాంతాల నుంచి వందలాది మంది బాలబాలికలు మాయం అవుతున్నారన్నది ఆరోపణ. అందులో ఎక్కువమందిని సైన్యమే మాయం చేసిందని స్థానికులు వేలెత్తి చూపుతున్నారు. దీనితో

పాటు పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతాన్ని తీవ్రవాద శిబిరాలుగా, తీవ్రవాదులను తయారు చేసి, ప్రయోగించే లాంచ్‌ప్యాడ్‌గా పాక్ సైన్యం వాడుకోవడం మినహా స్థానికులకు దక్కింది ఏమీలేదు.

భారత్‌లో కశ్మీర్ ప్రజలతో పోల్చుకుంటున్న పిఒకె వాసులు

భారత్‌లో ఉన్న జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేసిన తర్వాత జరుగుతున్న అభివృద్ధి, వెల్లువలా వచ్చిపడుతున్న పెట్టుబడులు, అక్కడి ప్రజల జీవన విధానంలో వచ్చిన మార్పు పీఒకేలో ఉన్న ప్రజలను ఆలోచింపచేస్తున్నా యన్నది వాస్తవం. తమ ప్రాంతాన్ని, వనరులను వాడుకోవడం తప్ప ఇక్కడ గల మనుషులకు ఇసుమంతైనా గౌరవం ఇవ్వకుండా ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడాన్ని వారు సహించలేకపోతున్నారు. రకరకాల కారణాల వల్ల ఎప్పటి నుంచో అంతర్లీనంగా రగులుతున్న పాక్ వ్యతిరేకత దీనితో మరింత తీవ్రతరమవడమే కాదు, రావల్‌కోట్ ప్రాంతంలో ప్రజలు తమ ప్రాంతాన్ని, తమను, భారత్‌తో కలిపేయవలసిందిగా డిమాండ్ చేస్తూ పోస్టర్లు వేశారు. వాస్తవానికి ఇటువంటి నిరసనలు ఆ ప్రాంతంలో జరుగడం మొదటిసారీ కాదు, కొత్తా కాదు. ఇటువంటి ప్రదర్శనలు గతంలో కూడా పలుమార్లు చోటు చేసుకున్నాయి. కానీ, అక్కడి ప్రజలు భారత్ అనుకూలతను ప్రదర్శించడం మాత్రం కొత్తే. ఈ క్షేత్రస్థాయి వాస్తవాలు సోషల్ మీడియా కారణంగా సామాన్య ప్రజలకు తెలుస్తున్నాయి. ఈ క్రమంలోనే, నిరసన ర్యాలీలలో భారత జాతీయ జెండాలు ఎగురుతున్న ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడాన్ని కూడా చూస్తున్నాం.

నిజానికి పాకిస్తాన్‌కు కశ్మీర్ పట్ల గల వ్యామోహం, దానిపై భౌగోళికంగా విజయం సాధించాలన్న కోరికకే పరిమితమైంది తప్ప అక్కడ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న ఉద్దేశాలు దానికి ఉన్నట్టు ఎప్పుడూ కనిపించలేదు. ప్రజలు తమ భవిష్యత్తును నిర్ణయించుకునే దాకా వేచి చూడకుండానే కశ్మీర్‌పై దాడి చేయడం అన్నది ప్రజల ఆకాంక్షల పట్ల పాక్‌కు ఎటువంటి గౌరవం లేదనే విషయాన్ని పట్టిచూపుతుంది. దీర్ఘకాలం పాటు గిల్గిత్ బల్టిస్తాన్ ప్రాంతాన్ని మిగిలిన దేశంతో సమగ్రం చేయకుండా ఉండటానికి కారణం, భవిష్యత్తులో ఎప్పుడైనా ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్లెబిసైట్ నిర్వహిస్తే అది తమ దేశవాదనను బలహీనపరుస్తుందనే భయమే. పదే పదే ఐరాస ప్లెబిసైట్ నిర్వహించాలని పాక్ రొటీన్‌గా డిమాండ్ చేసినప్పటికీ, ఐరాస భద్రతామండలి సూచించినట్టుగా తన సైనికులను ఆ ప్రాంతం నుంచి ఉపసంహరించక పోవడం గమనార్హం. ఒకవేళ ప్లెబిసైట్ నిర్వహిస్తే, ఫలితం తమకు అనుకూలంగా రాదనే భయంతోనే ఏడున్నర దశాబ్దాలుగా ఆ ప్రాంత వాసులకు ఎటువంటి స్వేచ్ఛలు ఇవ్వకపోవడమే కాదు, తన తీవ్రవాదంతో కశ్మీర్ ప్రజలను గడగడలాడించింది. నేడు పాక్ ప్రభుత్వం తమ వ్యవస్థాగత వైఫల్యాల కారణంగా ఏర్పడిన పరిస్థితిని దాచేందుకు తాత్కాలికంగా ఏవో తాయిలాలు ప్రకటించి, ఆ గాయానికి కట్టుకట్టే యత్నం చేసినప్పటికీ, అది దాగే పరిస్థితిలేదు. ముఖ్యంగా పాకిస్తాన్‌లో రాజకీయ అస్థిరతలు, మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ పుణ్యమా అని పరువు కోల్పోయిన సైన్యం వంటి కారణాలన్నీ ఈ ప్రాంత ప్రజలు తమ గళమెత్తడానికి కొంత ధైర్యాన్ని ఇచ్చాయి. కొన్ని దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న అణచివేత నుంచి బయటపడాలన్న బలమైన కోరిక ఆక్రమిత ప్రాంత ప్రజలలో బలంగా నెలకొన్నట్టు కనిపిస్తోంది.

ఇదిలా ఉండగా, పాకిస్తాన్‌లో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనల విషయంలో అంతర్జాతీయ సమాజం మౌనం వీడాల్సిన సమయం ఆసన్నమైంది. భారత కశ్మీర్‌లో చీమచిటుక్కుమన్నా వెంటనే మెలకువ తెచ్చుకుని, భూతద్దాలతో బయిలుదేరే మానవ హక్కుల సంస్థలు, కార్యకర్తలు పాక్‌లో జరుగుతున్న అణచివేతలు, అకృత్యాలు, హింసపై గొంతెత్తి మాట్లాడి తీరవలసిందే. ★

బ్రదర్‌హుడ్ భయంతో..

ఇస్లాంకు, ఇస్లామిస్టులకు చిరునామా అయిన మధ్య ప్రాచ్య దేశాలలో దానివల్ల ఏర్పడే ప్రమాదాల పట్ల జాగృతి కలుగుతున్నట్టు కనిపిస్తున్నది. ఇస్లాం పుట్టిన రాజ్యమైన సౌదీ అరేబియాలో ఆ చైతన్యం నానాటికీ పెరుగుతున్నట్టు కనిపిస్తున్నది. మొన్నటివరకూ తీవ్రవాద ఇస్లామిస్టులకు నిధులు అందచేసి, విధ్వంసానికి శ్రీకారం చుట్టిన ఆ దేశమే ప్రిన్స్ సల్మాన్ నేతృత్వంలో చేసిన తప్పును సరిదిద్దుకునేందుకు పూనుకోవడం హర్షించదగిన విషయం. ఈ సంస్కరణ వాదమే సౌదీ సహా అరబ్ రాజ్యాలలో అంతా వ్యాపిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఒకవైపు సౌదీ ఆధునికత దిశగా వెళ్లేందుకు చర్యలు తీసుకుంటుండగా, యుఎఇలో ఏకంగా హిందూ మందిర నిర్మాణాన్నే చేపట్టేందుకు అనుమతించారు. ఇప్పుడు కువైట్ వంతు వచ్చినట్టు కనిపిస్తోంది. ఇరాక్ యుద్ధ సమయం నుంచీ యుఎస్‌కు మిత్ర దేశంగా మారి, అక్కడ వారి సేనల మోహరింపునకు అనుమతించిన కువైట్‌లో కూడా ఖతార్‌కు చెందిన ముస్లిం బ్రదర్‌హుడ్ వంటి గ్రూపుల ప్రభావం తీవ్రంగా ఉంది. ఈ కారణంతోనే కువైట్ రాజు షేక్ మెషల్ అల్ అహ్మద్ అల్ జబర్ పార్లమెంటును రద్దు చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి.

నిజానికి గల్ఫ్ ప్రాంతంలో రాచరికం ఉన్నప్పటికీ, ప్రజాస్వామిక వ్యవస్థ ఉన్న దేశం కువైట్ కావడం గమనార్హం. కువైట్ రాజు గత వారంలో ఆ దేశ పార్లమెంటుతో పాటు రాజ్యాంగంలోని కొన్ని భాగాలను నాలుగేళ్ల పాటు రద్దు చేస్తున్నట్టు ప్రకటించి సంచలనం సృష్టించారు. భద్రతా వ్యవస్థ సహా అన్ని ప్రభుత్వ వ్యవస్థల్లోకీ అవినీతి పాకడాన్ని సహించలేకనే దానిని రద్దు చేస్తున్నట్టు కువైట్ రాజు ప్రకటించినప్పటికీ, వాస్తవానికి ఆయన తమ పార్లమెంటుపై, ప్రభుత్వ పాలనా యంత్రాంగంపై ఖతార్‌కు చెందిన ముస్లిం బ్రదర్‌హుడ్ ప్రభావం కారణంగా ఆందోళన చెందే ఈ నిర్ణయం తీసుకు న్నట్టు కొన్ని వాదనలు వినిపిస్తు న్నాయి. "ప్రజాస్వామ్యం పేరిట రాజ్యాన్ని దోపిడీ చేసి, విధ్వంసం చేసేందుకు నేను అనుమతించను," అని కువైట్ రాజు షేక్ మెషల్ అల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

కువైట్ రాజు ఈ ప్రకటన చేసిన ఇరవై నాలుగు గంటలలోపే, అక్కడ పార్లమెంటును పోలీసులు చుట్టుముట్టడం గమనార్హం. కువైట్ అసూహ్యమైన, సహించలేని కష్టాలను ఎదుర్కొంటోందని, ఈ చేదు వాస్తవాన్ని ఎవరికీ కనిపించ కుండా చేసేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని కువైట్ అమీర్ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ వనరులను, అత్యున్నత జాతీయ ప్రయోజనాలను పరిరక్షించేం దుకు తనకు ఇది మినహా మరొక ప్రత్యామ్నాం లేకుండా పోయిందని ఆయన ప్రకటనలో పేర్కొనడం గమనార్హం.

కొనసాగుతున్న రాజకీయ ప్రతిష్ఠంభనను ఛేదించేందుకు గత ఏప్రిల్ నెలలోనే వరుసగా నాలుగవ ఏడాది జాతీయ ఎన్నికలను నిర్వహించారు. కాగా, సంక్షేమ వ్యవస్థ సంస్కరణపై అసమ్మతి సహా అంతర్గత రాజకీయ వివాదాలు నెలకొని, చెప్పుకోదగిన చమురు సంపద ఉన్నప్పటికీ తమ ఆర్థిక వ్యవస్థను నిర్వహించు కునేందుకు రుణాలను అందిపుచ్చుకోకుండా నిలవరిస్తున్నాయి. ★

శామ్ పిట్రోడా సామాజిక శాస్త్రం

భారత జాతీయ కాంగ్రెస్.. రాజును మించి రాజభక్తి పరులు ఎక్కువగా కనిపించే సంస్థ. జాతీయ స్థాయి కుటుంబ పార్టీ. 2014లోను, 2019లోను తమ పార్టీ ఎట్టి పరిస్థితులలోను అధికారంలోకి రాకూడదని కంకణం కట్టుకున్నట్టే ప్రకటనలు ఇచ్చారు. యాభయ్ ఏళ్లు పాలించిన పార్టీకి విశ్రాంతి ఇవ్వాలన్న ఆశయం వారిలో గట్టిగా కనిపిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీని ఒకరు టీ అమ్ముకునే మనిషి దేశ ప్రధాని అవుతారా? అన్నాడు. ఆ పార్టీ అధినేత్రి మోదీ అంటే నెత్తుటి స్వప్నాల బేహరి అని విమర్శించారు. ఇప్పుడు శామ్ పిట్రోడా అను సత్యనారాయణ్ గంగారామ్ పిట్రోడా నోటి దురుసుతో మోదీ కోరుకున్నట్టు కాంగ్రెస్‌ను 50 స్థానాలకు పరిమితం చేసే బాధ్యతను స్వీకరించారు. అమెరికాలో ఉన్న వారసత్వ పన్ను నన్ను సదా ముగ్ధుణ్ణి చేస్తూ ఉంటుంది, అలాంటిది భారత దేశంలో ఉంటే ఇంకా బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తం చేశారు. తరువాత భారత దేశంలో ఎంతో వైవిధ్యం ఉందని చెప్పబోయి బొక్క బోర్లా పడ్డారు. కాళిదాసు కవిత్వం కొంత, నా పైత్యం కొంత అన్న రీతిలో ఈ ఒడిశా శాస్త్రవేత్త కాంగ్రెస్ నెత్తిన పెద్ద కొరివే పెట్టారు.

మోదీ దక్షిణ భారతదేశంలో ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఒక ప్రకటన చేశారు పిట్రోడా. భారత దేశంలో దక్షిణాదివారు ఆఫ్రికన్ల మాదిరిగా ఉంటారని వ్యాఖ్యానించారు. ఆయన ఏ ప్రాంతాన్నీ వదలలేదు సుమా! ఓ అమెరికా పత్రికకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన, ఈశాన్య భారతంలో ప్రజలు చైనీయుల్లా ఉంటారు. పశ్చిమ భారత ప్రాంతం వారు అరబ్బుల మాదిరిగా ఉంటారు. ఉత్తరాది వారు శ్వేతజాతీయుల్లా ఉంటారు అంటూ ఈ టెలిఫోన్ సాంకేతిక నిపుణుడు మానవశాస్త్రవేత్త అవతారం ఎత్తాడు. దేశంలో బోలెడంత వైవిధ్యం ఉంది. మనది పెద్ద ప్రజాస్వామిక దేశం, గొప్ప స్వరాజ్య సమరం సాగింది ఇలాంటివన్నీ మాట్లాడాకా ఆయన ఇలా భారతీయులను చైనీయులుగా, ఆఫ్రికన్లుగా చూశారు. దీనితో నరేంద్ర మోదీ మండిపడ్డారు. చర్మం రంగును బట్టి ప్రతిభ ఉంటుందా అని తీవ్ర స్వరంతోనే ప్రశ్నించారు. దెబ్బకి తనకు ఉన్న ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ పదవికి పిట్రోడా రాజీనామా సమర్పించారు.

ఎన్ని చెప్పినా, బ్రిటిష్ వాళ్ల మీద పోరాడామని చెప్పుకునే కాంగ్రెస్ వారి విభజించి పాలించు విద్యను బాగా ఆకళింపు చేసుకుందనే అనుకోవాలి. నిన్ననేమో దక్షిణ భారతదేశం వేరు ఉత్తర భారతదేశం వేరు అనిపించింది. తన ద్రవిడ మిత్రుడు ఉదయనిధి అసలు సనాతన ధర్మాన్నే పెకలించివేయాలి అని ప్రకటించినా నోరెత్తలేదు. గోవా నుంచి పోటీ చేస్తున్న ఒక కాంగ్రెస్ అభ్యర్థి ఈ రాజ్యాంగం మా మీద

ఏకంగా సైనిక శాసనం విధిస్తే పోలా!

జైలు నుంచి పాలిస్తున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పేరు చెప్పగానే దేశం మొత్తం పరవశిస్తుందని కొందరు మూఢుల నమ్మకం కాబోలు. పైగా కోర్టులు కూడా కేజ్రీవాల్ పేరు చెప్పగానే, ఆయన కేసును విచారించడమే అదృష్టంగా భావిస్తారనుకునే న్యాయవాదులు కూడా ఈ దేశంలో ఉన్నారు. కారాగారం నుంచే ఢిల్లీని పాలించేందుకు కేజ్రీవాల్‌ను అనుమతించాలని కోరుతూ ఒక న్యాయవాది దాఖలు చేసిన ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని ఢిల్లీ హైకోర్టు చెత్తబుట్టలో పడేసింది. అంతేకాదు, ఇలాంటి పితలాటకం హైకోర్టు ముందుకు తెచ్చినందుకు లక్ష రూపాయలు జరిమానా కూడా విధించింది. మే 8వ తేదీన ఈ సంఘటన జరిగింది. కేజ్రీవాల్‌ను జైలు నుంచి పాలించడానికి అనుమతించాలని కోరిన ఆ న్యాయవాది పేరు శ్రీకాంత్ ప్రసాద్. అన్నట్టు కేజ్రీవాల్ అరెస్టును కూడా ఈయన సవాలు చేశారు. ఈ పిల్‌ను యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం కొట్టిపారేసింది. తన అరెస్టు అక్రమమని ఇప్పటికే కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో వాదిస్తున్నారు గుర్తు లేదా అని అక్షింతలు కూడా వేసింది.

శ్రీకాంత్‌ప్రసాద్ ప్లీడర్‌గారు ఇంకా చాలా విషయాలు కోరారు. ఢిల్లీలో రాష్ట్రపతి పాలన విధింపు, కేజ్రీవాల్ రాజీనామా అంటూ మీడియాలో ప్రముఖంగా వార్తలు ప్రకటించడం ఆపవలసిందిగా కోర్టు ఆదేశించాలని కూడా ఆశించారు. అసలు కేజ్రీవాల్ రాజీనామా చేయాలంటూ ఢిల్లీ బీజేపీ శాఖ అధ్యక్షుడు వీరేంద్ర సచిదేవ్ వత్తిడి తేకుండా కూడా ఆపాలని శ్రీకాంత్ కోరారు. ఏప్రిల్ 10న కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా సచిదేవ్ నిరసన ప్రదర్శన నిర్వహించినందుకు ఆయన మీద చర్యలు తీసుకోవాలని కూడా కోరారు. ఇన్ని విన్న తరువాత న్యాయమూర్తికి మండిపోదా మరి! అంతేనా, సైనిక శాసనం కూడా విధించమంటారా అని ప్రశ్నించారాయన. ఇలాంటి పిచ్చి పిచ్చి వ్యాజ్యాలు పట్టుకు రాకు. లక్ష రూపాయలు జరిమానా కట్టు అని ఆదేశించింది. ★

మాకు 15 సెకన్‌లు ఇవ్వండి చాలు!

పోలీసులు 15 నిమిషాలు పక్కకు తప్పుకుంటే తామేం చేయగలమో అసదుద్దీన్ ఒవైసీ తమ్ముడు అక్బరుద్దీన్ ఒవైసీ గతంలో ఒక బహిరంగ సభలో చెప్పిన సంగతి తెలసింది. ఇప్పుడు ఆ మాటకు సమాధానం వచ్చింది. కొంచెం ఆలస్యమైన మాట నిజమే అయినా, సరైన సమాధానమే వచ్చింది. హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొంపెల్ల మాధవీలత తరఫున ప్రచారం చేయడానికి వచ్చారు నవనీత్ రాణా. ఈమె మహారాష్ట్రలోని అమరావతి నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి.'ఒవైసి తమ్ముడి మాటకు ఇదే నా సమాధానం. వాళ్లు ఏం చేయగలరో చూపించడానికి 15 నిమిషాలు కావాలంటున్నారు. కానీ మేం 15 సెకన్లు తీసుకుంటే చాలు. దీనితో ఆ అన్నదమ్ములకి వాళ్లు ఎక్కడి నుంచి ఎక్కడికి వెళ్లాలో బాగా తెలుస్తుంది!' అన్నారు నవనీత్. ఎవరైనా ఒవైసీల మజ్లిస్ పార్టీకో, లేదా కాంగ్రెస్‌కో ఓటు వేస్తే అది నేరుగా పాకిస్తాన్‌కు చేరుతుంది అన్నారామె. తమ్ముడు అంతగా వదరినా ఆనాడు నోరు మెదపని అసదుద్దీన్‌కు ఇప్పుడు పెద్దగా నోరు పెగిలింది. మోదీజీ! నవనీత్ రాణాకు 15 సెకన్లు సమయం ఇవ్వండి! ఏం చేస్తారో మరి!' అంటూ ప్రకటన ఇచ్చారు. అలాంటి సరదా బాగానే ఉన్నట్టుంది ఒవైసీలకి! ★

రుద్దారు అని బాహాటంగా ప్రకటించినా పల్లెత్తు మాట అనలేదు. భారత దేశం ఐక్యంగా ఉంటే కాంగ్రెస్‌కు నిద్ర పట్టదు. సనాతన ధర్మం మాట వింటే దానికి అశాంతిగా ఉంటుంది. అయినా పిట్రోడా వ్యాఖ్యలతో కాంగ్రెస్‌కి ఏమీ సంబంధం లేదని ఆ పార్టీ అధికార ప్రతినిధి ముందు జాగ్రత్త చర్యగా ప్రకటన అయితే ఇచ్చారు.


శామ్ పిట్రోడా


అధీర్ రంజన్

పిట్రోడా వ్యాఖ్యతో వేడెక్కిన ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ నాయకుడు, లోక్‌సభలో ఆ పార్టీ నేత అధీర్ రంజన్ చౌధురి ఇంకాస్త మండించాడు. భారతదేశ భౌగోళిక వాతావరణాన్ని ఆయా ప్రాంతాలలో కొందరు మంగోలియన్ తరగతిలా కనిపిస్తారు. ఇంకొందరు నిగ్రెటా బాపతు ఉంటారు అన్నారు. ఎన్ అక్షరంతో మొదలయ్యే ఆ పేరును ఉపయోగించడం నిషిద్ధం. నిగ్రేటా అనే ఒక నల్లటి అనాకారి బాలిక తాను తెల్లగా అవడానికి సముద్ర జలాల్లో కడుక్కుంటూ ఉంటుంది. ఇంకొందరు తెల్లగా ఉంటారని కూడా గుర్తు చేశారు అధీర్. దీనికి పార్టీ ఏమంటుందో చూడాలి. అన్నట్టు కొద్దిరోజుల క్రితం ఇంకొక ప్రకటన కూడా ఇచ్చి వివాదంలో చిక్కుకున్నారు అధీర్. పశ్చిమ బెంగాల్‌లో మమతకు ఓటు వేసే కంటే బీజేపీకి ఓటేస్తే మంచిదని ఈయన అన్నారు. ఆయన బెంగాలీయే. ★

బాలక్‌రామ్ సేవలో ఆరిఫ్

కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ మేనెల 8వ తేదీన అయోధ్య బాలరాముడిని దర్శించుకున్నారు. సాష్టాంగదండ ప్రణామం చేశారు. కేరళ రాజ్‌భవన్ ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా తెలియ చేసింది. అందుకు సంబంధించిన వీడియోను కూడా విడుదల చేసింది. 'నేను జనవరిలోనే రెండు పర్యాయాలు అయోధ్యకు వచ్చాను. అప్పుడు ఎలాంటి అనుభూతి పొందానో ఇప్పుడూ అదే అనుభూతికి లోనైనానని ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ చెప్పారు. అయోధ్యకు నేను చాలాసార్లు వస్తాను.



ఇది కేవలం ఆనందం కలిగించే విషయం కాదు. అదొక గర్వకారణంగా అనిపించే అంశం. అయోధ్య వచ్చినా, శ్రీరాముడిని దర్శించినా అలా గర్వకారణంగా అనిపిస్తుంది అన్నారు అయోధ్యలో మీడియాతో మాట్లాడిన గవర్నర్. జైశ్రీరామ్ అంటూ ఆయన బాలక్‌రామ్‌కు సాష్టాంగ ప్రణామం చేస్తున్న సన్నివేశాలను కూడా ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మన పాఠశాల పుస్తకాలలో వేదాలకు సంబంధించిన విషయాలు ప్రవేశపెట్టాలని గత వారమే ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మన రాజ్యాంగ విలువలన్నింటికీ మూలాలు మన సంప్రదాయంలోనే ఉన్నాయని, కానీ ఇవన్నీ విదేశాల నుంచి వచ్చాయని మనం భావిస్తున్నామని కూడా ఆయన అన్నారు. మేము మిమ్మల్ని మార్చడానికి ప్రయత్నించడం లేదు. కానీ మేము నమ్ముతున్నట్టే నీవు కూడా బ్రహ్మను నమ్ముతున్నావని మాత్రం విశ్వసిస్తాం అని కూడా ఆయన చెప్పారు. విశ్వ సామరస్యానికి వేద విజ్ఞానం అన్న అంశం మీద అయోధ్యలో ఏర్పాటయిన ఒక గోష్ఠిని ప్రారంభించడానికి ఆరిఫ్ మహమ్మద్ ఖాన్ వచ్చారు. ★

రెండో భార్యకి లక్ష ఇస్తారట!

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కుటుంబంలో ఒక్కొక్క మహిళను ఎంపిక చేసి ఏడాదికి లక్ష వంతున ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. ఇది ఎన్నికల హామీ కూడా. దీని అమలు సంగతి తరువాత. ప్రచారమైతే జోరందుకుంది. పైగా అంతకంతకీ స్పష్టత కూడా వస్తోంది. మధ్యప్రదేశ్‌లోని రత్లాం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంతిలాల్ భూరియా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళకు లక్ష వంతున ఇస్తామని ఆయన ఒక సభలో చెప్పారు. లక్ష బ్యాంక్ అకౌంట్‌లో పడిపోతుందట. కానీ సభకు హాజరైన వారిలోనే చూశారో లేకపోతే, మొత్తం ప్రచారంలో చూశారో! తన ప్రకటన కొందరికి అసంతృప్తి కలిగించిన సంగతి ఆయన గమనించినట్టే ఉన్నారు. ఓటరు మహాశయా! అర్హులైన భార్యలు ఉంటే ఇద్దరికీ కూడా చెరో లక్ష ఇస్తామని భూరియా స్పష్టత ఇచ్చారు. మహాలక్ష్మి పేరుతో ఈ పథకాన్ని అధికారంలోకి వస్తే కాంగ్రెస్ అమలు చేస్తుందట. ఒక మహాలక్ష్మి లేదా ఇద్దరు మహాలక్ష్ములు కూడా ఈ పథకంతో లబ్ధి పొందవచ్చు. ఇందులో నెలకి రూ. 8,500 వంతున బ్యాంక్ ఖాతాలలో జమ చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఇది బీసీ, ఎస్‌సీ, ఎస్టీ వర్గాలకి చెందుతుందని అంటున్నారు భూరియా. వాళ్లందరికీ ఒక్కతే భార్య ఉంటుంది కదా! ఇద్దరు భార్యలున్న వారికి అని భరోసాగా భూరియా చెప్పారంటే అది ఎవరి కోసమో అర్థం చేసుకోవాలి! ★

జాతి వివక్ష చావలేదా?

రామస్వామి

వివేక్ రామస్వామి.. అమెరికాలో స్థిరపడిన భారతీయుడు. పోనీ భారతీయ సంతతికి చెందినవాడు. రిపబ్లికన్ పార్టీ నాయకుడు. ఈసారి అధ్యక్ష ఎన్నికలలో పోటీ చేద్దామనుకుని, పరిస్థితి అనుకూలించక మొన్న జనవరిలో ప్రచారం నిలిపివేశారు. నిజం చెప్పాలంటే అమెరికాలో ఇప్పటికీ చాలావరకు ప్రభావం చూపుతున్న జాతి వివక్ష ఉంది. ఆ సంగతి రామస్వామి ప్రచారంలో బయటపడింది. 'మిగిలిన అభ్యర్థుల అభిప్రాయాలతో కంటే, మీరు వ్యక్తం చేసిన అభిప్రాయాలతోనే నేను ఎక్కువ ఏకీభవించగలను. అయినా నేను మీకు ఓటు వేయలేదు. ఎందుకంటే మీలో భారతీయ వారసత్వం కనుక' అని తేల్చి చెప్పింది ఆన్ కోటర్ అనే రచయిత్రి. రామస్వామి గురించి ఇటీవల ఆమె మాట్లాడుతూ ట్రూత్ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు చెప్పిందామె. రామస్వామి తల్లిదండ్రులే ఏనాడో అమెరికా వలస వెళ్లిపోయారు. ఆన్ మాటలకు వారేమీ ఆవేశ పడలేదు. పైగా ఇంత నిర్భయంగా నిజం చెప్పినందుకు ధన్యవాదాలు అన్నారు. ★

కథ

ఆత్రంగా అప్పుడే పైనున్న నా గదిలోకి వెళ్లాను. బీరువా తెరవడానికి ప్రయత్నించాను. బీరువా తెరుచుకోవడం లేదు. మళ్లీ ప్రయత్నించాను. ఊహు! నావల్ల కావడం లేదు. ఒక్కరైనా ఈ గదిలోకి రాకపోతారా?అనుకుంటూ ఎదురు చూడ సాగాను. కానీ ఎవ్వరూ పైకి రావడం లేదు.

అసలు బీరువాను నేనేందుకు తెరవలేక పోతున్నాను? రాత్రి పడుకునే ముందు తాళం కూడా వేయలేదే? బీరువా మీద సర్వహక్కులూ నావేగా?

రోజూ చూసే గదే అయినా ఈ రోజెందుకో వింతగా, విచిత్రంగా అనిపిస్తోంది. కనిపిస్తోంది. మంచం మీద పక్క సరిగా లేదు

బారెడు పొద్దెక్కినా బెడ్ లైట్ ఇంకా వెలుగుతూనే ఉంది. ఉదయమే పనిమనిషి రంగమ్మ వచ్చి గది ఊడ్చిన దాఖలాలేమి లేవు. ప్రతిరోజూ కింద నుండి పైకి వచ్చి శుభోదయం చెప్పే కొడుకు ఉదయ్, కోడలు రమ ఇంకా వచ్చి పలకరించలేదు.

స్కూల్ బ్యాగ్‌తో వచ్చి, "బాయ్! బామ్మా!"అంటూ ఆప్యాయంగా పలకరించే మనవడు అభి కూడా రాలేదు.

ఈరోజు ఆదివారం కూడా కాదాయే? మరి ఈరోజు ఈ ఇంటికేమైంది? వీళ్లంతా ఎక్కడ? తనను ఒంటరిని చేసి, కారులో ఏ అప్పనపల్లి వెంకన్నబాబు గుడికో వెళ్లిపోయారా? కనీసం నాకు చెప్పాలని కూడా అనిపించలేదా? ఎన్నో ప్రశ్నలు. కానీ ఒక్క జవాబు కూడా లేదు. బీరువా తెరవలేక, ఏమి చేయాలో తెలియక ఒక్కసారిగా బాల్కనీ వద్దకు వెళ్లాను. కిందకు చూశాను. కింద చాలా మంది ఉన్నారు. వారిలో ఉదయ్, రమ, మా అక్క, అన్నయ్య, పిన్ని, బాబాయ్ ఇలా బంధువులు, ఇంకా స్నేహితులు, ఇరుగు పొరుగు వాళ్లు అంతా పోర్టికోలో కూర్చుని ఉన్నారు. ఇంత ప్రొద్దున్నే వీళ్లంతా ఎలా వచ్చారు? ఎందుకు వచ్చారు?

ఉదయ్ దీనంగా ఎటో చూస్తున్నాడు. రమ, ఉదయ్ పక్కనే కూర్చొంది.అప్పుడే లేచి "ఫ్రీజర్ బాక్స్" ముందు పెట్టిన దీపంలో నూనె పోసింది.ఆ బాక్స్‌లో నిర్జీవంగా పడుకుని ఉన్న వారి వంక పరిశీలనగా చూశాను. వెంటనే నవ్వొచ్చింది. 'ఆ పార్థివ దేహం నాదే కదూ? అలా పడుకున్నది నేనే కదూ?' అవును! ఇప్పుడు గుర్తొస్తోంది. తెల్లవారుజామునే లేచేసరికి గుండె బరువుగా ఉన్నట్లనిపించింది. ఛాతిలో విపరీతమైన నొప్పి. భరించలేని ఆ నొప్పితోనే మంచం పక్కనే ఒక్కసారిగా కుప్ప కూలిపోయాను. నేను మరణించాను. అవును.. నేనే మరణించాను. అందుకే అందరూ నా చుట్టూ విషణ్ణ వదనాలతో కూర్చొని ఉన్నారు. మౌనం పాటిస్తున్నారు.

"బామ్మ, లేవదా?మాట్లాడదా?"ఆరేళ్ల అభి తెలిసీ, తెలియకుండా వేసిన ప్రశ్నకు జవాబివ్వలేక ఉదయ్ వాడిని దగ్గరకు తీసుకుంటూ, తడిబారిన కళ్లను తుడుచుకున్నాడు.

"చెల్లీ! నా 'కంటే 'చిన్నదానివైనా, నా 'కంటే ముందే' వెళ్లిపోయావా?" అన్నయ్య ఫ్రీజర్ బాక్స్‌పై నున్న అద్దం లోంచి నన్ను చూస్తూ అంటున్నాడు.

"నిన్నే అన్నయ్యకు ఫోన్ చేద్దామనుకున్నాను. అంతలోనే 'రేపు చేద్దాంలే !'అని వాయిదా వేశాను. కానీ 'రేపు' అనేది ఇక నా జీవితంలో లేదుగా?మళ్లీ రాదుగా? అక్కతో కూడా మాట్లాడలేకపోయాను. ఇప్పుడు మాట్లాడగలనా? నన్ను నేను తిట్టుకున్నాను.!

"ఊరుకోరా!" అక్క ఏడుస్తూనే అన్నయ్యను ఓదారుస్తోంది.

రేపన్నది నీదికాదు

కె.వి.లక్ష్మణరావు



"నిద్ర మాత్రలు వేసుకుంటే గానీ నాకు నిద్ర రాదు. అటువంటిది ఆ బాక్స్‌లో నిశ్చింతగా నిద్ర పోతున్నాను. నిద్ర సుఖమెరుగదంటారు.అందుకే ఇది మామూలు సుఖనిద్ర కాదు.శాశ్వత నిద్ర.

అన్నయ్య తరువాత ఒక్కొక్కరూ వచ్చి ఫ్రీజర్ బాక్స్ ముందు నిలబడి, వారికి నాతో గల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ బాధ పడుతున్నారు. శ్రద్ధాంజలి ఘటిస్తున్నారు.

ఇంటి గేటు ముందు రంగమ్మ భర్త కొండయ్య నా ఫోటో ఉన్న శ్రద్ధాంజలి ప్లెక్సీని

వేలాడదీసాడు. కొండయ్యను చూడగానే నిన్న జరిగిన విషయం గుర్తుకొచ్చింది.

"అమ్మగోరూ! మీ చేతి ఆవకాయ శానా బావుంటాది. నాలుక సప్పబడి పోయింది. కొంచెం ఆవకాయ పెట్టండమ్మగారూ?" అంటూ ఆశగా అడిగాడు.

"ఆవకాయ జాడీ చిట్టటుక మీద ఉంది. తీయించడానికి బద్దకించాను. రేపు తీయించి పెడతాను లేరా!" అని రేపటికి వాయిదా వేశాను.

వాడు ఉస్సూరు మంటూ వెళ్లాడు.

"ఈరోజు వాడు నన్ను ఆవకాయ అడగలడా? నేను ఇవ్వగలనా?"

"రేపు అన్నది నాకు శూన్యం కదా?"

అదిగో అవర కర్మలు చేయించే బ్రహ్మ గారొచ్చారు.

ఆయన్ని చూసి అంతా లేచారు.

ఆయన వస్తూనే "చివరి చూపు చూడవలసిన వారంతా వచ్చేసినట్టేనా? కాలా తీతం కావస్తోంది. ఇక అంతిమయాత్రకు సిద్ధం కండి!" అంటూ తదుపరి కర్తవ్యాన్ని చెప్పడంతో అంతా సమాయత్తం అవుతున్నారు.

నా పార్థివ దేహాన్ని జాగ్రత్తగా బాక్స్ నుండి కిందకు దించారు. ఉదయ్ , బ్రహ్మగారు చెప్పి నట్టుగా దేహంపై బిందెలతో నీళ్లు పోస్తున్నాడు. "అమ్మా" అంటూ ఒకవైపు ఏడుస్తూనే!'.

వాడి పిలుపు వినగానే "ఉదయ్! నేను నీ పక్కనే ఉన్నాను రా!" అంటూ ఒకవైపు నేను అరుస్తున్నా వాడికి వినబడటం లేదు.

"ఉదయ్‌కు వాడికిష్ట దైవం అయిన సాయిబాబా ఉంగరం చేయించాను. రేపు ఇద్దాంలే !" అంటూ వాయిదా వేస్తూ వచ్చాను. ఈ రోజు నా చేత్తో ఇవ్వగలనా?" బాధేసింది.

"పాపం! ఈ రోజు సులోచన పుట్టినరోజు కూడా!" అన్నయ్య, అక్కతో అన్నాడు.

"ఆ! అవును! సులోచన అంటే నేనేగా. ఈరోజు నా పుట్టినరోజు. రాత్రిపూట బీరువాలో భద్రంగా దాచుకున్నాను నెమలి కంఠం రంగు చీర. ఆ చీర అంటే నాకు చాలా ఇష్టం.

పెళ్లైన కొత్తలో శ్రావణ మాసం వరలక్ష్మీ వ్రతానికి మా శ్రీవారు కొన్న చీర అదే.

ఆ చీర కట్టుకున్న రోజే ఉదయ్ నా కడుపున పడ్డాడని తెలిసింది. ఆ చీరతోనే ఈ ఇంటి గృహ ప్రవేశం చేశాను. ఆ చీర కడితే అంతా శుభమే.

కొన్నాళ్లకు ఆ చీర పాడైతే అదే రంగుతో రెండు చీరలు మావారు కొన్నారు. అందులో ఒకటి కట్టేశాను. ఈ రోజు రెండోది కట్టాలి. నిన్న ఆ చీరను నా ఒంటి మీద వేసుకుని అద్దం ముందు నిల్చొన్నాను.

ఒక్కసారి కట్టాలనిపించింది. 'కొన్ని గంటలు గడిస్తే నీ పుట్టినరోజు కదా? అంతవరకూ ఆగలేవా?' మనసులో అనుకున్నాను. అంతే! చీరను తిరిగి భద్రంగా బీరువాలో పెట్టాను. గంటలు ఆగాను. కానీ నాతో పాటు నా గుండె కూడా ఆగింది. ఆ చీర మీద భ్రాంతి పోక పైకి బీరువా దగ్గరకు వచ్చాను.

'నా పార్థివ దేహం మీద ఆ చీరను కప్పండి రా' అని అరుస్తున్నాను. నా అరుపులు ఎవరికీ వినిపించడం లేదు. పిలుస్తున్నాను. కానీ నేనెవ్వరికీ కనబడటం లేదు. నా ఆత్మ ఘోష ఎవ్వరికీ పట్టదా?

రంగమ్మ ఎన్నాళ్ల నుంచో "అమ్మగారూ! ఓ పాత చీరుంటే ఇయ్యండమ్మా.." అని అడుగుతోంది. "ఈరోజు శుక్రవారం... రేపు ఇస్తాలేవే" అంటూ రేపటికి వాయిదా వేశాను. ఈరోజు రంగమ్మ అడగనూలేదు. నేను ఇవ్వనూ లేను.

ఏడు కట్ల సవారీ మీద నన్ను పడుకోబెట్టారు.

"అమ్మా! చుట్టూ తిరిగే వాళ్లు తిరగండి. పార్థివ దేహాన్ని కైలాస రథంలోకి చేర్చాలి. సమయం అవుతోంది.!"

బ్రహ్మ గారి పిలుపునందుకుని కొడుకు, కోడలు, బంధువులు, స్నేహితులు, అందరూ నా చుట్టూ తిరిగేందుకు సన్నద్ధమవుతున్నారు. వాళ్లందరిలో కన్నీళ్లు సుళ్లు తిరుగుతున్నాయి.

అయితే ఎవ్వరూ నా ఆశ నెరవేర్చడం లేదు. నెమలి కంఠం రంగు చీర కప్పేందుకు ఎవ్వరూ ప్రయత్నించడం లేదు. నా భ్రాంతి తీరేదెలా?

అప్పుడే కుర్చీలోంచి ఎవరో ఒక వ్యక్తి అమాంతం లేచిన చప్పుడైతే ఠక్కున అటువైపు చూశాను.

ఆ వ్యక్తి మావారే కదా!. అయ్యో! అందరినీ పేరు పేరునా తలుచుకున్నాను. మిమ్మల్ని మరిచానా? అయినా మరచిపోయే వ్యక్తా మీరు? నేను మీలో సగం. మరో సగాన్ని వదలి వెళ్లిపోతున్నాను.

ఈ క్షణం నుండీ ఈయన ఎలా బ్రతుకుతారో?

కోడళ్లు చెబితేనే కొడుకులు చూసే రోజులివి. నోరు తెరిచి రెండోసారి కాఫీ అడగని మొహమాటం మీది. పరమేశ్వరా! మా వారికి ఏ కష్టం కలగకుండా చూడవయ్యా!" అంటూ వేడుకున్నాను.

''చుట్టూ తిరగవలసిన వాళ్లేవరైనా ఇంకా ఉన్నారా?" బ్రాహ్మ గారడుగుతున్నారు.

మావారు పైకి వెళ్లి గబగబా కిందకు వచ్చారు.

అందరూ ఆయన్ని గమనిస్తున్నారు. ఆయన చేతిలో నెమలి కంఠం రంగు చీర. ఆ చీరను అమాంతం నా పార్థివ దేహం పైన కప్పారు. రేపన్నది నాదైతే నేను కట్టాల్సిన చీర అది. నా పార్థివ దేహానికి చుట్టారు.

నాలో ఒకరకమైన ఉద్వేగం. ఇప్పుడు నేను ఏడుస్తున్నాను. అంతలోనే మావారి కేసి చూశాను.

ఆయన రెండు చేతులూ జోడిస్తూ,"కలిసి కష్టపడ్డాం! ఇన్నాళ్లూ! కలిసి సుఖాపడదాం! ఇకపై ఉన్నన్నాళ్లు!" అనుకున్నాను సులోచనా! కానీ నన్ను ఒంటరిని చేసి...వె.. ళ్లి... పో...? ఇక మాట్లాడలేక గొంతుపూడుకు పోవడంతో అలా చూస్తూనే ఉండిపోయారు.

ఆయన్ని అలా చూడగానే ఏమై పోతారోనని కంగారు మొదలైంది.

"ఊరుకో !బావా!"అంటూ అన్నయ్య ఆయన్ని పక్కకు తీసుకువచ్చి కూర్చో బెట్టారు.

పాడెను కైలాసరథంలోకి చేర్చారు. రథం కదిలింది.

కోరికలు తీరనప్పుడు అవి భ్రాంతిగా మారతాయి. ఇప్పుడు నా భ్రాంతి తీరింది. నెమలి కంఠం రంగు చీరతో వెళ్లాను.

ఇంకా ఇక్కడే ఉన్నానే?" నాలో నాకే సందేహం.

అప్పుడు అర్థమైంది. నా భ్రాంతి ఇప్పుడు మా వారి మీదే నని. శిలా విగ్రహంలా కదలకుండా కూర్చుండి పోయిన ఆయన వద్దకు వెళ్లాను.

''ఏమండీ! నన్ను మన్నించండి. మిమ్మల్ని ఒంటరిని చేసినందుకు!"వేడుకుంటున్నాను. కానీ నా

"రమా! రాత్రి పడుకోబోయే ముందు 'ఏమండీ! ఈ సెల్ చేతిలో ఉన్న ప్రతీ మనిషీ తోటి వ్యక్తితో మాట్లాడటం తగ్గించేశారు. మీరు కూడా అంతే నా?. రేపు నా పుట్టినరోజు. మనసారా మాట్లాడండి!' అని మీ అత్తగారు నా చేతిలో ఉన్న సెల్ ను లాక్కుంది. నాకు కోపం ఎక్కువైంది. ఆ సెల్ ను తీసుకుంటూ "మనమేమైనా కొత్తగా పెళ్లైన వాళ్లమా? నోరు మూసుకుని పడుకో!" మంటూ గట్టిగా కసిరాను. అదే సులోచనతోనే మాట్లాడిన చివరి మాట.

ఆవేదన అరణ్యరోదనే అయింది. ఆయనకు నేను వినబడను, కనబడను కనుక.

కళ్లు తిరిగి పడిపోతారేమోనని భయం వేసింది. ఎవరైనా ఆయన్ని పట్టించుకోవాలి. ఇప్పటి వరకూ ఇక్కడే ఉన్న మగవాళ్లందరూ శ్మశానానికి వెళ్లారు. భగవంతుడా! ఆయన్ని కనిపెట్టుకో నాయనా!" మళ్లీ వేడుకున్నాను.

అప్పుడే రమ ''మామయ్య గారూ, కాఫీ తాగండి!" అంటూ కప్పు ఆయన చేతిలో పెడుతూ ఇలా అంది.

"మామయ్య గారూ! మీరు రోజూ ఉదయం పూట రెండుసార్లు కాఫీ తాగుతారని నాకు తెలుసు. కానీ ఉదయం నుండీ బాధలో ఉండిపోయి ఒక్కసారి కూడా తీసుకోలేదు. నీరసంగా ఉన్నారు. కాఫీ, తాగండి. అత్తయ్య లేని లోటు తీర్చ లేనిది. కాదనను. కానీ మీకు ఏ లోటు రానివ్వకుండా చూసుకునే బాధ్యత మాది". ఆ మాటలు వినగానే రమ గొప్ప మనసు అర్థమైంది.

"రమా! చిన్నదానివే అయినా, నీకు చేతులెత్తి నమస్కరిస్తున్నా!" అంటూ చేతులు జోడించాను.

ఆయన కాఫీ కప్పు అందుకున్నారు. ఒక్క సారిగా పైకి చూసి తిరిగి రమ వైపు చూస్తూ,

"రమా! రాత్రి పడుకోబోయే ముందు 'ఏమండీ! ఈ సెల్ చేతిలో ఉన్న ప్రతీ మనిషీ తోటి వ్యక్తితో మాట్లాడటం తగ్గించేశారు. మీరు కూడా అంతే నా?. రేపు నా పుట్టినరోజు. మనసారా మాట్లాడండి!' అని మీ అత్తగారు నా చేతిలో ఉన్న సెల్ ను లాక్కుంది. నాకు కోపం ఎక్కువైంది. ఆ సెల్ ను తీసుకుంటూ "మనమేమైనా కొత్తగా పెళ్లైన వాళ్లమా? నోరు మూసుకుని పడుకో!" మంటూ గట్టిగా కసిరాను. అదే సులోచనతోనే మాట్లాడిన చివరి మాట. నా అరుపుతో భయపడింది. అప్పుడు 'మాట్లాడలేదు'. ఇప్పుడు 'మాట్లాడటానికి అది బతికిలేదు. నా కోపానికి ఫలితం. ఒంటరిగా బ్రతకమని శాపం పెట్టి వెళ్లిపోయింది. ఇప్పటికైనా మనుషులు మారాలి.

'దూరం'గా ఉన్న వ్యక్తితో మాట్లాడేందుకు వాడే ఫోన్‌ను మూడో చేయిగా చేసుకున్నాం.' దగ్గరి 'మనుషులతో మాట్లాడటం మరచిపోయాం. నన్ను సులోచనకు దూరం చేసిన సెల్ నాకు వద్దమ్మా!' అంటూ సెల్‌ను రమ చేతిలో పెట్టారు.

అంతే కాదు రమా! ఎన్నోసార్లు నాతో "ఏమండీ! విజయవాడ నుంచి కాశీకి విమానాలు వేశారుటండీ!. విమానంలో కాశీ తీసుకెళ్లండి" అని రోజూ అడిగేది. నేను తన మాటల్ని వినిపించీ వినిపించు కోనట్టుగా చూస్తూ "రేపు అలోచిద్దాం లే !" అంటూ వాయిదా వేస్తూ వచ్చాను. ఇప్పుడు సులోచనకు బదులు తన అస్థికలను తీసుకెళ్లాలి. రేపన్నది మనది కాదు అని తెలియక మనం రేపు చేసేస్తామంటూ పనులను వాయిదా వేస్తూ వచ్చేస్తాం. భవిష్యత్‌ను చాలా తేలికగా చేతిలోకి తీసుకుంటాం. అది భ్రమ అని తెలిసినా ఆలోచించం. కానీ రేపన్నది మన చేతుల్లో లేదని తెలుసుకో(లే)ము.

ఆయన మాటలు అక్షర సత్యాలు. "నిజమేనండీ! రేపన్నది ఒట్టి పిచ్చి!" ఏడుస్తూ అనుకున్నాను. ఆయన ఆకాశం కేసి చూస్తున్నారు.

"సులోచనా! నిన్నటి వరకూ నీవు నిజం. ఈ రోజు నుండీ జ్ఞాపకం!" అంటూ కళ్లు తుడుచు కున్నారు.

రమ మళ్లీ "ఊరుకోండి !మామయ్య గారూ!" అంటూ ఓదారుస్తోంది.

''జాగ్రత్తగా ఉండండి. ఆరోగ్యం బాగా చూసుకోండి." ఆయనకు నా మాటలు వినబడవని తెలిసినా భ్రాంతి తీరక ఆయన వద్దకు వెళ్లి అన్నాను.

ఆయన కళ్లు వర్షిస్తున్నాయి. ఏడుపు ద్వారానైనా సగం బాధ తగ్గుతుందనుకున్నాను. ఇక అక్కడ ఉండలేక, ఉండకూడదు కనుక దక్షిణ దిశ వైపుగా అడుగులు వేశాను.

వచ్చేవారం కథ..
తనదాకా వస్తే
కె.వి. సుమలత

ఇవాళ సినిమా థియేటర్ దగ్గరకు గంట ముందు వెళ్లి టిక్కెట్ కౌంటర్ దగ్గర క్యూలో నిలబడాల్సిన అవసరం లేదు. హ్యాపీగా మనం చూడాలనుకుంటున్న సినిమాను, చూడాలనుకుంటున్న థియేటర్‌లో, చూడాలను కున్న సీట్‌లో కూర్చుని చూడొచ్చు. అందుకోసం ముందస్తుగా టిక్కెట్లను ఆన్ లైన్‌లో బుక్ చేసుకోవచ్చు. 'డబ్బులు కాస్తంత ఎక్కువ ఖర్చు అయితే అయ్యాయి. ఈ సౌలభ్యం ఎంత బాగుందో' అని నిన్నటి వరకూ అంతా అనుకున్నారు. కానీ ఇవాళ సీన్ మారిపోయింది. ఇలా ఆన్ లైన్‌లో టిక్కెట్ కొనుక్కుని థియేటర్‌కు వెళ్లిన తర్వాత కూడా మీరు సినిమాను చూసే ఛాన్స్ ఉండకపోవచ్చు! తగినంతమంది ప్రేక్షకులు లేకపోవడం వల్ల చివరి నిమిషంలో థియేటర్ యాజమాన్యం షోను రద్దు చేయవచ్చు!! ఇవాళ థియేటర్‌లో సినిమా ప్రదర్శన.. వాన రాకడ.. ప్రాణం పోకడ అన్న చందాన మారిపోయింది.

సినిమా ప్రదర్శన రద్దు చేయడమైనది!

కరోనా దెబ్బకు సినిమా రంగం విలవిల లాడింది. షూటింగ్స్ బంద్ కావడంతో తగినన్ని సినిమాలు ప్రదర్శనకు లేకపోవడంతో థియేటర్ల యాజమాన్యం ఆ సమయంలో స్వచ్ఛందంగా థియేటర్లను మూసేశారు. ఆ తర్వాత కరోనా వ్యాప్తికి థియేటర్లు సైతం కారణం అవుతాయని ప్రభుత్వం హెచ్చరించడంతో ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కొన్ని నెలల పాటు పూర్తి స్థాయిలో క్లోజ్ చేశారు. అయితే కరోనా ఫస్ట్ వేవ్, సెకండ్ వేవ్ తర్వాత కొంతమంది ఎగ్జిబిటర్స్ నిర్మాతల కోరిక మేరకు చొరవ చూపి, తగినన్ని జాగ్రత్తలు తీసుకుని చిత్రాలను ప్రదర్శించడం మొదలెట్టారు. అప్పటికే ఇళ్లలో నెలల తరబడి ఉండి విసిగి వేసారిన ప్రజలు తెగించి థియేటర్లకు రావడంతో మళ్లీ అవి కాస్తంత కళకళలాడాయి. కరోనా టైమ్‌లో ఓటీటీ ద్వారా పర భాషా చిత్రాలను చూడటానికి అలవాటు పడిన జనాల అభిరుచిలో మార్పు రావడం మొదలైంది. ఫుల్ మీల్స్ లాంటి ఫ్యామిలీ ఎంటర్ టైన్ మెంట్ మూవీస్ నుండి కాన్సెప్ట్ ఓరియెంటెండ్ సినిమాలు చూడటానికి అలవాటు పడటం జరిగింది. దాంతో దర్శక నిర్మాతలు సైతం అలాంటి సినిమాలే తీయడం మొదలు పెట్టారు. అందువల్ల కేవలం ఒక వర్గం ప్రేక్షకులు మాత్రమే అలాంటి చిత్రాలను ఆదరించారు. ఆ విధానం కారణంగా మల్టీప్లెక్స్ థియేటర్లకే కాదు... సింగిల్ థియేటర్లకు కలెక్షన్స్ పడిపోయాయి.

పండగ సీజన్‌లో అగ్ర కథానాయకుల చిత్రాలు విడుదలైనప్పుడు తిరిగి థియేటర్లలో సందడి వాతావరణం నెలకొంటోంది. అయితే... అలాంటి చిత్రాల కథలు, కథనాలలో కొత్తదనం ఉండటం లేదు. దాంతో ఆ తరహా చిత్రాలు సైతం భారీ ఓపెనింగ్స్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఈ యేడాది గమనించినట్లయితే, సినిమాలు బాగున్నాయనే టాక్ వచ్చినా... థియేటర్లకు వచ్చి జనాలు చూసింది చాలా తక్కువ. గతంతో వేసవి కాలం రాగానే స్కూల్స్, కాలేజీలు సెలవలు ఇచ్చే వారు కాబట్టి... ఇంటిల్లిపాది థియేటర్‌కు వెళ్లి సినిమాలు చూసే వారు. అలానే బయట ఎండలకు భయపడి కూడా ఎంతోమంది సినిమా ఏవరేజ్ గా ఉన్నా... మూడు గంటల పాటు ఏసీ థియేటర్లో టైమ్ పాస్ చేయొవచ్చుగదా అనుకునే వారు. ఈసారి వేసవి సీజన్ లో సినిమాలను నాలుగు అంశాలు దెబ్బకొట్టాయి. ఎండలు మండిపోతుండటం ఒకటైతే, ఎన్నికలు ఇదే సీజన్ లో జరగడం మరొకటి. ఇక ఇదే టైమ్‌లో ఐపీఎల్ క్రికెట్ మ్యాచెస్ మొదలయ్యాయి. అలానే ఈ మధ్య కాలంలో టిక్కెట్ రేట్లూ, థియేటర్‌లో తినుబండారాల ధరలు పెంచేశారు. దాంతో పెద్దలు ఎండలకు భయపడి, మధ్య వయస్కుల వారు రాజకీయ ముచ్చట్లలో పడిపోయి, యువత ఐపీఎల్ మ్యాచ్‌ల కారణంగా, మధ్యతరగతి వారు అధిక టిక్కెట్ రేట్ల వల్ల థియేటర్లకు దూరమై పోయారు. దాంతో సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా ఎవ్వరూ థియేటర్ల వైపు దృష్టి సారించడం లేదు.

ఎవరైనా సినిమా చూద్దామని ఆన్ లైన్‌లో టిక్కెట్లు బుక్ చేసుకున్నా... థియేటర్‌కు వెళ్లిన తర్వాత కూడా షోస్ రద్దు చేస్తున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయి. గత కొన్ని వారాలుగా చిన్న సినిమాలు తప్పితే పెద్ద చిత్రాలు విడుదల కాలేదు. దాంతో ఒకటి రెండు ఆటలు ప్రదర్శించి, తగినంత మంది ప్రేక్షకులు లేని కారణంగా ఇతర షోస్‌ను రద్దు చేస్తున్నారు. కొన్ని మల్టీప్లెక్స్ థియేటర్లు అయితే... మాల్‌లో ఉన్న ఐదారు థియేటర్లలో ఒకటి రెండింటిని మాత్రమే రన్ చేస్తున్నాయి. సింగిల్ థియేటర్లదీ అదే పరిస్థితి.

థియేటర్లలో షో రద్దు చేయడానికి ప్రధాన కారణం తగినంత మంది ప్రేక్షకులు లేకపోవడమే. అయితే ప్రేక్షకులు థియేటర్ దగ్గరకు రాకపోవడానికి మాత్రం బోలెడన్ని కారణాలు ఉన్నట్టు తెలుస్తోంది. అందరూ అనుకుంటున్నట్టుగా వేసవి కాలం, ఎన్నికల సీజన్, ఐపీఎల్ మ్యాచ్‌లు మాత్రమే ఇందుకు కారణం కాదు! సగటు సినిమా ప్రేక్షకుడిని మెప్పించే చిత్రాలను దర్శకులు తెరకెక్కించకపోవడమే అసలు లోపం అని తెలుస్తోంది. జి7 మల్టీప్లెక్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్ దేశాయ్ ఈ విషయాన్ని స్పష్టం చేశారు. నిజంగా దర్శకులు మనసు పెట్టి... చక్కని చిత్రాలను తెరకెక్కించి ఉంటే... ఈ ప్రతికూల పరిస్థితుల్లో సైతం సినిమా థియేటర్లు జనాలతో కళకళలాడేవని ఆయన తెలిపారు. ఇదే సమయంలో దేశాయ్ చేసిన మరో వ్యాఖ్య కూడా ఆసక్తికరంగా ఉంది. గతంలో సౌతిండియన్ మూవీస్‌ను హిందీలో రీమేక్ చేసే వారు. ఇప్పుడు ఆ ట్రెండ్ సన్నగిల్లింది. దాంతో ఉత్తరాది సినిమాలను చూడటానికి అక్కడి వారు సైతం పెద్దంత ఆసక్తి చూపడం లేదట. సో... కర్ణుడి చావుకు కారణాలు అనేకం అన్నట్టుగా ఇవాళ మరోసారి థియేటర్లు మూసివేయడానికి కూడా అనేక కారణాలు ఉన్నాయి. ప్రస్తుతం మంచి సినిమాలు రాని కారణంగా తాత్కాలికంగా థియేటర్లను మూసివేస్తున్న ఎగ్జిబిటర్స్.... పరిస్థితి ఇంకొంత కాలం ఇలానే సాగితే... పూర్తి స్థాయిలో వాటిని మూసేసినా ఆశ్చర్య పోనక్కర్లేదు.

ఇటీవల హిందీలో వచ్చిన 'మైదాన్, చోటే మియా బడే మియా' చిత్రాలు టాక్ తో సంబంధం లేకుండా పరాజయం పాలయ్యాయి. అలానే ఈ వారం తెలుగులో విడుదలైన ఆరేడు సినిమాలదీ అదే పరిస్థితి! చూడబోతుంటే జూన్ 27న వచ్చే 'కల్కి 2898 ఎ.డి' వరకూ థియేటర్లు వెలవెల బోవడం ఖాయంగా కనిపిస్తోంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

భారత పిల్లగ్రాండ్ మాస్టర్ గుకేశ్ చరిత్ర సృష్టించాడు. 17 ఏళ్ల వయసులో ప్రపంచ క్యాండిడేట్స్ చదరంగ టైటిల్ సాధించడం ద్వారా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. ఐదుసార్లు విశ్వవిజేత విశ్వనాథన్ ఆనంద్‌కు తానే తగిన వారసుడనని చాటుకొన్నాడు.

భారత చదరంగ యువరాజు

పదిహేడేళ్ల వయసులో.. తనకంటే రెట్టింపు పైగా వయసు, అపార అనుభవం ఉన్న అమెరికా, రష్యా, ఫ్రాన్స్, అజర్ బైజాన్ గ్రాండ్మాస్టర్లను ఎదుర్కొని ప్రపంచ క్యాండిడేట్స్ టైటిల్ సాధించడం అంటే మాటలా మరి! అలాంటి అరుదైన ఘనతను భారత కుర్రాడు దొమ్మరాజు గుకేశ్ సాధించాడు.

ప్రపంచ రికార్డుతో టైటిల్....

కెనడాలోని టొరాంటో వేదికగా గత రెండు వారాలుగా..14 రౌండ్లుగా.. ప్రపంచ మేటి ఎనిమిది మంది గ్రాండ్ మాస్టర్ల నడుమ జరిగిన 2024- ప్రపంచ క్యాండిడేట్స్ చదరంగ సమరంలో గుకేశ్ సరికొత్త ప్రపంచ రికార్డు నెలకొల్పాడు. అత్యంత చిన్నవయసులో ప్రపంచ క్యాండిడేట్స్ టోర్నీ విజేతగా నిలిచిన గ్రాండ్ మాస్టర్ గా చరిత్ర సృష్టించాడు.

అమెరికన్ గ్రాండ్ మాస్టర్ల జోడీ ఫేబియన్ కరూనా, హికారు నకామురా, రష్యన్ సూపర్ గ్రాండ్ మాస్టర్ ఇయాన్ నెపోమినిచ్, ఫ్రెంచ్ గ్రాండ్ మాస్టర్ అలీరెజా ఫిరోజా, అజర్ బైజాన్ గ్రాండ్ మాస్టర్ అబ్సోవ్‌లతో పాటు భారతజోడీ విదిత్ సంతోశ్ గుజరాతీ, ప్రజ్ఞానంద్‌లతో తలపడిన గుకేశ్ వయసుకు మించిన పరిణతి ప్రదర్శించాడు. ఎత్తుల సమరంలో ప్రత్యర్థులను చిత్తు చేస్తూ అసలు సిసలు విజేత తానేనని చాటుకొన్నాడు.

14వ రౌండ్ డ్రాతో విజేతగా...

కీలక 13వ రౌండ్‌లో విజయం సాధించడంతోనే గుకేశ్ 8.5 పాయింట్లతో టేబుల్ టాపర్‌గా నిలిచాడు. కీలక ఆఖరి, 14వ రౌండ్ గేమ్‌లో హికారు నకామురాను నిలువరించడం ద్వారా గుకేశ్ విజేతగా అవతరించాడు. మొత్తం 14 రౌండ్లలో 9 పాయింట్లు సాధించడం ద్వారా చాలెంజర్ టైటిల్ అందుకొన్నాడు. 2025 ప్రపంచ చదరంగ టైటిల్ కోసం జరిగే పోరులో ప్రస్తుత చాంపియన్ డింగ్ లీరెన్ తో తలపడటానికి గుకేశ్ అర్హత సంపాదించాడు.

క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

2014లో ఆనంద్- 2024లో గుకేశ్..

ఐదుసార్లు ప్రపంచ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ 2014లో ప్రపంచ క్యాండిడేట్స్ చెస్ టైటిల్ నెగ్గిన పదేళ్ల తరువాత గుకేశ్ అదే ఘనతను సాధించగలిగాడు. టాప్ సీడ్ ఫేబియానో కరూనా-రష్యన్ గ్రాండ్ మాస్టర్ ఇయాన్ నెపోమినిచ్‌ల ఆఖరి రౌండ్ గేమ్ డ్రాగా ముగియడం, నకామురాతో పోరును గుకేశ్ డ్రాగా ముగించడంతోనే ఫలితం తేలిపోయింది.

పన్నెండేళ్ల చిరుప్రాయంలోనే గ్రాండ్ మాస్టర్ హోదా సాధించిన చెన్నై చిన్నోడు గుకేశ్ ప్రపంచ క్యాండిడేట్స్ టైటిల్ నెగ్గడం ద్వారా ప్రపంచ రికార్డుతో సరికొత్త చరిత్ర సృష్టించడంతో పాటు.. 2025 ప్రపంచ చెస్ టైటిల్ గెలుచుకొనే అవకాశాన్ని సంపాదించాడు.

ఆనంద్ 36 ఏళ్ల ఆధిపత్యానికి గుకేశ్ చెక్!

భారత చదరంగ చరిత్రలో గత నాలుగు దశాబ్దాలుగా తిరుగులేని రారాజుగా వెలిగిన సూపర్ గ్రాండ్ మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్‌కు బుల్లి గ్రాండ్ మాస్టర్ గుకేశ్ చెక్ చెప్పాడు. గత మూడున్నర దశాబ్దాల కాలంగా భారత టాప్ ర్యాంక్ ప్లేయర్ గా ఉంటూ వచ్చిన 53 ఏళ్ల విశ్వనాథన్ ఆనంద్‌కు తమిళనాడుకే చెందిన 17 ఏళ్ల యువ గ్రాండ్ మాస్టర్ గుకేశ్ చెక్ చెప్పాడు. ఆనంద్ నంబర్ వన్ ర్యాంక్ ను చేజిక్కించుకొన్నాడు.

బాలమేధావి గుకేశ్...

ఇంత చిన్నవయసులోనే చదరంగ క్రీడను కాచి వడపోసిన గ్రాండ్ మాస్టర్ గుకేశ్ గత ఏడాదికాలంగా పలు అంతర్జాతీయ పోటీలలో పాల్గొంటూ, నిలకడగా రాణిస్తూ, సంచలన విజయాలతో గణనీయంగా తన రేటింగ్ పాయింట్లు పెంచుకోగలిగాడు.

భారత్ వేదికగా జరిగిన చెస్ ఒలింపియాడ్ వ్యక్తిగత విభాగంలో 11 పాయింట్లకు 9 పాయింట్లు సాధించడం ద్వారా బంగారు పతకం అందుకొన్నాడు. అజర్ బైజాన్ రాజధాని బకూ వేదికగా ముగిసిన 2023 ప్రపంచకప్ టోర్నీలో క్వార్టర్ ఫైనల్స్ చేరిన గుకేశ్...క్యాండిడేట్స్ చెస్ టోర్నీ విజేతగా నిలువగలిగాడు. తాత్కాలికంగా 2750 ఎలో రేటింగ్ పాయింట్లు సాధించిన అత్యంత పిన్నవయస్కుడైన చదరంగ క్రీడాకారుడిగా ప్రపంచ రికార్డు నెలకొల్పాడు.

గుకేశ్‌కు కార్ల్ సన్ హ్యాట్సాఫ్!

ఐదుసార్లు విశ్వవిజేత, ప్రస్తుత ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్ ప్లేయర్ మాగ్నస్ కార్ల్ సన్ భారత పిల్లగ్రాండ్ మాస్టర్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు క్లాసికల్ తరహాలో ఆడటంలో గుకేశ్‌ను మించిన ఆటగాడు ప్రస్తుత తరంలో తనకు మరెవ్వరూ కనిపించలేదని, తాను గ్రాండ్ మాస్టర్ గుకేశ్‌ను అత్యంత ప్రమాదకరమైన ప్రత్యర్థిగా పరిగణిస్తున్నట్లు ప్రకటించాడు. చదరంగ క్రీడను గ్రాండ్ మాస్టర్ గుకేశ్ కేవలం పదిహేడేళ్లకే సంపూర్ణంగా చదివేశాడని, ఈ కుర్రాడితో ఆడాలంటే 30 పైగా ఎత్తుల ముందు ఆలోచించక తప్పదంటూ కొనియాడాడు.

ప్రపంచ చెస్‌ను రానున్న రోజుల్లో భారత కుర్రజోడీ గుకేశ్, ప్రజ్ఞానంద్ ఏలటం ఖాయమంటూ కితాబిచ్చాడు. టీనేజ్ సంచలనాలుగా పేరుపొందిన గుకేశ్, ప్రజ్ఞానంద్ ఇద్దరూ తమిళనాడులోని చెన్నైకి చెందినవారే కావడం మరో విశేషం. గుకేశ్ సాధించిన ఈ అపురూప విజయం చూసి భారత చదరంగ అభిమానులు మురిసిపోతున్నారు. సందేశాలతో ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. వచ్చే ఏడాది జరిగే ప్రపంచ చదరంగ టైటిల్ పోరులో చైనా సూపర్ గ్రాండ్ మాస్టర్ డింగ్ లిరెన్‌కు సైతం భారత చదరంగ యువరాజు గుకేశ్ చెక్ చెప్పి విశ్వవిజేతగా నిలవాలని కోరుకొందాం.! ★

పెళ్లికి సిద్ధం



రాహుల్ గాంధీయే కాదు, ఆయన తండ్రి రాజీవ్‌గాంధీని కూడా చిన్నతనం ఎరిగినది రాయబరేలీ లోక్‌సభ స్థానం. అది గాంధీ–నెహ్రూ అడ్డా కదా! రాహుల్ గాంధీని చిన్నతనం నుంచి చూస్తోంది పాపం. ఆయన మొదటి నుంచి అమేఠీ నుంచి పోటీ చేస్తున్నా, రాయబరేలీ ఓటు కూడా వారి కుటుంబ సొత్తే. అందుకే ఆ నియోజకవర్గంతో అవినాభావ సంబంధం ఉందని ఆయన చెప్పుకున్నారు. అంతేనా! నాకు రాయబరేలీ అంటే మమకారం. మోదీకి ఆదానీ, అంబానీ అంటే ఆపేక్ష అని పోలిక కూడా తెచ్చారు. చిన్నప్పటి నుంచి అదే మాట తీరు. ఒకదానితో ఒకదానికి పొంతనే ఉండదు. కేరళ కమ్యూనిస్టు వయోవృద్ధుడు అచ్యుతానందన్ ఆ మధ్య వర్ణించినట్టు రాహుల్ అమూల్ బేబీలా ఉన్నప్పటి నుంచి రాయబరేలీకి తెలుసు. మరి ఇప్పుడో! గెడ్డం పెరిగింది. పైగా ఆ గెడ్డంలో ఫలిత కేశాలదే ఆధిక్యం కూడా. తలకట్టును కూడా మంచి రంగుతో సింగారిస్తున్న సూచనలు కూడా కనిపిస్తాయి. అయినా ఇవన్నీ ఎందుకు? ఆయన వ్యక్తిగత అభిరుచులు కదా అనొచ్చు. కానీ వాటిని ఒక క్షణం పక్కన పెట్టండి.

రాయబరేలీ నుంచి నామినేషన్ వేసిన తరువాత మే 13వ తేదీన రాహుల్ అక్కడ పెద్ద సభ నిర్వహించారు. తను మాట్లాడేదేదో రికార్డు వేసేశారు. అంతా అయిన తరువాత నన్ను ఏమైనా ప్రశ్నించదలుచుకున్నారా? అని ఒక ప్రశ్న వేశారు, యువరాజు. గాంధీ నెహ్రూ కుటుంబీకుడు 'అలా' మిగిలిపోవడం తట్టుకోలేని ఒక స్థానిక యువకుడు, 'అయ్యా తమరు వివాహం ఎప్పుడు చేసుకుంటారు?' అని అడిగాడు. రాహుల్‌లో ముఖం మీద నును సిగ్గు. అన్నయ్య సిగ్గు తెరలను ఛేదిస్తూ అక్కడే ఉన్న ప్రియాంక చెల్లెమ్మ, 'అదే అన్నయ్యా! నువ్వు పెళ్లెప్పుడు చేసుకుంటావు అంటున్నాడు' అని మైకు ఇచ్చింది.

ఇన్నాళ్లూ తమరు పప్పన్నం ఎప్పుడు పెడతారు అని ఎవరు అడిగినా, అబ్బే అలాంటి ఆలోచన రావడమే లేదు అనో, చూద్దాం అనో, అమ్మ ఎవరినైనా చూస్తే ఓకే అనో సమాధానాలు ఇచ్చే వారు రాహుల్. ఇప్పుడు బాధ్యత తెలిసినట్టుంది, కొద్దిగా. లేలేత సిగ్గు పొర కమ్ముతుండగా సమాధానం ఇచ్చారు రాహుల్. 'ఇక త్వరలో చేసుకోక తప్పటనట్టే ఉంది!' అని.

రాహుల్ వయసు 54 ఏళ్లు. మోదీ గారు ఒకపక్క యువరాజు వయసు కంటే తక్కువ ఓట్లు వసాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఒక ప్రముఖ చలోక్తిని గుర్తు చేసుకోవచ్చు. ఇది రాహుల్ గాంధీ విన్నా సంతోషించవచ్చు. ఆయన చెల్లెలు వింటే ఇంకా ఆనందిస్తారు.

ఒకాయన బ్రహ్మ గారి కోసం ఘోర తపస్సు చేశాడు. బ్రహ్మగారు యథాప్రకారం ఆ భక్తుడి ఘోర తపస్సుకు మెచ్చి, ప్రత్యక్షమయ్యాడు.

వరం కోరుకో అన్నాడు. ఆ తపస్వి వరం విని అదిరిపడ్డాడు బ్రహ్మయ్య.

ఆ భక్తుడు హిరణ్యకశిపుడిలా ఇంటా బయటా కూడా చావు ఎదురు కాకూడదన్న వరం కోరలేదు. భస్మాసురుడిలా ఎవరి నెత్తిన తాను చేయి పెట్టినా వాడు భస్మమైపోయే స్థాయి వరం కోరలేదు. మరెందుకు బ్రహ్మకు కలవరపాటు?

భక్తుడు తనకు పెళ్లి కావాలని కోరాడు.

భక్తుడిని ఎగాదిగా చూస్తూ అడిగాడు బ్రహ్మ.

'భలే చిక్కు తెచ్చి పెట్టేశావ్! ఇప్పుడు నీ వయసు 55 ఏళ్లు. నీ కోసం 50 ఏళ్ల పెళ్లికూతురిని ఎక్కడ వెతికి తేను? ఉంటారా చెప్పు!' అన్నాడు బ్రహ్మ. ఆయన వరం ఇస్తే వెనక్కి తీసుకోడు, తెలుసు కదా! బ్రహ్మదేవుడి కలవరపాటును చూడలేక అందుకు పరిష్కారం భక్తుడే చెప్పాడు.

'పాతికేళ్ల వాళ్లు ఇద్దరైనా ఫరవాలేదు, సర్దుకుంటాను!' అన్నాడు.

అయితే రాహుల్ గాంధీకి ఇలాంటి సమాధానం చెప్పడానికి ఒక సంవత్సరం సమయం ఉంది. ఇంతలోనే రాహుల్‌కు ఈడూజోడూ అనిపించే భార్య, ప్రియాంకకు వదిన వచ్చేస్తారని ఆశిద్దాం. ★

గులాబీ... వాసనలేని పువ్వు



'ఓపీనియన్స్ అప్పుడప్పుడు ఛేంజ్ చేసుకుంటేనే గాని పొలిటీషియన్ కానేరడోయ్!' అంటాడు కన్యాశుల్కం ఫేం గిరీశం. కానీ గిరీశానికి పాఠాలు చెప్పే రాజకీయ వేత్తలు ఇప్పుడు పార్టీకొకడు ఉన్నాడు. వాళ్ల విన్యాసాలు చూస్తే గిరీశం ది గ్రేట్ కూడా డంగైపోతాడు. ఉదాహరణకి ఏఐఎంఐఎం అనే ఒక పార్టీ ఉంది. దాని నాయకుడు అసదుద్దీన్ ఒవైసీ మాత్రం మరీ అప్పుడప్పుడూ కాదు కానీ, కొత్త పార్టీ అధికారంలోకి వస్తే ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఒపీనియన్ మార్చుకుంటాడు. గడచిన పదేళ్లుగా ఒవైసీగారి 'రజాకార్ పార్టీ' గులాబీ దళం అంట కాగింది. కేసీఆర్ అంటే అపారమైన గౌరవ భావం ప్రకటించింది. కేసీఆర్ కూడా ఒవైసీ పార్టీతో జన్మజన్మల బంధం అన్నట్టే వ్యవహరించారు. కానీ పాపం ఇటీవలి శాసనసభ ఎన్నికలలో చిత్తుగా ఓడిపోయిన గులాబీ, గుబాళింపూ కోల్పోయిందన్న గొప్ప వాస్తవాన్ని కూడా ఒవైసీ ఆలస్యం లేకుండా గుర్తించారు. అందుకే 2024 లోక్‌సభ ఎన్నికలలో గులాబీ దళానికి మద్దతు ఇవ్వలేదు. వాడిన పుష్పానికి విలువేమిటి? మనవాళ్లంతా కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వండి అని ఆయన పిలుపునిచ్చాడు. దీనికి తాను పోటీ చేస్తున్న హైదరాబాద్‌ను మినహాయించాడు. నిన్నటి దాకా కాంగ్రెస్, బీజేపీ ఒకటేనన్నావు కదా అని ఎవరైనా అడిగితే, అది నిన్న, నేడు నేడే అంటాడు ఒవైసీ. ఇప్పుడు బీఆర్ఎస్, బీజేపీ ఒకటే అని కూడా అనగలడు. కాబట్టి పార్టీలు స్థాపించిన రాజకీయ నాయకులు, ముఖ్యమంత్రులైన నాయకులు, మంత్రులైన వారు ఒవైసీలని చేరదీసేటప్పుడైనా కాస్త ఒంటి మీద స్పృహతో ఉండాలి. ★

తెలుసుకుందాం

శ్రీకృష్ణ మందిరం గురువాయూర్

కేరళలోని త్రిసూర్ జిల్లా గురువాయూర్ పట్టణంలో ఈ ఆలయం కొలువుదీరింది. ఇది విష్ణువు రూపమైన గురువాయూరప్పన్‌కు అంకితమిచ్చిన హిందూ ఆలయం. దీనిని 'భూలోక వైకుంఠం' అని కూడా పిలుస్తారు. ఈ ఆలయం వైష్ణవ సంప్రదాయానికి చెందిన 108 దివ్య క్షేత్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. ఈ ఆలయానికి ప్రతి రోజు సగటున ముప్పై వేల మంది భక్తులు వస్తుంటారు. పర్వ దినాలలో వారి సంఖ్య లక్షకు పైగా ఉంటుంది.

కథ

మంచి వ్యక్తిత్వం

అనగనగా ఒక ఊరిలో వినోద్ అనే అబ్బాయి ఉండేవాడు. వాళ్లది ఆ ఊరిలోనే అత్యంత సంపన్న కుటుంబం. అందువల్ల వినోద్ ఎప్పుడూ ఖరీదైన బట్టలు ధరించేవాడు.

ఒకరోజు వినోద్ బడికి వెళుతున్నపుడు దారిలో ఒక అబ్బాయి కనిపించాడు. వాడు వినోద్‌ని చూసి నవ్వుతూ "నా పేరు శీను, మేము ఈ వీధిలోకి కొత్తగా వచ్చాం. నేను కూడా మీ బడిలోనే చదువుతున్నాను" అని చెప్పాడు.

శీను వాలకం వినోద్‌కు ఏ మాత్రం నచ్చలేదు. వాడు వేసుకున్న నలిగిపోయిన పాత బట్టలు, అరిగిపోయిన చెప్పులు చూస్తే చీదరగా అనిపించింది. ఒక్క మాట కూడా మాట్లాడకుండా ముఖం పక్కకు తిప్పుకుని, గబగబా నడుస్తూ బడికి వెళ్లిపోయాడు.

వినోద్ స్కూల్‌కి వెళ్లిన కాసేపటి తరువాత శీను కూడా వెళ్లాడు. వాడిని



పద్యము

నిండు నదులు పాఱు నిచ్చి గంభీరమై
వెఱ్ఱివాగు పాఱు వేగబొల్లి
అల్పుఁడాఁడు రీతి నధికుండు నాఁడునా?
విశ్వదాభిరామ! వినుర వేమ!

భావం : ఓ వేమనా! గొప్ప నదులు నిదానంగానూ, గంభీరంగానూ ప్రవహించును. కానీ చిన్న వాగు, అతి వేగంగా గట్లుదాటి పొర్లి ప్రవహించును. అట్లే యోగ్యుడు నిదానంగా, గంభీరంగా మాట్లాడును. నీచుడు వాగుచూ ఉండును.

శ్లోకము

'విద్యాతురాణాం
న సుఖం న నిద్ర'

అర్థాతురాణాం న గురుర్ న బంధుః
క్షుధాతురాణాం న రుచి న పక్వం
విద్యాతురాణాం న సుఖం న నిద్ర
కామాతురాణాం న భయం న లజ్జా

భావం : ధనార్జనపరులకు గురువు, బంధువులు అన్నది ఉండదు. ఆకలిగొన్నవాడికి రుచి, పక్వం పట్టవు. నేర్చుకోవాలన్న తపన ఉన్నవాళ్లకు నిద్ర, సుఖం తెలియదు. కోరికలతో సతమతమయ్యేవాడికి భయం, సిగ్గు ఉండవు.

జ త ప ర చం డి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

బంగ్లాదేశ్	ద. అమెరికా
బెల్జియం	ఉ. అమెరికా
కామెరూన్	ఆసియా
చిలీ	ఆఫ్రికా
హైతీ	యూరప్

జవాబులు : బంగ్లాదేశ్- ఆసియా; బెల్జియం- యూరప్; కామెరూన్- ఆఫ్రికా; చిలీ- ద. అమెరికా; హైతీ- ఉ. అమెరికా

నిర్వహణ : నయనశ్రీ

భారత స్వాతంత్ర్య సమరయోధులు

సేఠ్ గోవింద్ దాస్

మహారాష్ట్రకు చెందిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, పార్లమెంట్ సభ్యుడు, రచయిత. అక్టోబర్ 16, 1896న మహారాష్ట్రలోని జబల్‌పూర్‌లో జన్మించారు. మహాత్మా గాంధీకి సన్నిహితుడిగా, అనుచరుడిగా స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. ఉద్యమంలో భాగంగా మధ్యప్రదేశ్‌లోని దామోహ్ పట్టణంలో జైలు శిక్షను కూడా అనుభవించారు. 1961లో భారత ప్రభుత్వం నుండి 'పద్మభూషణ్' పురస్కారాన్ని అందుకున్నారు. జూన్ 18, 1974న తుదిశ్వాస విడిచారు.

జనరల్ నాలెడ్జ్

1. మంటలను ఆర్పడానికి ఉపయోగించే వాయువు ఏది?
2. ప్రపంచంలోనే అత్యంత వేడిగా ఉండే ఖండం ఏది?
3. ఇటలీ రాజధాని ఏది?

జవాబులు: 1. నైట్రోజన్; 2. అంటార్కిటికా; 3. రోమ్

మెదడుకు మేత

కిటకిట బండి కిటారు బండి. ఎందరు కూర్చున్నా విరగని బండి. ఏమిటది?

జవాబు : ఉయ్యాల

మంచిమాట

నీ గమ్యం ఎంత ఎత్తులో ఉన్నప్పటికీ దానిని చేరుకునే మార్గం మాత్రం నీ కాళ్ల కింద నుండే మొదలవుతుంది!

– స్వామి వివేకానంద

చూస్తూనే వినోద్ చిరాకు పడ్డాడు. అయితే క్లాస్‌లో మాస్టారు అడిగిన ప్రశ్నలకు శీను టకటక సమాధానాలు చెప్తుంటే ఆశ్చర్యపోయాడు. "వీడికి కూడా తెలివితేటలు ఉన్నాయా?"

ఇంటికి వెళ్లిన తరువాత తల్లితో శీను వేసుకున్న బట్టల గురించి ఎగతాళిగా చెప్పాడు. అప్పుడు తల్లి "అందరూ ఒకలా ఉండరు. వాళ్లకు మంచి బట్టలు వేసుకునే అవకాశం లేదేమో. అందుకే శీను అలా ఉన్నాడు. ఎగతాళి చేయటం తప్పు" అని మందలించింది.

మరుసటి రోజు వినోద్ స్కూల్‌కి వెళు తున్నప్పుడు దారిలో ఒక పెద్ద చెట్టు విరిగి అతని మీద పడబోయింది. వెనుకే వస్తున్న శీను వినోద్ చేయి పట్టుకుని పక్కకు లాగాడు. దాంతో వినోద్‌కి ప్రాణాపాయం తప్పింది. శీను మంచితనం ఏమిటో వినోద్‌కి అర్థం అయ్యింది.

తాను ఎంత చులకనగా చూసినప్పటికీ అది మనసులో పెట్టుకోకుండా తన ప్రాణాలు కాపాడాడని, శీనుకు కృతజ్ఞతలు చెప్పడమే కాకుండా తన ప్రవర్తన పట్ల క్షమాపణలు కూడా కోరాడు వినోద్. అప్పటి నుంచి వారిద్దరూ మంచి స్నేహితులుగా మారారు. ★

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

కొన్ని కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు. పరపతి కలిగిన వారితో పరిచయాలు సంతోషం కలిగిస్తాయి. సమాజంలో గౌరవ మర్యాదలు. ఆస్తులు కొనుగోలు చేస్తారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులకు పెట్టుబడులు మరింత అందుతాయి. రాజకీయ వేత్తలకు ప్రోత్సాహకరం. 23,24 తేదీల్లో వృథా ఖర్చులు.శారీరక రుగ్మతలు. అనుకోని ప్రయాణాలు. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ముఖ్యమైన కార్యక్రమాలలో అవాంతరాలు తొలగుతాయి. రాబడి గతం కంటే మరింత పెరిగి ఉత్సాహాన్నిస్తుంది. సేవా కార్యక్రమాలలో భాగస్వాములవుతారు. నిరుద్యోగుల యత్నాలు ఫలిస్తాయి. ద్యోగులకు ఉన్నత పోస్టులు దక్కుతాయి. రాజకీయవేత్తలకు ఒక సంతోషకర సమాచారం రాగలదు. కళాకారులు, పరిశోధకులకు నూతనోత్సాహం. 20,21 తేదీల్లో స్నేహితుల నుంచి ఒత్తిడులు. శారీరక రుగ్మతలు. ఆంజనేయ స్తోత్రాలు పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

కొత్త కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తి చేస్తారు. బంధువుల నుంచి అందిన ఒక సమాచారం ఉత్సాహాన్నిస్తుంది. ఆస్తుల విషయంలో చికాకులు తొలగి లబ్ధి చేకూరుతుంది. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని కష్టసుఖాలు విచారిస్తారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. కళాకారులు, రచయితలు సత్తా చాటుకుంటారు. 22,23తేదీల్లో అనారోగ్యం. శ్రమాధిక్యం. దుర్గాస్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కార్యక్రమాలలో అవాంతరాలు అధిగమిస్తారు. ఆస్తుల విషయంలో సమస్యల నుంచి గట్టెక్కుతారు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. అదనపు ఆదాయం సమకూరుతాయి. వ్యాపారులకు క్రమేపీ లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులు అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారు. రచయితలు, పరిశోధకులకు విజయవంతంగా గడుస్తుంది. 24,25 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువులతో తగాదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

ఆదాయం కొంత నిరాశ పరుస్తుంది. అయినా అవసరాలకు సొమ్ము సమకూరి ఊరట చెందుతారు. నిరుద్యోగులకు ఊహించని ఉద్యోగాలు దక్కుతాయి. నిర్ణయాలు కొన్ని మార్చుకుంటారు. వ్యాపారులకు చికాకులు ఎదురుకావచ్చు. ఉద్యోగులు అదనపు బాధ్యతలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. 25,26 తేదీల్లో వృథాఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కాల భైరవాష్టకం పఠించండి..

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ఆదాయం తగ్గి అప్పులు చేస్తారు. ధార్మిక పరిస్థితులు అనుకూలించి కొన్ని వ్యవహారాలలో ముందడుగు వేస్తారు. ఉద్యోగయత్నాలు ఫలిస్తాయి. వ్యాపారులు అనుకున్న లాభాలు పొందుతారు. పెట్టుబడులకు లోటురాదు. కళాకారులకు అవకాశాలు. 23,24 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. కుటుంబ సమస్యలు కొంత చికాకు పరుస్తాయి. విష్ణు సహస్రనామ పారాయణం చేయండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

కొన్ని ఇబ్బందులు, సమస్యలు పరిష్కారమవుతాయి. అనుకున్న కార్యక్రమాలు కొంత నిదానించినా ఎట్టకేలకు పూర్తి చేస్తారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆస్తుల విషయంలో కొత్త ఒప్పందాలు చేసుకుంటారు. విద్యార్థులకు కొత్త ఆశలు చిగురిస్తాయి. రాజకీయవేత్తల యత్నాలు కలసివస్తాయి. 20,21 తేదీల్లో అనారోగ్యం. కుటుంబసభ్యుల నుంచి ఒత్తిళ్లు. దూరప్రయాణాలు. గణేశాష్టకం పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

కొన్ని దీర్ఘకాలిక వివాదాల నుంచి కొంత బయట పడతారు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. పాత విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. వ్యాపారులకు ఉత్సాహంగా ఉండడంతో పాటు లాభాలు ఆర్జిస్తారు. కళాకారులు, రచయితల యత్నాలు సఫలం. 22,23 తేదీల్లో శారీరక రుగ్మతలు. బంధువులు,స్నేహితులతో విభేదాలు. హనుమాన్ చాలీసా పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

చేపట్టిన కార్యక్రమాలు కొంత నెమ్మదిగా సాగినా ఎట్టకేలకు పూర్తికాగలవు. ఆస్తి విషయంలో కొత్త ఒప్పందాలు చేసుకుంటారు. గృహ నిర్మాణయత్నాలు అనుకూలిస్తాయి. వ్యాపారులకు తగినంత లాభాలు అందుతాయి. కళాకారులకు ఉత్సాహవంతంగా గడిచిపోతుంది. పరిశోధకులు, క్రీడాకారులకు విశేష గుర్తింపు. 22,23 తేదీల్లో వృథా ఖర్చులు. అనారోగ్యం. ఆదిత్య హృదయం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం ఆశించినంతగా పెరిగి అవసరాలు తీరతాయి. మీ ఖ్యాతి, ప్రతిష్ఠ మరింత పెరుగుతుంది. ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. ఉద్యోగయత్నాలలో మరింత అనుకూలత. కళాకారులు, క్రీడాకారులకు అంచనాలు నిజమవుతాయి. 20,21తేదీల్లో శారీరక రుగ్మతలు. కుటుంబంలో సమస్యలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

చేపట్టిన కార్యక్రమాలను సమయానికి పూర్తి చేస్తారు. ఆత్మీయులు, శ్రేయోభిలాషులతో వివాదాలు పరిష్కారమవుతాయి. ఉద్యోగ ప్రయత్నాలలో పురోగతి. వ్యాపారులకు పెట్టుబడులు అంది సాఫీగా సాగుతాయి. రాజకీయవేత్తలకు ముఖ్య సమాచారం అందుతుంది. కళాకారులు, రచయితలకు నూతనోత్సాహం. 23,24 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో విరోధాలు. లక్ష్మీస్తోత్రాలు పఠించండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

పట్టుదల, ధైర్యంతో ముందుకు సాగి కార్యక్రమాలు పూర్తి చేస్తారు. పోగొట్టుకున్న వస్తువులు తిరిగి దక్కించుకుంటారు. ఆదాయం మరింత పెరిగి ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. పారిశ్రామికవేత్తలకు అనుకున్న లక్ష్యాలు నెరవేరుతాయి. కళాకారులు, రచయితలకు మరింత అనుకూల పరిస్థితులు 24,25 తేదీలలో దూర ప్రయాణాలు. అనారోగ్యం. శ్రమ పెరుగుతుంది. గణేశాష్టకం పఠించండి.

పదరసం-464



ఆధారాలు

అడ్డం

1) కొత్త తెలుగుసంవత్సరం (2)
3) కచ్చితం, మొహమాటంలేని (3)
5) కుప్ప (2)
6) దగ్గు తగ్గడానికి చప్పరించే కాయ (4)
7) సాగుకు పనికిరాని, పనికిమాలిన (4)
10) మేలిమి బంగారం (4)
12) దిక్కుతోచని స్థితిలో ఆశ్రయం పొందు (5)
13) బెకబెకలాడేవి అటునించి వచ్చాయి (3)
14) వందేళ్ళు (3)
16) అటునించి ఉద్రేకించు, గర్వించు (3)
17) ప్రసవం (3)
18) ఉపాయం (2)
19) అగ్ని (2)
23) విశ్వామిత్రుడు సృష్టించిన స్వర్గం (5)
24) కూలబడి కూచుండిపోవడం (అటునించి) (4)

నిలువు

2) తిరస్కరణ, ఎదిరించు (3)
3) – నీరెత్తినట్లు అంటే ఏమాత్రం పట్టించుకోకుండా ఉండడం (3)
4) కాల్చిన పిడక బూడిద చెదరిపోయింది (3)
5) దౌత్యం (4)
7) నిరుపయోగమైన, వ్యర్థపు (మాటలు) (4)
8) అందరికీ వరాలివ్వడంవలన శివునికొచ్చిన పేరులో పూర్ణం లోపించింది (6)
9) చేతబడి లాంటిది (4)
10) అతిగా వర్ణించి చెప్పడం (5)
11) మోసం, మాయ (2)
15) చప్పుడు లేకుండా (పైకి) (3)
17) తడబడిన కూతురు (3)
18) పోరు (2)
20) 15 నిలువుకు వ్యతిరేకం సరిగాలేదు (3)
21) పైకి వినిపించిన గొంతు (2)
22) తరచూ కనిపించే ఒక పక్షి (2)

పదరసం - 463 సమాధానాలు

బ్ర[1]	హ్మ	ము[2]	హూ	ర్తం[3]		ఇ[4]	తి	హా[5]	సం
తి		స		వ[6]	గ	రు		తి	
మా[7]	త	లి		ర్య		సు[8]	కా[9]	ర	తి[10]
లు		త[11]	ప్యా	ఆ	య[12]		రు		క్క
	బో[13]	నం			రం[14]	కా	మ	మ	
	య		ఏ[15]		యా		బ్బు		శి[16]
అ[17]	వా	కు	లు	చ	వా	కు[18]	లు		ఈ
	డు		బ			చ్చు			పా
గూ[19]		మే[20]	డి	పం	డు[21]		వె[22]	చ్చా	లు
బ[23]	యా	నా			కా[24]	ప	డం		డు

భారత్ మాతాకీ జై | జై బీజేపీ | జై తెలంగాణ

భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అభ్యర్థి అయిన నాకు
మీ మొదటి ప్రాధాన్యత (నెం.1)

1

ఓటు వేసి గెలిపించవలసిందిగా
సవినయంగా ప్రార్థిస్తున్నాను.

వరంగల్-ఖమ్మం-నల్గొండ
నియోజకవర్గ పట్టభద్రులకు నమస్తే...

పోలింగ్ తేది
27-05-2024
ఉ.8.00 గం.ల నుండి
సా.4.00 గం.ల వరకు

- నేను వరంగల్-ఖమ్మం-నల్గొండ నియోజకవర్గ బీజేపీ ఎమ్.ఎల్.సి అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను.
- అమలుకానీ హామీలిచ్చి, నిత్యం అబద్దాలు చెప్పి, నమ్మకం కోల్పోయి దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ ఓట్లు అడుక్కుంటున్న కాంగ్రెస్ పార్టీ నిజ స్వరూపాన్ని ప్రజలకు అర్థం చేయిస్తున్నాను.
- మోసపూరిత విధానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆగడాలను, అవినీతిని అడ్డుకునేందుకు బీజేపీని ఈ పట్టభద్రుల నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలిపించాలని, ప్రశ్నించే గొంతుగా ఉండాలని ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబడ్డాను.
- సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిగా, అనేక ఉద్యమాల్లో పని చేసిన అనుభవంతో, సుదీర్ఘకాలంపాటు రాజకీయాల్లో కొనసాగుతున్నందున ప్రభుత్వాన్ని ప్రశ్నించి, ప్రజల తరపున పనిచేస్తానని హామీ ఇస్తున్నాను.

కాబట్టి ఈ నియోజకవర్గ పట్టభద్రులంతా ఈ ఉపఎన్నికలో బీజేపీని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నన్ను భారి మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి
B.Sc., M.A (Philosophy)., L.L.B.,
వరంగల్ - ఖమ్మం - నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.220/-



వెల : ₹.200/-



వెల : ₹.390/-



వెల : ₹.250/-



వెల : ₹.250/-



వెల : ₹.360/-



వెల : ₹.90/-



వెల : ₹.200/-



వెల : ₹.100/-



వెల : ₹.150/-



వెల : ₹.999/-



వెల : ₹.395/-



వెల :₹.495/-



వెల : ₹.799/-



వెల : ₹.599/-

పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 28

Estd : 1997

G.NARAYANAMMA ISTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

AUTONOMOUS

SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD
ACCREDITED BY NBA & NAAC, AFFILILATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E

Shaikpet, Hyderabad - 500 104.
Ph: 040 2956 5856 / 2956 7756 Website : www.gints.ac.in, Email: principal@gnits.ac.in

COURSES OFFERED

B.Tech Courses

- Electronics & Communication Engineering
- Computer Science & Engineering
- Electrical & Electronics Engineering
- Information Technology
- Electronics & Telematics Engineering
- Computer Science & Engineering (Artificial Intelligence & Machine Learning)
- Computer Science & Engineering (Data Science)
- Computer Science & Technology

M.Tech Courses

- M.Tech in Power Electronics & Electric Drives
- M.Tech in Computer Science & Engineering
- M.Tech in Digital Electronics & Communication Systems
- M.Tech in Computer Networks & Information Security
- M.Tech in Wireless & Mobile Communications

OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G. Pulla Reddy Engineering College, Kurnool.
2. G. Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G. Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G. Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G. Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G. Pulla Reddy Memorial School, Dilsukhnagar, Hyderabad.
7. G. Pulla Reddy Government Polytechnic, Kurnool.
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyd.
9. G. Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool.
10. G. Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool.
12. Samskruta Bhasha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G. Pulla Reddy Dental College & Hospital at Kurnool.

CHAIRMAN
P. Subba Reddy

TREASURER
G. Raghava Reddy

PRINCIPAL
Dr. K. Ramesh Reddy